ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, సెప్టెంబర్ 30, 2025 | సంపుటి - 22 | సంచిక 11 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ



**హైదరాబాద్, నినాదం:** హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

## మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ



### బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్ క్లియర్ | తొలుత ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు

- తరువాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని

తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జీవో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌రాణి కుముదిని ప్రకటించారు.



**హైదరాబాద్,సెప్టెంబర్29(నినాదం):** ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడిరచారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు.

▸▸తరువాయి 7లో..

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు`తొలివిడత**

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ` అక్టోబర్ 15
ఎన్నికల తేదీ` అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు` నవంబర్ 11

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు` రెండో విడత**

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ` అక్టోబర్ 19
ఎన్నికల తేదీ` అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు` నవంబర్ 11

**గ్రామ పంచాయతీ ఎన్నికలు` తొలి విడత**

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ` అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు` అక్టోబర్ 31

**గ్రామ పంచాయతీ ఎన్నికలు`రెండో విడత**

నామినేషన్ల స్వీకరణ` అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ` అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు` నవంబర్ 4

**గ్రామ పంచాయతీ ఎన్నికలు`మూడో విడత**

నామినేషన్ల స్వీకరణ` అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ` అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు` నవంబర్ 8

---



## ప్రేమ వ్యవహారంలో దారుణం

- 'నేను ఆమెను ప్రేమిస్తున్న.. ఆమెను ఎవరూ పెళ్లి చేసుకోవద్దు' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్
- యువకుడిని కొట్టి చంపిన యువతి బంధువులు

**జగిత్యాల, నినాదం:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లిలో ప్రేమ వ్యవహారం దారుణానికి దారితీసింది. గ్రామానికి చెందిన డ్రైవర్ ఎదురగట్ల సతీష్ (25)ను, అతని ప్రేమ వ్యవహారం నేపథ్యంలో యువతి కుటుంబ సభ్యులు దారుణంగా హతమార్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సతీష్, అదే గ్రామానికి చెందిన ఓ యువతి తో కొంతకాలంగా ప్రేమలో ఉన్నాడు. ఈ విషయం తెలిసిన ఆమె బంధువులు పలుమార్లు హెచ్చరించారు. ఆ యువతికి మరో వివాహ సంబంధం చూస్తున్న నేపథ్యంలో, ఈ ప్రేమను కొనసాగించొద్దని సతీష్‌ను వారించారు.

7



## విజయ్ పార్టీ నాయకులపై కేసు

**చెన్నై, నినాదం:** తమిళనాడులోని కరూర్‌లో టీవీకే పార్టీ నాయకులు నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ పార్టీ అధినేత విజయ్ ప్రచారసభలో శనివారం తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనను రాజకీయం చేయబోమని, దీనిపై విచారణకు నియమించిన ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా తగిన చర్యలుంటాయని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తెలిపారు. తొక్కిసలాట నెలకొన్న ప్రాంతంలో చెల్లాచెదురుగా పడిన చెప్పులు, చిరిగిన బ్యానర్లు, నలిగిన పార్టీ కండువాలు ఈ ఘటనకు మూగసాక్ష్యాలుగా నిలిచాయి.

7

## నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటో,కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురు దుర్మరణం



**నల్గొండ, నినాదం:** నల్గొండ జిల్లాలోని చింతపల్లి మండలం నసర్లపల్లి గేటు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారిపై ఆటో, కారు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులతోపాటు అదే రహదారిపై వెళ్లున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు.

7

## ఆస్తులను అమ్మేందుకు అనుమతి ఇవ్వాలి

సుప్రీంకోర్టును ఆశ్రయించిన సహారా

7

## మాజీ ప్రధానిపై ప్రయాణ ఆంక్షలు

నేపాల్ ప్రభుత్వం కీలక ఆదేశాలు

**ఖాట్మాండు, నినాదం:** నేపాల్ మాజీ ప్రధాని కె.పి.శర్మ ఓలిపై నేపాల్ ప్రభుత్వం ప్రయాణ ఆంక్షలు విధించింది. ఓలితో పాటు మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్, జాతీయ భద్రతా సంస్థ మాజీ హెడ్ హుతారాజ్ థాపా

---

## అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు

- మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు
- గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు... అభ్యర్థులకు బలమవుతాయి



**నినాదం, కూసుమంచి:** మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు.

▸▸తరువాయి 7లో..

## రెండు పార్టీలను ఆగం చేసిన ఎమ్మెల్యే..!





### జగిత్యాల బిఆర్ఎస్, కాంగ్రెస్ ల లో గందరగోళం !

### మాజీ ఎంపీపీ సస్పెండ్..!

**నినాదం (జగిత్యాల ప్రతినిధి)** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన రాజకీయ స్వలాభం కోసం కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను అస్థిరపరచడంలో సక్సెస్ అయ్యారని జగిత్యాల జిల్లాకు చెందిన కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం కాంట్రాక్టు పనులు పెండింగ్ బిల్లుల కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే రాజకీయాలను భ్రష్టు పట్టించారని చెప్పడానికి అనేక సంఘటనలు ఉన్నాయని వారంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు

▸▸తరువాయి 7లో

## గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

- ప్రభుత్వంపై బిఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

***బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు.***



**హైదరాబాద్, నినాదం:** బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు.

▸▸తరువాయి 7లో..

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు
- ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం
- రేవంత్ భరతంపట్టే బ్రహ్మాస్త్రం బాకీకార్డు
- కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్29(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

7లో..

---



## జగన్ పాలనలో అనేక గుళ్లు ధ్వంసం

- వైఎస్ కుటుంబం హిందూవ్యతిరేక వైఖరి
- టిటిడిపై షర్మిల వ్యాఖ్యలు దారుణం
- మండిపడ్డ ఏపి బిజెపి చీఫ్ మాధవ్

**మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు.**

5



## లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి బెయిల్

- షరతులతో బెయిల్ ఇచ్చిన ఎసిబి కోర్టు
- 71 రోజుల తరవాత దక్కిన ఊరట

**లిక్కర్ కేసులో అరెస్ట్ అయ్యి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ ఇచ్చింది. సోమవారం ఈ కేసులో విచారణ చేసిన ఏసీబీ కోర్టు.. షరతులతో బెయిల్ మంజూరు చేసింది.**

## హక్కుల కోసం ఉద్యమిస్తే

# అక్రమ కేసులు పెట్టడం సరికాదు



**వికారాబాద్, సెప్టెంబర్ 29 (నినాదం ):** అంగన్వాడి సిబ్బంది హక్కుల కోసం ఉద్యమిస్తుంటే అక్రమ అరెస్టు చేసి కేసులు బనయించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా పరిధిలోని కోడంగల్ లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ సమస్యలపై ప్రీ ప్రైమరీ తీసుకురావడంతో అంగన్వాడీల ఉద్యోగాలు పోతాయని తోటి కార్మికులు వస్తున్నారని ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని మిగతా డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో మంత్రుల ఇండ్ల ముట్టడి పిలుపులో భాగంగా సీఎం ఇంటిని ముట్టడించామన్నారు. నిరసన తెలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటికి వెళుతుంటే పోలీసులు మధ్యలోనే అడ్డుకొని మహిళలు అని చూడకుండా మగ పోలీసులు ఎక్కడపడితే అక్కడ చేతులు వేసి చట్టాన్ని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా మాకు న్యాయం చేయకుండా మా పైన ప్రభుత్వం కేసులు నమోదు చేయడం సముచితం కాదన్నారు. ఐదు మందిపై అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, వికారాబాద్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు నారాయణపేట జిల్లా కార్యదర్శి బలరాం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, అంగన్వాడి జిల్లా నాయకురాలు నర్సమ్మలపై కేసులు నమోదు చేశారని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఒకవైపు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూనే మహిళలను పండగ జరుపుకోకుండా కేసులు నమోదు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజా పాలన అంటూనే ప్రజలను ఇబ్బందులు పెట్టడం సరైంది కాదన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం నియంతల వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి మా సమస్యలు వెళితే పరిష్కారమైతాయని ఆశతో ఇంటి ముట్టడికి పిలుపునిస్తే సమస్యలు పరిష్కరించకపోగా కేసును నమోదు చేయడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకత పెంచే విధంగా పోలీసుల తీరు ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వెంటనే కేసులను కొట్టివేయాలన్నారు. పిఎం శ్రీ విద్య అంగన్వాడీలకే కేటాయించాలని, ఆంగ్ల మాధ్యమం అంగన్వాడీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వముందు పెట్టిన 18 డిమాండ్లను వెంటనే అమలు చేయాలన్నారు. అంగన్వాడీలు ఆవేదనతో కన్నీరు మునీరు అవుతున్నారని ప్రభుత్వం వెంటనే దృష్టిసరించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతను తగ్గించుకోవాలంటే అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అంగన్వాడీలపై నిర్బంధం ప్రయోగించాలని చూస్తే పోరాటాలను ప్రభుత్వానికి ఆపడం చేతకాదన్నారు. ప్రభుత్వ విధానం మారకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో అంగన్వాడీల ఓట్లు ఎన్నికలపై ప్రభావం పడుతుందన్నారు. రెండు సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం వ్యతిరేకత తీసుకురావద్దన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల

# షెడ్యూల్ విడుదల

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ను సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని విడుదల చేశారు.ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించనున్నారు.మొదటి విడత నోటిఫికేషన్ అక్టోబర్ 9న వెలువడటం జరుగుతుంది.అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభమై 11వ తేదీన ముగుస్తాయి.అక్టోబర్ 23న మొదటి విడతకు ఎన్నికలు నిర్వహిస్తారు.రెండో విడత అక్టోబర్ 13న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుంది.అక్టోబర్ 15న నామినేషన్లు వేసేందుకు చివరి తేది. రెండవ విడత ఎన్నికలు అక్టోబర్ 27 తేదీన నిర్వహించడం జరుగుతుంది.రెండు విడతలకు కలిపి ఓట్ల లెక్కింపు నవంబర్ 11వ తేదీన ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతాయి.వనపర్తి జిల్లాలోని15 మండలాలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తారు.ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు మొదటి విడతలో గోపాల్ పేట, ఘనపూర్, పెబ్బేర్, పెద్దమందడి, రేవల్లి, శ్రీరంగాపూర్, వనపర్తి, ఏదులమండలాలకు నిర్వహిస్తారు.రెండో విడతలో అమరచింత, ఆత్మకూర్, చిన్నంబావి,కొత్తకోట, మదనాపూర్, పాన్ గల్, వీపనగండ్ల మండలాల్లో ఎన్నికలు ఉంటాయి.అదేవిధంగా గ్రామ పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.వనపర్తి జిల్లాలోని 268 గ్రామ పంచాయతిలు, 2436 వార్డులకు ఎన్నికలను రెండవ, మూడవ విడతలలో నిర్వహించనున్నారు. రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 21న వెలువడుతుంది.ఎన్నికలు నవంబర్ 4న నిర్వహిస్తారు.ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఎన్నికలు నిర్వహించి మధ్యాహ్నం 2.00 గంటల నుండి లెక్కింపు ప్రారంభమవుతుంది. రెండవ విడతలో ఆత్మకూరు, అమరచింత, కొత్తకోట, గోపాల్ పేట, ఘనపూర్, పెద్దమందడి, మదనాపూర్ మండలాలకు సంబంధించిన135 గ్రామ పంచాయతీలు,1216 వార్డులకు సంబంధించిన ఎన్నికలు నిర్వహిస్తారు. మూడవ విడత షెడ్యూల్ అక్టోబర్ 25 న వెలువడుతుంది.ఎన్నికలు నవంబర్ 8ననిర్వహిస్తారు.మూడవ విడతలో రేవల్లి, ఏదుల, చిన్నంబావి, వనపర్తి, పానగల్,పెబ్బేరు, శ్రీరంగాపూర్, వీపనగండ్ల మండలాలకు సంబంధించిన133 గ్రామపంచాయతీలు,1220 వార్డులకు ఎన్నికలు నిర్వహించి మధ్యాహ్నం 2.00 గంటల నుండి లెక్కింపు ప్రారంభమవుతుంది.అదేరోజు ఫలితాలు ప్రకటిస్తారు

UNITY Small Finance Bank

## యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: బసంత్ లోక్, బసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057.
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీన, శాంతక్రజ్ (ఇ), ముంబయి-400098

### డిమాండ్ నోటీసు
సెక్షన్ 13(2) క్రింద

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధల క్రింద.
సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ మరియు చట్టము క్రింద **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్")** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీత(లు)ను కోరడమైనది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్కుల ప్రకారం అందజేయబడనందున సదరు నోటీసులను రుణగ్రహీత(లు)లకు ప్రత్యామ్నాయ సేవలుగా దినపత్రికలలో ప్రచురించడం ద్వారా జారీ చేయడమైనది.

| క్ర. సం. | రుణ ఖాతా వివరాలు | సెక్యూర్డ్ ఆస్తులు |
| --- | --- | --- |
| 1. | రుణగ్రహీత(లు) పేరు: 1. జై గురు దత్త జువెల్లర్స్ అండ్ వర్క్స్ (రుణగ్రహీత) విష్ణు ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతుంది 2. బైరోజు విష్ణు (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. బైరోజు రజిత (సహ-రుణగ్రహీత). మంజూరు తేది: 31.05.2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005010251 రుణ మొత్తం: రూ. 22,69,676.00, ఎన్‌పిఎ తేది: 02.09.2025, డిమాండ్ నోటీసు తేది: 23.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 23.09.2025 నాటికి రూ. **22,67,825.80** (రూపాయలు ఇరవై రెండు లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల ఇరవై ఐదు మరియు పైసలు ఎనభై మాత్రమే). | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా మం॥, జవహర్‌నగర్ గ్రా॥ & మున్సిపల్ కార్పొరేషన్ వద్ద గ్రామకంఠ క్రింద కవర్‌చేయబడి 100.0 చ॥గ॥లు లేదా 83.6 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న మొత్తం ప్లింత్ ఏరియా 200.0 చ॥అ॥లు (ఎసిసి) గల ఇంటి నెం. 5-685 (పిటిఐఎన్ నెం. 1254104624) యావదాస్తి. **సరిహద్దులు (సేల్ దాక్యుమెంట్/తనఖా ప్రకారం):** తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: 20-00 వెడల్పు రోడ్డు, ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: 20-00 వెడల్పు రోడ్డు. |
| 2. | రుణగ్రహీత(లు) పేరు: 1. విరేన్ బిల్డర్స్ అండ్ దెవలపర్స్ (రుణగ్రహీత) 2. సిద్దాంతి జితేందర్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. సిద్దాంతి ప్రీతి (సహ-రుణగ్రహీత). మంజూరు తేది: 21.12.2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014346 రుణ మొత్తం: రూ. 65,73,187.00, ఎన్‌పిఎ తేది: 02.09.2025, డిమాండ్ నోటీసు తేది: 22.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 22.09.2025 నాటికి రూ. **67,02,345.54** (రూపాయలు అరవై ఏడు లక్షల రెండు వేల మూడు వందల నలభై ఐదు మరియు పైసలు యాభై నాలుగు మాత్రమే) | **ఆస్తి 1:** తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా, పర్గి మం॥, పర్గి గ్రా॥ మరియు మున్సిపాలిటీ, షాద్‌నగర్ రోడ్ వద్ద సర్వే నెం. 301/1, 301/1/ఎ, 301/ఎఎ లలోని ఖాళీ ప్లాట్ నెం. 2లో 180 చ॥గ॥ల విస్తీర్ణము & ఖాళీ ప్లాట్ నెం. 1లో 11.63 చ॥గ॥ల విస్తీర్ణము, మొత్తం 191.63 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 1/భాగము, ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు. **ఆస్తి 2:** తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా, పర్గి మం॥, పర్గి గ్రా॥ మరియు మున్సిపాలిటీ, షాద్‌నగర్ రోడ్ వద్ద సర్వే నెం. 301/1లోని ఖాళీ ప్లాట్ విస్తీర్ణము 206.66 చ॥గ॥లు గల స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: సిద్దాంతి పార్థసారథి స్థలం, ఉత్తరం: ఎస్. జానకి ఇల్లు, దక్షిణం: ఆర్. రవి ప్లాట్ నెంలు. 1 & 2. |
| 3. | రుణగ్రహీత(లు) పేరు: 1. దేశమోని వినయ్ కుమార్ (రుణగ్రహీత & తనఖాదారు) 2. దేశమోని శిల్ప (సహ-రుణగ్రహీత). మంజూరు తేది: 28.05.2024 రుణ ఖాతా నెం. USFBHYDMSME000000488 రుణ మొత్తం: రూ. 99,99,000/- ఎన్‌పిఎ తేది: 02.09.2025, డిమాండ్ నోటీసు తేది: 22.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 22.09.2025 నాటికి రూ. **1,03,30,114.52** (రూపాయలు ఒక కోటి మూడు లక్షల ముప్పై వేల నూట పధ్నాలుగు మరియు పైసలు యాభై రెండు మాత్రమే) | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వనపర్తి, పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధి, వనపర్తి జిల్లా, పెబ్బేర్ టౌన్ రెవెన్యూ మం॥ వద్ద సర్వే నెం. 389లో 187.88 చ॥గ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్‌తో పాటు పాత ప్లాట్ ప్లింత్ ఏరియా 187.88 చ॥గ॥లు, గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 1690.99 చ॥అ॥లు, మొదటి అంతస్తు ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 1690.99 చ॥అ॥లు గల భూమి మరియు భవనము షాప్‌ల ఇంటి నెం. 5-104, 5-105, 5-106, 5-107, 5-108, కొత్త 4-110, అసెస్‌మెంట్ నెంలు. 1252200913, 1252200914, 1252200915, 1252200916, 1252200917 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు. **సరిహద్దులు (సేల్ దాక్యుమెంట్/తనఖా ప్రకారం):** ఉత్తరం: షాప్ నెం. 5-108, 5-103 & షాపులకు చెందిన స్థలం, దక్షిణం: పాత ఎన్‌హెచ్ నెం. 7 ప్రస్తుతం పెబ్బేర్ నుండి కర్నూలు ఆర్ & బి మరియు షాపులు 5-104, 5-105, 5-106, 5-107, తూర్పు: ఖాళీ భూమి మరియు ఇంటర్నల్ మార్గం, పడమర: కామన్ ప్యాసేజ్ & షాప్‌లు 5-101, 5-102, 5-103. |
| 4. | రుణగ్రహీత(లు) పేరు: 1. జె. కిషోర్ (రుణగ్రహీత) 2. జె. భారతి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) మంజూరు తేది: 20.06.2024 రుణ ఖాతా నెం. USFBHYDMSME000001106 రుణ మొత్తం: రూ. 48,91,269.00 ఎన్‌పిఎ తేది: 02.09.2025, డిమాండ్ నోటీసు తేది: 11.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05.09.2025 నాటికి రూ. **51,19,171.06** (రూపాయలు యాభై ఒక్క లక్ష పంతొమ్మిది వేల నూట డెబ్బై ఒక్కటి మరియు పైసలు ఆరు మాత్రమే) | బ్లాక్ నెం. 22 మరియు వార్డుతో కవర్‌చేయబడి రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ గ్రా॥ మరియు మున్సిపాలిటీ, రాళ్ళగూడవద్ద సర్వే నెం. 231లోని ప్లాట్ నెం. 17/బిలో 105 చ॥గ॥ల విస్తీర్ణము లేదా 87.86 చ॥మీ॥లు గల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 945 చ॥అ॥లు, మొదటి అంతస్తు ప్లింత్‌ఏరియా 945 చ॥అ॥లు, మొత్తం ప్లింత్ ఏరియా 1890 చ॥అ॥ల ఆర్.సి.సి. రూఫ్‌తో కవర్‌చేయబడిన ఇంటి నెం. 22-185/2/1 (పిటిఐఎన్ నెం. 1199504477) యావదాస్తి. **సరిహద్దులు (సేల్ దాక్యుమెంట్/తనఖా ప్రకారం):** తూర్పు: టి. యాదమ్మ ఇల్లు, పడమర: జె. నారాయణ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పొరుగువారి మరియు ఎం. హనుమంతు ఇల్లు. |
| 5. | రుణగ్రహీత(లు) పేరు: 1. ఖాన్ ట్రేడర్స్ (రుణగ్రహీత) 2. ఇమ్రాన్ ఖాన్ ఎండి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. అఫ్రీన్ సుల్తాన (సహ-రుణగ్రహీత) మంజూరు తేది: 30.08.2024 రుణ ఖాతా నెం. USFBHYDMSME000003511 రుణ మొత్తం: రూ. 99,00,000.00 ఎన్‌పిఎ తేది: 02.09.2025, డిమాండ్ నోటీసు తేది: 11.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05.09.2025 నాటికి రూ. **1,03,02,694.76** (రూపాయలు ఒక కోటి మూడు లక్షల రెండు వేల ఆరు వందల తొంభై నాలుగు మరియు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి మున్సిపాలిటిలోని సిటీ మున్సిపల్ పరిధి క్రింద సంగారెడ్డి మం॥, పోతిరెడ్డిపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 129లో మొత్తం 235.5 చ॥గ॥లు లేదా 196.87 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 5 & 1 భాగములో నిర్మించబడిన 30 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (ఆర్‌సిసితో కవర్‌చేయబడినది) గల డోర్ నెం. 1046 (పిటిఐఎన్ నెం. 1112300878) స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (సేల్ దాక్యుమెంట్/తనఖా ప్రకారం):** తూర్పు: ఇంటి నెం. 10-46/ఎ/1, పడమర: 15' వెడల్పు రోడ్డు, ఉత్తరం: జయినుల బుద్దిన్ ఆస్తి, దక్షిణం: 8 అడుగుల గల్లి మరియు మసీదు. |
| 6. | రుణగ్రహీత(లు) పేరు: 1. కెఎస్ గ్రూప్ (రుణగ్రహీత) 2. కళ్ళం శ్రీదేవి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. కళ్ళం శ్రీహరి రెడ్డి (సహ-రుణగ్రహీత) మంజూరు తేది: 17.01.2024 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014902 రుణ మొత్తం: రూ. 94,80,317.00 ఎన్‌పిఎ తేది: 02.09.2025, డిమాండ్ నోటీసు తేది: 11.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05.09.2025 నాటికి రూ. **96,37,122.48** (రూపాయలు తొంభై ఆరు లక్షల ముప్పై ఏడు వేల నూట ఇరవై రెండు మరియు పైసలు నలభై ఎనిమిది మాత్రమే) | **ఆస్తి 1:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, చెంగిచెర్ల గ్రా॥ వద్ద సర్వే నెంలు. 128, 129, 135 నుండి 138 లలో 500 చ॥గ॥లు లేదా 418.0 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన **ఖాళీ ప్లాట్ నెం. 473** యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 40'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 472, పడమర: ప్లాట్ నెం. 474. **ఆస్తి 2:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, చెంగిచెర్ల గ్రా॥ వద్ద సర్వే నెంలు. 21, 24/భాగము & 22 లలో 200 చ॥గ॥లు లేదా 167.2 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన **ఖాళీ ప్లాట్ నెం. 343** యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 342, దక్షిణం: ప్లాట్ నెం. 334, తూర్పు: 25'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 320. |
| 7. | రుణగ్రహీత(లు) పేరు: 1. లిషిక డైరీ ఫామ్ (రుణగ్రహీత) 2. మనుక షరిత (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. మనుక మల్లేష్ (సహ-రుణగ్రహీత) మంజూరు తేది: 15.11.2023 & 15.11.2022 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005013524 & USFBHYDLOAN000005005881 రుణ మొత్తం: రూ. 13,41,026.00 & రూ. 20,56,078.00 ఎన్‌పిఎ తేది: 02.09.2025, డిమాండ్ నోటీసు తేది: 11.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05.09.2025 నాటికి రూ. **34,49,754.94** (రూపాయలు ముప్పై నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల ఏడు వందల యాభై నాలుగు మరియు పైసలు తొంభై నాలుగు మాత్రమే) | తెలంగాణ, హైదరాబాద్, అంబర్‌పేట్, పటేల్‌నగర్ వద్ద ప్లాట్ నెం. 164లో 79 చ॥గ॥లు లేదా 66.05 చ॥మీ॥ల విస్తీర్ణములోని నివాస గృహము మున్సిపల్ నెం. 2-3-50/ఎ/163 (పిటిఐఎన్ నెం. 1165500561) (ప్లింత్ ఏరియా: 655 చ॥అ॥లు-ఆర్‌సిసి) యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ఇంటి నెం. 2-3-603/50/ఎ/164/2, దక్షిణం: ఇంటి నెం. 2-3-603/50/165/ఎ, తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి ఇల్లు. |
| 8. | రుణగ్రహీత(లు) పేరు: 1. శ్రీ సాయి ప్రాజెక్ట్స్ (రుణగ్రహీత) 2. ఆడెపు నాగరాజు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. ఆడెపు మంజులత (సహ-రుణగ్రహీత) మంజూరు తేది: 27.03.2025 & 30.09.2023 రుణ ఖాతా నెం. USFBHYDGCTL000013223 & USFBHYDLOAN000005012619 రుణ మొత్తం: రూ. 59,71,940.00 & రూ. 1,02,13,544.00 ఎన్‌పిఎ తేది: 02.09.2025, డిమాండ్ నోటీసు తేది: 11.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05.09.2025 నాటికి రూ. **1,53,70,499.00** (రూపాయలు ఒక కోటి యాభై మూడు లక్షల డెబ్బై వేల నాలుగు వందల తొంభై తొమ్మిది మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, కూకట్‌పల్లి గ్రా॥, కెపిహెచ్‌బి కాలనీ, సర్వే నెం. 1009/(భాగము)లోని రెయిన్ ట్రీ పార్కు వద్ద 90 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 2,200 చ॥అ॥ల (కామన్ ఏరియాలు & బాల్కానీలు కలుపుకొని) గల బ్లాక్ విస్టా మరియు అమన్ 3, ఎనిమిదవ అంతస్తులోని సగం పూర్తైన యూనిట్ నెం. ఎఎన్3-సి/08/02 స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కారిడార్/యూనిట్ నెం. ఎఎన్3-సి/08/04 తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: లిఫ్ట్/యూనిట్ నెం. ఎఎన్3-సి/08/01. |

ఒక వేళ పైన తెలిపిన బకాయిలు **60 (అరవై) రోజులలోగా** తిరిగి చెల్లించుటలో విఫలమైతే సదరు చట్టంలోని నిబంధనల క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై ఈ క్రింది సంతకముదారు చర్యలు తీసుకొనెదరు. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ ఆస్తులపై అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్ములను నిషేధించినారని గమనించగలరు. సదరు చట్టములోని నిబంధన క్రింద ఉల్లంఘించినచో నేరము మరియు శిక్షార్హులు. డిమాండ్ నోటీసు యొక్క కాపీ క్రింది సంతకముదారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరుకున్నట్లయితే వాటిని ఈ క్రింది సంతకముదారు నుండిఏదైన పని దినములలో కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.

సం/- (అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ప్రదేశం: తెలంగాణ, తేది: **30.09.2025**

HINDUJA HOUSING FINANCE

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093,

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
| --- | --- | --- | --- |
| 1 | 1. శ్రీమతి మోనిక సిహెచ్ భర్త గంధం గణేష్ ...రుణగ్రహీత, 2. శ్రీ శ్యామ్ సుందర్ సదానందం చింతనిప్పుల ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 406, రుక్మిణి అపార్ట్‌మెంట్, ఎంఎల్ కాలనీ, మౌలాలి, హైదరాబాద్-500040. రుణ ఖాతా నెంలు. **AP/HDB/HYDB/A000000484.** | **26/06/2025 & రూ. 36,81,142/-** (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఎనభై ఒక్క వేల నూట నలభై రెండు మాత్రమే) | 25-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తెలంగాణ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, కాప్రా గ్రా॥ వద్ద సర్వే నెం. 421 భాగము & 423 భాగము లలో మొత్తం 411 చ॥గ॥లలో 48.36 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు హై విజన్ సెరెన్ అను భవన కాంప్లెక్స్ నందు 1129 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 409 ఆస్తి యావదాస్తి. భూమి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, ఉత్తరం: కారిడార్ & ఫ్లాట్ నెం. 406, దక్షిణం: ఎం. వినోద్ కుమార్ భూమి, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: సర్వే నెం. 421 భాగములోని ఆవరణములు, తూర్పు: ఖాళీ ప్రదేశం, కారిడార్ & ఫ్లాట్ నెం. 10, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 408. | | |
| 2 | 1. శ్రీ శ్రీశైలం శాగంటి తండ్రి ఈశ్వరయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి సౌమ్య శాగంటి భర్త శ్రీశైలం ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 1-5-442, హనుమాన్ వాడ, భువనగిరి, తెలంగాణ, ఇండియా - 508116. రుణ ఖాతా నెంలు. **AP/HDB/BVGR/A000000072.** | **19/06/2025 & రూ. 5,48,083/-** (రూపాయలు ఐదు లక్షల నలభై ఎనిమిది వేల ఎనభై మూడు మాత్రమే) | 25-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఇండియా-508116, తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి టౌన్ & మం॥, హనుమాన్ వాడ (సంజీవ నగర్ దగ్గర) వద్ద మొత్తం భూమి విస్తీర్ణము 138.5 చ॥గ॥లు లేదా 115.8 చ॥మీ॥లు గల ఆర్‌సిసి రూఫ్ ఏరియా గల గ్రౌండ్ ప్లస్ మొదటి అంతస్తు కలిగి ఉన్న ఇంటి నెం. 1-5-442 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: శాగంటి శ్రీశైలం ఇల్లు, పడమర: ఉదుత రాజయ్య ఇల్లు. | | |
| 3 | 1. శ్రీమతి బొమ్మిశెట్టి సాయి స్పందన ...రుణగ్రహీత, 2. శ్రీ బొమ్మిశెట్టి సుందరయ్య ...సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 1-38, వెంగన్న గూడెం, నిడమనూర్ అర్బన్, తెలంగాణ, ఇండియా - 508278. రుణ ఖాతా నెంలు. **AP/HDB/SRPT/A000000178.** | **15/05/2025 & రూ. 4,97,592/-** (రూపాయలు నాలుగు లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల తొంభై రెండు మాత్రమే) | 27-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్ఆర్ఓ కోదాడ, సూర్యాపేట జిల్లా, కోదాడ మం॥, కోదాడ మున్సిపాలిటీ, న్యూ ప్లాట్ ఏరియా, కెకె గూడెం పైన కాకుండా, బ్లాక్ నెం. 12, సర్వే నెం. 1043/2/1 లో 2వ ఐటంలో 265 చ॥గ॥లలో మొత్తం 73.8 చ॥గ॥లు లేదా 61.6 (ఉత్తర భాగము) విస్తీర్ణములోని ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: నలజల లలిత స్థలం, దక్షిణం: అంబడికర్ర జయలక్ష్మి మరియు ఇతరుల స్థలం, తూర్పు: 24'0 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: మట్ట పుల్లయ్య & ఇతరుల స్థలం. | | |
| 4 | 1. శ్రీ సుధాకర్ సాళ్ళ ...రుణగ్రహీత, 2. శ్రీమతి భాగ్యమ్మ సాళ్ళ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 3-83, ఎస్‌సి కాలనీ, జైన్ పల్లె, బిబి నగర్, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ, ఇండియా - 508126. రుణ ఖాతా నెంలు. **AP/HDB/DMGD/A000000081.** | **19/06/2025 & రూ. 11,11,632/-** (రూపాయలు పదకొండు లక్షల పదకొండు వేల ఆరు వందల ముప్పై రెండు మాత్రమే) | 25-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** భువనగిరి రిజిస్ట్రేషన్ పరిమితుల్లో, భువనగిరి జిల్లా, బిబి నగర్ మం॥, జైనేపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 186 లో 200 చ॥గ॥లు లేదా 167.2 చ॥మీ॥ల విస్తీర్ణములో నాలుగు రూములు ఉన్న ఇంటి నెం. 3-83 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సాళ్ళ లక్ష్మయ్య ఇల్లు, దక్షిణం: సాళ్ళ ఎల్లయ్య ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు. | | |
| 5 | 1. శ్రీ శోబన్‌బాబు గంధమల్ల ...రుణగ్రహీత, 2. శ్రీమతి సునీత గంధమల్ల ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 13-270, సుభాష్ నగర్, అలైర్, మహాలక్ష్మి రైస్ మిల్, నల్గొండ, తెలంగాణ - 508101. రుణ ఖాతా నెంలు. **AP/HDB/LBNG/A000000788.** | **20/06/2025 & రూ. 8,68,276/-** (రూపాయలు ఎనిమిది లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల డెబ్బై ఆరు మాత్రమే) | 25-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** యాదాద్రి భువనగిరి జిల్లా, అలైర్ టౌన్ & మం॥ వద్ద బ్లాక్ నెం. 13లో 52 చ॥గ॥లు లేదా 43.498 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 358.9 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 358.9 చ॥అ॥లు కలిగిన ఇంటి నెం. 13-270 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 21 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: మైదం రామ్‌చందర్ & అనిల్ ఇల్లు, తూర్పు: 24 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: మైదం రామ్‌చందర్ ఇల్లు. | | |
| 6 | 1. శ్రీ శివ సాయి ప్రసాద్ చారి పాలోజు ...రుణగ్రహీత, 2. శ్రీమతి గీతా దేవి పాలోజు భర్త జ్ఞానేశ్వర చారి ..సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 2/21, నాగారం, కీసర మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్ - 500083. రుణ ఖాతా నెంలు. **AP/HDB/ECIL/A000000053.** | **26/06/2025 & రూ. 23,70,857/-** (రూపాయలు ఇరవై మూడు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల యాభై ఏడు మాత్రమే) | 25-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్.ఆర్.ఓ. కీసర క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, నాగారం గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెంలు. 278 మరియు 279 లలో 100.0 చ॥గ॥లు లేదా 83.6 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 31 భాగములో గల ఇంటి నెం. 9-31 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెంలు. 25 & 26, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 31 భాగము, పడమర: ప్లాట్ నెం. 32. | | |
| 7 | 1. కుమారి సాధన కప్పురే భర్త శివ ...రుణగ్రహీత, 2. శ్రీ శివ కప్పురే ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 11-3-39/41, సీతాఫల్‌మండి, సంఘీవపురం, వర్సిగుట్ట, సికింద్రాబాద్, హైదరాబాద్ - 500061. రుణ ఖాతా నెంలు. **AP/HDB/SCDB/ A000000114.** | **20/06/2025 & రూ. 16,12,363/-** (రూపాయలు పదహారు లక్షల పన్నెండు వేల మూడు వందల అరవై మూడు మాత్రమే) | 27-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తెలంగాణ, హైదరాబాద్ జిల్లా, సికింద్రాబాద్, మొహమ్మద్‌గూడ వద్ద 45.8 చ॥గ॥లు లేదా 38.3 చ॥మీ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్, మొదటి & రెండవ అంతస్తులు కలిగి ఉన్న గృహము మున్సిపల్ నెం. 11-3-39 నుండి 40, పిటిఐఎన్ నెం. 1291111432 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం. 11-3-41/1, దక్షిణం: ఇంటి నెం. 11-3-39, తూర్పు: రోడ్డు, పడమర: లేన్. | | |
| 8 | 1. శ్రీ సాయికిరణ్ చుక్కల తండ్రి పిచ్చయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి భవాని చుక్కల భర్త సాయికిరణ్ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 6-2/బి/1, ఫ్లాట్ నెం. 821, బుద్దనగర్, రోడ్డు నెం. 7, సాయి బాబా దేవాలయం దగ్గర, ఘట్‌కేసర్, తెలంగాణ - 500092. రుణ ఖాతా నెంలు. **AP/HDB/LBNG/A000000704.** | **20/06/2025 & రూ. 35,16,584/-** (రూపాయలు ముప్పై ఐదు లక్షల పదహారు వేల ఐదు వందల ఎనభై నాలుగు మాత్రమే) | 27-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్.ఆర్.ఓ. ఉప్పల్ క్రింద, రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మం॥, మేడిపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 40 లో 126.66 చ॥గ॥లు లేదా 105.88 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 202 తూర్పు భాగములోని గ్రౌండ్, మొదటి & రెండవ అంతస్తులు కలిగి ఉన్న ఇంటి నెం. 13-202/1 గా గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 204, తూర్పు: ప్లాట్ నెం. 203, పడమర: ప్లాట్ నెం. 202 పడమటి భాగము. | | |
| 9 | 1. శ్రీ శ్రీరామ్ రూప ...రుణగ్రహీత, 2. శ్రీ సర్సింగ్ రావ్ శ్రీరామ్ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 13-6-462/1/26, భగవాన్‌దాస్ బాగ్, మల్లన్న దేవాలయం, కార్వాన్, హైదరాబాద్ - 500067. రుణ ఖాతా నెంలు. **AP/HDB/HYDB/A000000550.** | **19/06/2025 & రూ. 19,75,102/-** (రూపాయలు పంతొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల నూట రెండు మాత్రమే) | 27-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఇండియా - 500015, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, నేరేడ్‌మెట్, సఫీల్‌గూడ, కృష్ణా నగర్ కాలనీ వద్ద సర్వే నెంలు. 84 మరియు 85 లలో ఆవరణల నెం. 27-16/15/3లో 870 చ॥గ॥లలో 30 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా గల అకింత అపార్ట్‌మెంట్స్ నందు 1089 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, కామన్ ఏరియాలు కలుపుకొని మూడవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 302 యావదాస్తి. భూమిలో ఉన్న ఫ్లాట్ నెం. 302 ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, 20 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: కారిడార్, పొరుగువారి ఇల్లు, తూర్పు: ఫ్లాట్ నెం. 301 పొరుగువారి ఇల్లు, పడమర: ఖాళీ ప్రదేశం ప్లాట్ నెంలు. 1 & 2. | | |
| 10 | 1. శ్రీ ప్రణయ్ బాచు ...రుణగ్రహీత, 2. శ్రీ సింధూజ బాచు, 3. శ్రీ వేణుగోపాల్ బాచు ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 29-1456, ప్లాట్ నెం. 92, కాకతీయ నగర్, గౌరీశంకర్ అపార్ట్‌మెంట్, నేరేడ్‌మెట్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ - 500056. రుణ ఖాతా నెంలు. **AP/HDB/LBNG/A000000317.** | **20/06/2025 & రూ. 16,01,143/-** (రూపాయలు పదహారు లక్షల ఒక్క వెయ్యి నూట నలభై మూడు మాత్రమే) | 27-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తెలంగాణ-500056, హైదరాబాద్, మల్కాజ్‌గిరి పంచాయతీ, నేరేడ్‌మెట్ గ్రా॥, కాకతీయ నగర్, సర్వే నెం. 281, 282/1, 287, 288/1 లలో 300 చ॥గ॥లలో 75 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 92 లోని గ్రౌండ్ ఫ్లోర్ ఇంటి నెం. 29-1456 గా గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 91, దక్షిణం: ప్లాట్ నెం. 93, తూర్పు: ఇంటి నెం. 29-1456లోని పోర్షన్, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 11 | 1. శ్రీ భార్గవి గుజ్జ ...రుణగ్రహీత, 2. శ్రీ సంతోష్ బోగ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఫ్లాట్ నెం. 502, కెవైఆర్ నిలయం, శిల్పానగర్, బాబు రెడ్డి నగర్, నాగారం, కీసర మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-500083. రుణ ఖాతా నెంలు. **AP/HDB/ECIL/A000000075.** | **25/06/2025 & రూ. 25,56,475/-** (రూపాయలు ఇరవై ఐదు లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల డెబ్బై ఐదు మాత్రమే) | 25-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర గ్రామపంచాయతీ & మం॥, దయర గ్రా॥ వద్ద సర్వే నెం. 196/భాగము లో 100 చ॥గ॥లు లేదా 83.6 చ॥మీ॥ల (200 చ॥గ॥లలోనిది) విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 21లో కొత్తగా నిర్మించబడిన గృహము ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 20, తూర్పు: ప్లాట్ నెం. 36, పడమర: ప్లాట్ నెం. 21 పడమటి భాగము. | | |

ప్రదేశం: హైదరాబాద్, తేది: **30.09.2025,** (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# కార్పొరేషన్ అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

**జవహర్ నగర్ సెప్టెంబర్ 29 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధియే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22 వ డివిజన్ బీరప్ప గడ్డలో ఆరు లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు స్థానికులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, జవహర్ నగర్ అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జవహర్ నగర్ అభివృద్ధియే తమ ప్రధాన ఎజెండాయని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్ సర్వతో ముఖాభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నామని తెలంగాణలోని మిగతా కార్పొరేషన్లన్నింటికంటే ఉత్తమ కార్పొరేషన్ గా తీర్చిదిద్దడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో



నాయకులు రాజు యాదవ్ రమేష్ ఆంజనేయులు సత్యనారాయణ లింగం తో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రూప్ 2లో ఏఎస్ఓగా ఎన్నికయిన వార్ల సుష్మ

## -సివిల్స్ సాధించడం లక్ష్యమని వెల్లడి

**వికారాబాద్, సెప్టెంబర్ 29(నినాదం):** ఆదివారం విడుదలైన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పోటీ పరీక్షలో వికారాబాద్ జిల్లా దోమ మండలంలోని మారుమూల గ్రామమైన భట్లచందారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు వెంకటయ్య, యశోద దంపతుల కూతురు వార్ల సుష్మ అత్యుత్తమ ప్రతిభ కనబరచి తెలంగాణ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ) ఉద్యోగానికి ఎంపికైయింది. వార్ల సుష్మ వెనుకబడిన తరగతులకు చెందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన సుష్మ స్థానిక ప్రాథమిక పాఠశాల లో విద్యాభ్యాసము మొదలు పెట్టి పరిగి పట్టణములోని సెయింట్ గోన్సాలో స్కూలులో, ఉన్నత విద్యను, ఇంటర్ మేడ్చల్ జిల్లాలో పూర్తిచేశారు చదువులో అతి ఉత్తమమైన ప్రతిభ కలిగి చురుకుగా ఉండి ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేశారు. సాఫ్ట్వేర్ ఉద్యోగం చేయకుండా ప్రభుత్వ ఉద్యోగం చేయాలనే దృఢ సంకల్పంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 4 గ్రూప్ 3 గ్రూప్ 2 పోటీ పరీక్షల్లో అత్యుత్తమమైన ర్యాంకులు, సాధించారు. గ్రూప్ 2లో మహిళా విభాగములో జోనల్ స్థాయిలో 3వ ర్యాంకు రాష్ట్రస్థాయిలో 321 ర్యాంక్ సాధించింది, గ్రూప్ 3లో 51



వ ర్యాంకు , గ్రూప్ 4 పరీక్షలో 221 ర్యాంకు సాధించి ప్రస్తుతము నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో వార్డ్ ఆఫీసరుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం విడుదలైన గ్రూప్ 2 పరీక్షలో రాష్ట్ర సచివాలయంలో నియామకము పొంది అందరూ ఆశ్చర్యపడేలా మొదటి ప్రయత్నంలోనే మూడు ఉద్యోగా లకు అర్హత సాధించడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు. ఈ సందర్భంగా వార్ల సుష్మ మాట్లాడుతూ తన ప్రధాన లక్ష్యం సివిల్ సర్వీసెస్ సాధించడమే లక్ష్యమని అన్నారు. సివిల్ సర్వీసెస్ సాధించి దేశ సేవకు అంకితం కావాలన్నది చిరకాల స్వప్నమని చెప్పారు. తన విజయానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పలువురు ప్రముఖులు సుష్మ యొక్క ప్రతిభను కొనియాడుతూ అభినందనలు తెలిపారు.

# దుర్గ మాత దీవెనలు అందరిపై ఉండాలి

**చేవెళ్ల సెప్టెంబర్ 29 (నినాదం ):-** దుర్గామాత చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు.దేవీ నవరాత్రులలో భాగంగా సోమవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం మిద్దెమ్‌గూడ గ్రామంలో దుర్గామాత అమ్మవారి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. పూజలు నిర్వహించి అమ్మవారి చల్లని ఆశీస్సులు తీసికున్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ దుర్గామాత చల్లని ఆశీస్సులతో ప్రజ లందరూ సుఖసంతోషాలతో ఆయురారో గ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,బోకుల లింగం,బేగరి ఆంజనేయులు,దండు



రాహుల్,గౌరీశ్వర్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు గౌడ్, నాయకులు సుభాష్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి,చేవెళ్ల స్వామి, అంజిరెడ్డి, బెగారి శేఖర్ ,యాదయ్య ప్రతాప్ రెడ్డి ,సూర్య భాయ్, రఫిక్, రమేష్, కిషోర్, రాఘవేంద్ర స్వామి, శ్రీనివాస్ అమ్మవారి భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తొక్కిసలాటపై

# సిబిఐ విచారణ జరపాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తమిళనాడులోని కరూర్ లో టీవికె పార్టీ రోడ్ షోలో జరిగిన తొక్కిసలాటలోకుట్ర కోణం ఉందని నేతకానీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ యువ నాయకులు రాజబాబు నేత అనుమానం వ్యక్తం చేశారు. కరూర్ ఘటనపైసిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ పత్రికాప్రకటన విడుదల చేశారు. టివికె పార్టీకి వ్యూహకర్తగా ఉన్న ప్రశాంత్ కిషోర్‌కుట్ర దాగి ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో విజయ్ పాత్రలేదని పిస్తోందన్నారు. కేవలం ప్రశాంత్ కిషోర్ సంచల నాల కోసమే ఈ ఘటనకు కారణం అయ్యిందొచ్చన్నారు. గతంలో ఎపిలో కూడా వైసిపి వ్యూహకర్తగా ఉన్న సమయంలో కోడికత్తి కుట్ర చేశారన్నారు. అలాగే పశ్చిమ బెంగాల్ లోనూ కుట్ర రాజకీయాలకు కారణమయ్యా దన్నారు. వెంటనే ప్రశాంత్ కిషోర్ పై విచారణ జరపాలనిఆయన డిమాండ్ చేశారు.రాజకీయా లబ్ధి కోసం అమాయక ప్రజల ప్రాణాలుతీస్తున్నారు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు దేవుళ్ళు అని వారినికాపాడుకోవడం ప్రతి పార్టీ బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# కోరుట్లలో కొలువుతీరిన త్రిశక్తి అమ్మ

## ఆలయంలో తులాభారాలు, అక్షరాభ్యాసాలు





**కోరుట్ల, సెప్టెంబర్ 29: (నినాదం):** తెలంగాణకే తలమానికంగా కోరుట్లలో కొలు వుదీరిన త్రిశక్తి అమ్మవారి ఆలయంలో తులాభా రాలు, సామూహిక అక్షరా భ్యాసాలు వైభవంగా నిర్వహించగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోరుట్ల పట్టణ గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి అమ్మ వారి ఆలయంలో సేవా సమితి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తులాభారాలు, అక్షర అభ్యాసాలు అంగరంగవైభవంగా కొనసాగాయి. మొట్టమొదటగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకటరావు పేట ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టరైన రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన భోగ రాజశేఖర్ - తేజస్విని దంపతుల కుమారుడు షహిష్ణవ్ తులాభారంతో మొదలై కోరిన కోర్కెలు తీర్చే భక్తులకు కొంగుబంగారమైన బెల్లంతో తులాభారాలు చేపట్టి అక్షర అభ్యాసాలు చేయించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు తులాభారం కొంగుబంగారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, త్రిశక్తి అమ్మ వారి సేవా సమితి సభ్యులు కటుకం గంగారాం, పసులోటి వెంకటేశం, శంకర్, చింత కృష్ణ, చింత లక్ష్మీనారాయణ, గోపాల్, కటుకం రాజశేఖర్, కట్ట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడలో ఘనంగా సద్దుల బతుకమ్మ





**డోర్నకల్/మరిపెడ, సెప్టెంబర్ 29 (నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి మహోత్సవంలో భాగంగా మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మను పేర్చి గౌరమ్మ రావమ్మ అంటూ పాటలు పాడారు. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొని ఆడపడుచులతో కలిసి కోలాటం ఆడారు. బతుకమ్మ వేడుకలను ఆడపడుచుల మధ్యలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మహిళలందరూ బతుకమ్మతో ఎంపీడీవో కార్యాలయానికి రావడంతో పూల జాతరగా మారింది. చిన్న,పెద్ద తేడా లేకుండా సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు,కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, గంధసిరి అంబరీష,భూక్యా కృష్ణ నాయక్,మచ్చ వెంకట నరసయ్య, అఫ్జల్,కాంగ్రెస్ నాయకులు జరుపుల విజయ్ నాయక్,గుండ గాని వేణు,నరసింహారెడ్డి, ఉపేందర్,గంగయ్య,అలవాల ఉపేందర్ ప్రజాపతి,మరిపెడ పట్టణ కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలో విజయదశమి సందర్భంగా సోమవారం 8వ రోజు సరస్వతి అవతారంలో ఉన్న దుర్గామాతను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విజయదశమి ప్రజలకు అన్ని రకాల విజయాలు కలిగించాలని, ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆహ్వానితులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు.

# అమ్మవారి మహా చండీయాగం



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 28 (నినాదం):** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లోని కనకదుర్గ విగ్రహం వద్ద సోమవారం , కాలనీ వాసులు మహా చండి యాగాన్ని నిర్వహించారు. అనంతరం సరస్వతి పూజ చేసి పిల్లలకు పుస్తకాలు ,పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు స్వర్ణ సింగ్, నిమ్మల వెంకన్న ,గంజి సంతోష్, ఉపాధ్యాయులు మధుసూదన్, లింగయ్య, రమేష్ ,సునీత ,హేమలత, లక్ష్మి, రేణుక ,పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** జిల్లాలో యువత మదకద్రవ్యాల బారిన పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, డీఎస్పీ వెంకటేశ్వర్లు తో కలిసి జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువత మదకద్రవ్యాల బారిన పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే చెడు ప్రభావాలపై గ్రామస్థాయిలో, విద్యా సంస్థల్లో ముఖ్యంగా ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాను కట్టడి చేసేందుకు అనేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బెల్ట్ దుకాణాలు, కల్లు దుకాణాలపై పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అనుమానంగా ఉండే దుకాణాలు, వాహనాలపై నిఘాపెట్టి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాలు పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అధికారులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత



**చింతపల్లి, సెప్టెంబర్ 29 (నినాదం):** దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని ముత్యాలమ్మ, పెద్దమ్మ తల్లి దేవాలయాలలో ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవి వినోద్ యాదవ్ అంగిరెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు నక్కనమోని పరమేష్,సిమర్ల కృష్ణ యాదవ్,అనంతుల శ్రీకాంత్, నక్కనమోని లక్ష్మణ్, నక్కనమోని మల్లేష్ ,శీర్ల శ్రీను,పరికపల్లి శివ,అల్వాల జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ కంపెనీ సహకారంతో ఆర్వో ప్లాంట్ ప్రారంభం



**మునుగోడు సెప్టెంబర్ 29 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు తాళ్లసింగారం కొత్తపేట కాలనీ లో దివిస్ కంపెనీ సహకారంతో, 536000/- లతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్ రాంరెడ్డి, మరియు దివిస్ జనరల్ మేనేజర్ పెద్దాల సుధాకర్. ఈ కార్యక్రమంలో, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సుర్వి నర్సింహ గౌడ్, గుత్తా శ్రీధర్ రెడ్డి, మారుపాక నర్సింహ గౌడ్, కొనసమ రాంరెడ్డి బోంగు మల్లేష్ , మందారి మార్క్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొంకొండ కృష్ణ , మారుపాక సత్తయ్య,మారుపాక స్వామి, మారుపాక జంగయ్య, కొండాపురం గణేష్,దొనకొండ నర్సింహ, బండమీద వెంకటేష్, నల్ల గణేష్, కోళ్ల శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి,పోలెపల్లి ముత్తయ్య,ఇత్తుల అంజయ్య, సంకబుద్ది ఐలయ్య, మారుపక గణేష్, పెద్దగాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.


## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు.

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ది సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) సారాంశం దిగువ పేర్కొనబడినవి.


| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేదీ & చెల్లించవలసిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం.(లు).: HL05KRM000057673 1. శ్రీ/శ్రీమతి యూసూఫ్ అలి మొహమ్మద్ 2. శ్రీ/శ్రీమతి సలీమ బీ మొహమ్మద్ చిరునామా: ఇంటి నెం. 6-44, పెద్దాపూర్, పెద్దాపూర్, జూలపల్లె, కరీంనగర్, మసీదు దగ్గర, చొప్పదండి, తెలంగాణ - 505415 ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 315 / ఎన్ఎ, బిసి కాలనీ వీధి, నివాసం చొప్పదండి గ్రా।।, చొప్పదండి మం।।, కరీంనగర్ జిల్లా - 505415, తెలంగాణ రాష్ట్రం, బ్రిక్ ఫ్యాక్టరీ దగ్గర, చొప్పదండి - 505415. | రూ. 22,00,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 23,80,538/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ఎనభై వేల ఐదు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ, కరీంనగర్ జిల్లా, చొప్పదండి గ్రా।। & మం।। వద్ద సర్వే నెం. 315లో 363 చ।।గ।।లు లేదా 304.921 చ।।మీ।।ల భూమి విస్తీర్ణములో కొత్తగా నిర్మించబడిన ఆర్‌సిసి గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 20 అడుగుల రోడ్డు, **పడమర:** కదారి రాజేశ్వరి భూమి, **ఉత్తరం:** కదారి రాజేశ్వరి భూమి, **దక్షిణం:** కదారి రాజేశ్వరి భూమి. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 2. | రుణ ఖాతా నం.(లు).: HL02HBD000071093 1. శ్రీ/శ్రీమతి అక్కెనేపల్లి ప్రియాంక 2. శ్రీ/శ్రీమతి సాయి వంటపాక చిరునామా: ఇంటి నెం. 2-3-720/25/45, శంకర్ నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్, డి మార్ట్, అంబర్‌పేట్, తెలంగాణ - 500013 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 16-11-214/డి/4, ప్లాట్ నెం. 4, భూమి విస్తీర్ణము 50 చ।।గ।।లు, 150 చ।।గ।।లలో ప్లాట్ నెం. 04 ఎన్ఎ/భాగము, ముసారంబాగ్ ఎన్ఎ, ముసారంబాగ్, హైదరాబాద్, హైదరాబాద్ - 500036, తెలంగాణ, ముసారంబాగ్, అరూరాన్ సైన్‌టిఫిక్ టెక్నాలజికల్ అండ్ రీసెర్చ్ అకాడమీ, అంబర్‌పేట్-500013. | రూ. 30,00,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 31,61,032/- (రూపాయలు ముప్పై ఒక్క లక్ష అరవై ఒక్క వేల ముప్పై రెండు మాత్రమే) | తెలంగాణ, హైదరాబాద్, ముసారంబాగ్ వద్ద 150 చ।।గ।।లలో 50 చ।।గ।।ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 4 భాగములో ఎసిసి షీట్స్‌తో 100 చ।।అ।।ల ప్లింత్ ఏరియా గల ఇంటి నెం. 16-11-214/డి/4 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** పొరుగువారి ఇల్లు 11-16/ఎం/3, **పడమర:** 16-11-214/డి/4 పోర్షన్‌లోని భాగము, **ఉత్తరం:** 40 అడుగుల రోడ్డు, **దక్షిణం:** 16-11-214/డి/4/ఎ పోర్షన్‌లోని భాగము. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 3. | రుణ ఖాతా నం.(లు).: HL02HBD000059326 1. శ్రీ/శ్రీమతి గిన్నెల అశోక్ 2. శ్రీ/శ్రీమతి సంజీగారి ఆశాజ్యోతి చిరునామా: ఇంటి నెం. 15-98, ఫిర్దోస్ కాలనీ, కావేరమ్మపేట, జడ్చర్ల, ప్రైమరీ స్కూల్, ఎస్‌టిఎన్. జడ్చర్ల, తెలంగాణ - 509301 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 1-6, సర్వే నెం. 311, 311/^A/1, 311/^A2, 311/^LU, 311/^PAI, 311/^PA IKI/^A, ప్లాట్ నెం. 50, బంజారాహిల్స్ కాలనీ, జడ్చర్ల గ్రా।।, ఎన్ఎ జడ్చర్ల గ్రా।।, జడ్చర్ల మం।।, మహబూబ్‌నగర్ జిల్లా - 509301, తెలంగాణ, సర్వే నెం. 311, 311/^A/1, 311/^A2, 311/^LU, 311/^PAI, 311/^PA IKI/^A, ప్లాట్ నెం. 50, బంజారాహిల్స్ కాలనీ, జడ్చర్ల గ్రా।।, ఎన్ఎ జడ్చర్ల గ్రా।।, జడ్చర్ల మం।।, మహబూబ్‌నగర్ జిల్లా - 509301, తెలంగాణ, జడ్చర్ల బస్ స్టాప్, ఎస్‌టిఎన్. జడ్చర్ల-509301. | రూ. 36,55,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 38,13,578/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల పదమూడు వేల ఐదు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ, మహబూబాబాద్ జిల్లా, జడ్చర్ల గ్రా।। & మం।।, బంజారాహిల్స్ కాలనీ వద్ద సర్వే నెంలు. 311, 311/A/1, 311/A/2, 311/LU, 311/PY, 311/PYK/A లలో 165 చ।।గ।।ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 50లో బ్లాక్ నెం. 5, జి+1 పై అంతస్తులతో కొత్తగా నిర్మించబడిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 55, **పడమర:** 33 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 49, **దక్షిణం:** ప్లాట్ నెం. 51. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 4. | రుణ ఖాతా నం.(లు).: HL25SNG000120639 1. శ్రీ/శ్రీమతి బొప్పి ప్రకాష్ 2. శ్రీ/శ్రీమతి బొప్పి జంగమ్మ చిరునామా: ఇంటి నెం. 4-6, అంబేద్కర్‌నగర్ కాలనీ, చేవెళ్ళ, పట్నం మహీంద్రా రెడ్డి హాస్పిటల్ దగ్గర, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-501503 ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నెం. 16, మధురానగర్ కాలనీ, చేవెళ్ళ గ్రా।।, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఎన్ఎ, చేవెళ్ళ గ్రా।।, చేవెళ్ళ మం।।, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501503. | రూ. 25,00,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 26,24,749/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఇరవై నాలుగు వేల ఏడు వందల నలభై తొమ్మిది మాత్రమే) | తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ గ్రా।। & మం।।, మధురానగర్ కాలనీ వద్ద సర్వే నెంలు. 47/A/AA, 49/A/AA, 60/AA లలో 150 చ।।గ।।ల భూమి విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 16లో ఉన్న ఇంటి నెం. 16-11-214/డి/4 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 29, **పడమర:** 30 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 17, **దక్షిణం:** ప్లాట్ నెం. 15. |
| 5. | రుణ ఖాతా నం.(లు).: HL02SDD000000201 1. శ్రీ/శ్రీమతి ఇ అమృతమ్మ 2. శ్రీ/శ్రీమతి ఈడిగ దుర్గా ప్రసాద్ గౌడ్ చిరునామా: ఇంటి నెం. 1-14/1, పాత హఫీజ్‌పేట్, చందానగర్, హైదరాబాద్, ఇంద్రారెడ్డి విగ్రహం, తిరుమలగిరి, తెలంగాణ-500049 ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నెం. 158/పడమటి భాగము, సర్వే నెం. 249/ఎ నుండి ఆర్‌యు 250/ఎ నుండి ఆర్‌యు, 161 చ।।గ।।లు, ఇస్నాపూర్, పటాన్‌చెరు, ఎన్‌హెచ్ 44, పటాన్‌చెరు -502307. | రూ. 40,00,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 42,08,626/- (రూపాయలు నలభై రెండు లక్షల ఎనిమిది వేల ఆరు వందల ఇరవై ఆరు మాత్రమే) | తెలంగాణ, పటాన్‌చెరు మం।। & జిల్లా, ఇస్నాపూర్ గ్రా।। వద్ద సర్వే నెం. 249/ఎ నుండి గాండ్ 250/ఎ నుండి జి లలో 161 చ।।గ।।ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 158/పడమటి భాగములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ 1275 చ।।గ।।లు & మొదటి అంతస్తు 1275 చ।।అ।।లు, 2550 చ।।అ।।ల ప్లింత్ ఏరియాతో సగం పూర్తైన ఇంటి జి+1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 158భాగము, **పడమర:** ఖాళీ భూమి, **ఉత్తరం:** 30 అడుగుల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 159. |
| 6. | రుణ ఖాతా నం.(లు).: HL23CNG000101522 1. శ్రీ/శ్రీమతి కండ్లకుంట వేణుగోపాల చారి 2. శ్రీ/శ్రీమతి కండ్లకుంట శ్రీదేవి చిరునామా: 1-5-140, వాసవి ఎన్‌క్లేవ్, పల్లవి ప్రొగ్రెసివ్ హై స్కూల్ ఎదురుగా, ఓల్డ్ అల్వాల్, అల్వాల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ, పల్లివి ప్రొగ్రెసివ్ హై స్కూల్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ-500010 ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నెం. 302, 3వ అంతస్తు, త్రిగన్ హైట్స్, డోర్ నెం. 2-4-64/6/302, ప్లాట్ నెం. 6, మచ్చ బొల్లారం, జిహెచ్ఎంసి, మచ్చ బొల్లారం గ్రా।।, అల్వాల్ మం।।, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500010. | రూ. 31,85,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 33,02,616/- (రూపాయలు ముప్పై మూడు లక్షల రెండు వేల ఆరు వందల పదహారు మాత్రమే) | తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, అల్వాల్, మచ్చబొల్లారం, సెలెక్ట్ టాకీస్ వద్ద సర్వే నెం. 132/1లోని ప్లాట్ నెం. 6లో త్రిగన్ హైట్స్ అను నివాస కాంప్లెక్స్ నందు 24 చ।।గ।।ల భూమి అవిభాజ్యవాటాతో పాటు బిల్టప్ ఏరియా 830 చ।।అ।।ల విస్తీర్ణము మరియు కార్ పార్కింగ్ ఏరియా 80 చ।।అ।।లు (కామన్ ఏరియాలు కలుపుకొని) గల 3వ అంతస్తులోని నివాస ప్లాట్ నెం. 302 లోని ఇంటి నెం. 2-4-62/6/302 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** స్టెయిర్‌కేస్ & 6 అడుగుల కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం, **ఉత్తరం:** యూనిట్ నెం. 301, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 7. | రుణ ఖాతా నం.(లు).: LAP3ZRD000139661 1. శ్రీ/శ్రీమతి మతం వరుణ్ కుమార్ 2. శ్రీ/శ్రీమతి మతం బస్వర చిరునామా: న్యూ రాయల్ ట్రాన్స్‌పోర్ట్, రాచన్నపేట, పెట్రోల్ పంప్ దగ్గర, మెదక్, తెలంగాణ-502220 ఇంకా ఇక్కడ కూడా: పాత ఎం.సి. నెం. 3-6-9, కొత్త ఇంటి నెం. 3-6-28/1, శ్రీ రామ్ మొహిల్లా, జహీరాబాద్ మున్సిపాలిటీ, ఎన్ఎ, జహీరాబాద్ గ్రా।।, జహీరాబాద్ మం।।, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502228. | రూ. 20,00,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 20,88,105/- (రూపాయలు ఇరవై లక్షల ఎనభై ఎనిమిది వేల నూట ఐదు మాత్రమే) | తెలంగాణ, మెదక్ జిల్లా, జహీరాబాద్ టౌన్ & మం।।, శ్రీ రామ్ మహోల్ల వద్ద 19×52=988 చ।।అ।।లు లేదా 91.77 చ।।మీ।।లు లేదా 109.77 చ।।గ।।ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ భాగములో గల వాటర్ ట్యాప్‌తో సహా ఇంటి (తూర్పు వైపు) మున్సిపల్ నెం. 3-6-9 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 15 అడుగుల రోడ్డు, **పడమర:** అమ్మకందారు ఇల్లు, **ఉత్తరం:** 15 అడుగుల రోడ్డు, **దక్షిణం:** మనయమ్మ ఇల్లు, పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 8. | రుణ ఖాతా నం.(లు).: HL04IDD000051741 1. శ్రీ/శ్రీమతి ముత్యాల రమేష్ 2. శ్రీ/శ్రీమతి మౌనిక ముత్యాల చిరునామా: ఇంటి నెం. 15-3-83/ఎ/5, హనుమాన్‌నగర్, సిద్దిపేట, సిద్దిపేట, తెలంగాణ-502103 ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 1088/ఇంటి నెం. 7-27, ఇంటి నెం. 7-27, మిట్టపల్లి, మిట్టపల్లి పాత జి.పి, రంగధంపల్లి మున్సిపాలిటీ, సిద్దిపేట జిల్లా-502103, హరిహర రెసిడెన్స్ దగ్గర, సిద్దిపేట-502103. | రూ. 25,00,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 26,39,082/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనభై రెండు మాత్రమే) | తెలంగాణ, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మున్సిపాలిటిలో ఇప్పుడు విలీనమైన పాత రగదంపల్లి జిపి వద్ద సర్వే నెం. 1088లో 124.44 చ।।గ।।ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 63లో 500 చ।।అ।।ల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా గల ఇంటి నెం. 7-27 (పాతది), 20-1-74 (కొత్తది) గల ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 35, **పడమర:** 25 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 62, **దక్షిణం:** ప్లాట్ నెం. 64. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 9. | రుణ ఖాతా నం.(లు).: HL01JAG000040095 1. శ్రీ/శ్రీమతి రాజేష్ శర్మ చెరుకు 2. శ్రీ/శ్రీమతి స్వయం చెరుకు చిరునామా: ఇంటి నెం. 2-94, ఆరేపేట్, మెట్‌పల్లి మం।।, చౌలమద్ది, రామాలయం దగ్గర, ఇబ్రహీంపట్నం, తెలంగాణ -505325 ఇంకా ఇక్కడ కూడా: 405, సర్వే నెం. 793, బీడి వర్కర్స్ కాలనీ, మెట్‌పల్లి టౌన్ మరియు మం।।, బస్ డిపో, మెట్‌పల్లి-505325. | రూ. 19,55,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 20,82,738/- (రూపాయలు ఇరవై లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ, జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి టౌన్ & మం।।, బీడి వర్కర్స్ కాలనీ వద్ద సర్వే నెం. 793లో మొత్తం 1232.97 చ।।గ।।లు లేదా 1030.91 చ।।మీ।।ల భూమి ఏరియా విస్తీర్ణములో ఎల్‌వి ఎస్టేట్స్ అను నివాస కాంప్లెక్స్ నందు 48.50 చ।।గ।।ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 965 చ।।అ।।ల బిల్టప్ ఏరియా గల 4వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 405 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 6 అడుగుల కారిడార్, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** డక్ట్, ఖాళీ స్థలం & కారిడార్, **దక్షిణం:** డక్ట్, ఖాళీ స్థలం & కారిడార్, **భూమి సరిహద్దులు: తూర్పు:** ఎల్ అశోక్ ఖాళీ స్థలం, **పడమర:** జి. లక్ష్మి ఖాళీ స్థలం, **ఉత్తరం:** గోవిందు ఖాళీ స్థలం, **దక్షిణం:** 30 అడుగుల రోడ్డు. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 10. | రుణ ఖాతా నం.(లు).: HL04KRM000036705 & HL11KRM000069903 1. శ్రీ/శ్రీమతి పాలోజు వెంకటరమణ 2. శ్రీ/శ్రీమతి జ్యోతి పాలోజు చిరునామా: ఇంటి నెం. 6-4-150, శివాజీనగర్, కరీంనగర్, తాడి చెట్లు దగ్గర, కరీంనగర్, తెలంగాణ-505001 ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 120/52, సర్వే నెం. 120/52, ఇంటి నెం. 4-65/2ఎ/25/సి, హనుమాన్ నగర్ లొకాలిటీ, సరస్వతి నగర్, రెసిడెన్షియల్ బిల్డింగ్ ఆరేపల్లి గ్రా।।, కరీంనగర్ మం।।, కరీంనగర్ జిల్లా-505001, తెలంగాణ, హనుమాన్ దేవాలయం దగ్గర, కరీంనగర్-505001. | రూ. 30,00,000/- | 22.09.2025 & 10.09.2025 నాటికి రూ. 26,96,728/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల తొంభై ఆరు వేల ఏడు వందల ఇరవై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ, కరీంనగర్ జిల్లా, కరీంనగర్ మం।।, ఆరేపల్లి రెవెన్యూ గ్రా।।, తీగలగుట్టపల్లి గ్రా।। వద్ద సర్వే నెం. 120/52లో 175 చ।।గ।।ల భూమి విస్తీర్ణములో కొత్తగా నిర్మించబడిన ఆర్‌సిసి ఇంటి నెం. 4-65/2/ఎ/25/సి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 20 అడుగుల రోడ్డు, **పడమర:** ఇతరుల ఇల్లు, **ఉత్తరం:** ముసపూరి స్వప్న ఇల్లు, **దక్షిణం:** గొల్లపల్లి సంపత్ ప్లాటు. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే సదరు రుణ మొత్తమును వసూలు చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనఖా పెట్టిన ఆస్తులను స్వాధీనము చేసుకొనడమే కాకుండా అట్టి సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుటకు లేదా సదరు చట్టము మరియు రూల్స్ అనుసరించి అన్ని పరిష్కారములు వినియోగించుకొనుటకు హక్కు కలిగియున్నారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు లేదా సీలు చేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించగలరు మరియు చట్టంలోని తదుపరి సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన ఆస్తులను వారి యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏమేని ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) వ్యవహరించుట నుండి నిరోధించబడినారు /నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పనివేళలో పొందవచ్చును.

ప్రదేశం: కరీంనగర్/హైదరాబాద్/మహబూబాబాద్/రంగారెడ్డి/మండల్ /మేడ్చల్ మల్కాజ్‌గిరి/మెదక్/సిద్దిపేట/జగిత్యాల్, తెలంగాణ
తేది: 19.09.2025/22.09.2025


సం/-
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున


# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు : జెఎంసి కమిషనర్ ఎన్.వసంత



**జవహర్ నగర్, సెప్టెంబర్ 29 (నినాదం ):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత తెలిపారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్ 25వ డివిజన్లలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు కమిషనర్ వసంత జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీహరి, వార్డ్ ఆఫీసర్ సురేష్, మాజీ కార్పొరేటర్లు బింగి లావణ్య సతీష్ గౌడ్, గౌడుగు వేణు ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు గౌడ్, రాజు యాదవ్, సత్య మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్లకు డిపోలకు మహర్దశ : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్లు, బస్ డిపోల పునరుద్ధరణ, ఆధునీకరణ, బలోపేతానికి రూ.108 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. త్వరలోనే వనపర్తి డిపో, బస్టాండ్ తోపాటు పెబ్బేర్ బస్టాండ్ పునరుద్ధరణ పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. వనపర్తి బస్టాండు, బస్ డిపోతో పాటు పెబ్బేరు బస్టాండ్ ఆధునికరణ, పునరుద్ధరణ, పేవ్ మెంట్స్ సిసి ఆవరణల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని అన్నారు.


## హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015

### సవరణ

19.09.2025న ప్రచురించబడిన భౌతిక స్వాధీనతా ప్రకటనకు నిర్దేశంతో (క్ర.సం. 3) రాజేందర్ కొత్తకాపు, LAN NO. AP/GAJ/GAJL/A000000033 కు సంబంధించి ఈ వార్తా పత్రికలో అనుకోకుండా మేము Lan. No. AP/HDB/MBNR /A000000802 ప్రకటించాము దానిని Lan. No. AP/GAJ/GAJL/A000000033 చదువుకోగలరు. ఇతర అంశాలు యధాతథము.

సం/- అధీకృత అధికారి
హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం. 022-68194000/022-66211000

### స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనసూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేదీ & రావలసిన బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1 | నస్రీన్ సిద్దిఖీ & ఫయాజ్ సిద్దిఖీ/ MLAP0109010405/ కరీంనగర్ | తెలంగాణ-పిన్-505185, కరీంనగర్, సుల్తానాబాద్ పిఓ, కరీంనగర్, గవర్నమెంట్ స్కూల్ దగ్గర, పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ టౌన్ మరియు మండలంలోని గడిమహల్ లొకాలిటీ వద్ద 288.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియుండి, 76.50 చ.గ.ల విస్తీర్ణము, నెం. 2-14 గల గృహము (పిటిఐఎన్ నెం. 124030142) | 18-10-2024 & Rs.3,56,005/- | 24-09-2025 |

తేది: 30.09.2025/ ప్రదేశము: కరీంనగర్

సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



## HFS Hiranandani Financial Services

## హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలామల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మ టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నెం. 022-25763623. CIN NO.: U65999MH2017PTC291060

### స్వాధీనతా ప్రకటన

అనుబంధము-4 రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై "హెచ్ఎఫ్ఎస్" గా రెఫర్ చేయబడుతుంది) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు(లు) ప్రకారము రుణగ్రహీత(లు)/హామీదారు(లు)లను క్రింద నోటీసులో తెలిపిన రుణము మొత్తమును నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తం తిరిగి చెల్లించమని కోరియున్నారు. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనిచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) క్రింద నిబంధలను గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒక వేళ జరిపినట్లయితే హెచ్ఎఫ్ఎస్ కు చెందిన మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు పేరు/చిరునామా & రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | స్వాధీనతా తేదీ |
|---|---|---|---|---|
| 1. | కస్టమర్ ఐడి 75526 క్రింద గల రుణ వివరములు రుణ ఖాతా నెం. 4375070101024965 1) సత్తు ప్రసాద్ (రుణగ్రహీత) 2) సత్తు విజయలక్ష్మి (సహ-రుణగ్రహీత) క్ర.సం. 1 కొరకు చిరునామా: ఇంటి నెం. 116, జనపహాడ్, దర్గ, జనపహాడ్, పాలకీడు, సూర్యాపేట, దర్గ ఎదురుగా, నల్గొండ, తెలంగాణ, ఇండియా-508218. క్ర.సం. 2 కొరకు చిరునామా: ఇంటి నెం. 4-285, మెయిన్ రోడ్, దిర్శంచర్ల, నేరేడుచర్ల, సూర్యాపేట, మెయిన్ రోడ్, నల్గొండ, తెలంగాణ, ఇండియా-508213. | తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, ఎ మొండల్, నేరేడుచారి, దిర్శిన్‌చెర్ల గ్రామపంచాయతీ & రెవెన్యూ పరిధి వద్ద బ్లాక్ నెం. 04లో 1244 చ।।గ।।ల విస్తీర్ణములో ఉన్న ఆసిసి ప్లింత్ ఏరియా 726 చ।।అ।।లు, భవనము వయస్సు 10 సంవత్సరాలు గలనివాస ఇంటి నెం. 4-285 యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** వాసిరెడ్డి నాగేశ్వర్ రావ్ ఇల్లు - 140-0 అడుగులు, **పడమర:** ఉమ్మిడి రాంరెడ్డి ఇల్లు - 140-0 అడుగులు, **దక్షిణం:** కందులవారిగూడెం రోడ్డు - 80-0 అడుగులు, **ఉత్తరం:** షేక్ ఐదేసాబ్ ఇల్లు - 80-0 అడుగులు. భూమికి అనుసంధానించబడిన దేనితోనైనా లేదా భూమికి అనుసంధానించబడిన దేనితోనైనా ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలన్నింటితో శాశ్వతంగా బిగించబడి ఉంటుంది. | 23.07.2025 & రూ. 27,32,490/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల ముప్పై రెండు వేల నాలుగు వందల తొంభై మాత్రమే) | 27.09.2025 |
| 2. | కస్టమర్ ఐడి 87425 క్రింద గల రుణ వివరములు రుణ ఖాతా నెం. 4375067101029888 1) కసుకుర్తి ప్రవీణ్ కుమార్ (రుణగ్రహీత) 2) తానికొండ కీర్తన (సహ-రుణగ్రహీత) క్ర.సం. 1 & 2 ల చిరునామా: ఇంటి నెం. 1-2-645, లోయర్ ట్యాంక్ బండ్, అంబేద్కర్ భవన్ దగ్గర, డిబిఆర్ మిల్స్, విట్ఠిమయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500029. | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, తాలూక వెస్ట్ జిల్లా, లోయర్ ట్యాంక్‌బండ్, బాకారం గ్రా।। వద్ద సర్వే నెం. 157లో 285.00 చ।।గ।।లు లేదా 238.29 చ।।మీ।।ల విస్తీర్ణములో 600 చ।।అ।।ల బిల్టప్ ఏరియా (ఎసిసి) గల గృహము మున్సిపల్ నెం. 1-2-645 (పిటిఐఎన్ నెం. 1155501439) యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** బాలకృష్ణ కు చెందిన ఆస్తి, **దక్షిణం:** ఖాళీ భూమి, **తూర్పు:** అమ్మకందారు కు చెందిన భూమి, **పడమర:** 60'-0" వెడల్పు పబ్లిక్ రోడ్డు. భూమికి అనుసంధానించబడిన దేనితోనైనా లేదా భూమికి అనుసంధానించబడిన దేనితోనైనా ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలన్నింటితో శాశ్వతంగా బిగించబడి ఉంటుంది. | 23.07.2025 రూ. 36,68,556/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల యాభై ఆరు మాత్రమే) | 25.09.2025 |

ప్రదేశం: సూర్యాపేట, హైదరాబాద్, తెలంగాణ
తేది: 30.09.2025

సం/- అధీకృత అధికారి
హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్



## ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF Home Finance

ప్లాట్ నెం. 30/ఎ, సర్వే నెం. 83/1, 11వ అంతస్తు, మై హోమ్ ట్విట్జా, ఎపిఐఐసి హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, రాయిదుర్గ్, హైదరాబాద్-500081

### స్వాధీనత ప్రకటన స్థిరాస్తి కొరకు ((అనుబంధము-4) రూల్ 8(1))


సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపైన "ఐకెఎఫ్"గా పిలువబడుతుంది)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు నోటీసులో తెలిపిన మొత్తం మరియు దానిమీద వడ్డీ సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు (దిగువ తెలిపిన పేర్లు) గా ఉన్న మిమ్మల్ని కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున దిగువ సంతకముదారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తితో వ్యవహరించరాదని, సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైన దిగువ తెలిపిన మొత్తానికి మరియు దానిమీద వడ్డీకి **"ఐకెఎఫ్"** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు/రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం. LNWRG03723-240008752 1) శ్రీమతి ఎల్లమ్మ రసాల భర్త శ్రీ కుమారస్వామి రసాల, 2) శ్రీ కుమారస్వామి రసాల తండ్రి శ్రీ భూయల రసాల, 3) శ్రీ రాకేష్ రసాల తండ్రి శ్రీ కుమారస్వామి రసాల | ఎస్ఆర్ఓ నర్సంపేట్ మరియు వరంగల్ జిల్లా, ఖానాపురం మం।।, ధర్మారావ్‌పేట్ గ్రామ పంచాయతీ మరియు గ్రా।। వద్ద 276.77 చ।।గ।।లు లేదా 231.41 చ।।మీ।।ల విస్తీర్ణములో 744.24 చ।।అ।।ల ప్లింత్ ఏరియా కలుపుకొని ఖాళీ స్థలంలోని గృహము ఇంటి నెం. 1-57/2 యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** రసాల బయ్యాలు (దాత) ఖాళీ స్థలం, **పడమర:** గ్రామ పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** రసాల బయ్యాలు (దాత) ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** వడగంటి యాదగిరి ఇల్లు మరియు ఖాళీ ప్రదేశం. | 14.07.2025 & రూ. 7,37,710.92 (రూపాయలు ఏడు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల పది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 24.09.2025 |
| 2 | రుణ ఖాతా నెం. LNVJY02721-220003882 1) శ్రీమతి శోభ నూతనకంటి, భర్త శ్రీ శ్రీనివాస్ నూతనకంటి 2) శ్రీ శ్రీనివాస్ నూతనకంటి తండ్రి శ్రీ నూతనకంటి సాయిలు, 3) శ్రీ రాజ్‌కుమార్ బొమ్మెరబోయిన తండ్రి శ్రీ కుమారస్వామి బొమ్మెరబోయిన | తెలంగాణ, వరంగల్ జిల్లా, దుగ్గొండి మం।।, మందపల్లె గ్రా।। మరియు గ్రామపంచాయి వద్ద ఎస్.నెం. 72లో 240 చ।।గ।।ల భూమి విస్తీర్ణములోని భూమి భవనము ఇంటి నెం. 2-50/1 యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** నూతనకంటి రమేష్ ఖాళీ స్థలం, **పడమర:** రంగు రాజు ఖాళీ స్థలం, **ఉత్తరం:** రసాల నూతనకంటి వెంకటేశ్వర్లు ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** నూతన కంటి బాబు కాళీ స్థలం & 9 అడుగుల దారి. | 18.07.2025 & రూ. 5,40,797.92 (రూపాయలు ఐదు లక్షల నలభై వేల ఏడు వందల తొంభై ఏడు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 24.09.2025 |
| 3 | రుణ ఖాతా నెం. LNMNC03723-240009276 1) శ్రీ శ్రీకాంత్ దబ్బేటి తండ్రి శ్రీ రాజమౌళి దబ్బేటి, 2) శ్రీమతి సుద్దల రమాదేవి భర్త శ్రీ శ్రీకాంత్ దబ్బేటి | పెద్దపల్లి జిల్లా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మరియు మం।। అధికార పరిధి, జనగామగ్రా।। వద్ద 160.99 చ।।గ।।7ల భూమి విస్తీర్ణములో ఎసిసి షీట్ ప్లింత్ ఏరియా 764.74 చ।।అ।।లు, జి1 షీట్ వరండ ప్లింత్ ఏరియా 229.16 చ।।అ।।లు & జి1 షీట్ టాయిలెట్ ప్లింత్ ఏరియా 66 చ।।అ।।లు గల ఇంటి నెం. 8-1-119 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** పత్తిపాక మల్లయ్య ఇంటి నెం. 8-1-123/1, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** పార్మాల వాణి ఇంటి నెం. 8-1-120, **పడమర:** ఎండి షరీఫ్ & ఎండి షబ్బీర్ ఇంటి నెం. 8-1-118/1. | 14.07.2025 & రూ. 17,24,950.92 (రూపాయలు పదిహేడు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల యాభై మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 24.09.2025 |
| 4 | రుణ ఖాతా నెం. LNCHA03722-230005087 1) శ్రీమతి వరలక్ష్మి బోర్కర్ భర్త శ్రీ కుమార్ బోర్కర్, 2) మెస్సర్స్ వరలక్ష్మి వెజిటబుల్స్, శ్రీమతి వరలక్ష్మి బోర్కర్ 3) శ్రీ కుమార్ బోర్కర్ తండ్రి శ్రీ బోర్కర్ సత్యాజి | రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం।।, జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ క్రింద, మియాపూర్ గ్రా।।, అంబేద్కర్ నగర్ వద్ద 130.00 చ।।గ।।లు లేదా దానికి సమానమైన 108.68 చ।।మీ।।ల విస్తీర్ణములో ఎసిసిసి రూఫ్‌తో 500 చ।।అ।।ల ప్లింత్ ఏరియా గల ఇంటి నెం. 1-185, పిటిఐ నెం. 1129911466 యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: **ఉత్తరం:** 20' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇంటి నెం. 1-187/1, **తూర్పు:** ఇంటి నెం. 1-186, **పడమర:** ఇంటి నెం. 1-184. | 14.07.2025 & రూ. 15,18,602.92 (రూపాయలు పదిహేను లక్షల పద్దెనిమిది వేల ఆరు వందల రెండు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 25.09.2025 |
| 5 | రుణ ఖాతా నెం. LNMDK02823-240008707 1) శ్రీ దాసోజి రాములు తండ్రి శ్రీ దాసోజి విఠల్, 2) శ్రీ దాసోజి రాములు తండ్రి శ్రీ దాసోజి విఠల్, 3) శ్రీమతి దాసోజి నర్సమ్మ భర్త శ్రీ దాసోజి విఠల్ | మెదక్ జిల్లా, హవేలి ఘన్‌పూర్ మం।।, హవేలి ఘన్‌పూర్ గ్రా।। వద్ద ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియా 368.00 చ।।అ।।లు, ఆర్.సి.సి. మొదటి అంతస్తు బిల్టప్ ఏరియా 460.00 చ।।అ।।లు మొత్తం ఏరియా 51.11 చ।।గ।।లు గల ఆర్.సి.సి. నివాస ఇల్లు (గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు) & ఖాళీ స్థలం గ్రామపంచాయతీ నెం. 2-80/ఎ యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** బచ్చు లింగమయ్య ఇల్లు, **దక్షిణం:** జి.పి.సి.సి. రోడ్డు, **తూర్పు:** అపుసుల సిద్దమ్మ ఇల్లు, **పడమర:** జి.పి.సి.సి. రోడ్డు. | 14.07.2025 & రూ. 8,39,200.92 (రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల రెండు వందలు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 25.09.2025 |
| 6 | రుణ ఖాతా నెం. LNWRG03723-240007850 1) శ్రీ సునావత్ వెంకటేష్ తండ్రి శ్రీ ససునావత్ బిక్షపతి, 2) శ్రీమతి సునావత్ సారమ్మ భర్త శ్రీ సునావత్ బిక్షపతి 3) శ్రీమతి సునావత్ భారతి భర్త శ్రీ సునావత్ వెంకటేష్ | హనుమకొండ జిల్లా, హసన్‌పర్తి మం।।, తాండ గ్రా।। మరియు గ్రామపంచాయతీ, హెచ్.సి.ఎన్. వద్ద 311.94 చ।।గ।।లు లేదా 260.81 చ।।మీ।।ల విస్తీర్ణములో 1197.26 చ।।అ।।ల ప్లింత్ ఏరియా కలుపుకొని ఖాళీ స్థలం నెం. 3-40/1తో కూడిన గృహము యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** జి.పి. రోడ్డు, **పడమర:** సునావత్ మొగ్గి భూమి, **ఉత్తరం:** సునావత్ మోతిలాల్ భూమి, **దక్షిణం:** సునావత్ మొగిలి భూమి. | 14.07.2025 & రూ. 10,30,806.92 (రూపాయలు పది లక్షల ముప్పై వేల ఎనిమిది వందల ఆరు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 26.09.2025 |
| 7 | రుణ ఖాతా నెం. LNBHN02822-230006130 & LNBHN02523-240010737 1) శ్రీ అపురి రామసర్సయ్య తండ్రి శ్రీ అపురి నర్సింహా, 2) శ్రీమతి అపురి సునీత భర్త శ్రీ అపురి రామ సర్సయ్య | యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మం।।, బండసోమారం గ్రా।। & గ్రామపంచాయతీ వద్ద 180 చ।।గ।।లు లేదా దానికి సమానమైన 150.48 చ।।మీ।।ల విస్తీర్ణములో 670 చ।।అ।।ల ఆర్‌సిసి రూఫ్ ఏరియాతో ఒక హాల్, ఒక కిచెన్ రూమ్, ఒక పూజ రూమ్, రెండు రూములతో పాటు టాయిలెట్లు మరియు ఖాళీ స్థలం, గ్రామకంఠంలోని ఇంటి నెం. 1-54/1, అసెస్‌మెంట్ నెం. 463 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** బండసోమారం నుండి వీరవెల్లి రోడ్డు, **దక్షిణం:** సుప్రంగ రాములు ఇల్లు, **తూర్పు:** 10" వెడల్పు దారి, **పడమర:** ఎస్.సి. కమ్యూనిటీ హాల్. | 14.07.2025 & రూ. 9,78,118.84 (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట పద్దెనిమిది మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) | 26.09.2025 |
| 8 | రుణ ఖాతా నెం. LNBHN02823-240010742 1) శ్రీ మేడి శ్రీనివాస్ తండ్రి శ్రీ యాదగిరి మేడి, 2) శ్రీమతి మేడి రజిత భర్త శ్రీ మేడి శ్రీనివాస్, 3) శ్రీమతి మేడి రజిత భర్త శ్రీ మేడి శ్రీనివాస్ 4) శ్రీ మేడి నిఖిత్ తండ్రి శ్రీ మేడి శ్రీనివాస్, 5) శ్రీమతి మేడి ఎల్లమ్మ భర్త శ్రీ యాదగిరి మేడి | బ్లాక్ నెం. 3 (మరియు ప్లాన్‌తో జతచేయబడింది)లోని బిబినగర్ గ్రామ పంచాయతీ, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా బిబినగర్, యాదాద్రి భువనగిరి జిల్లా, బిబినగర్ గ్రా।। మరియు మం।।, ఎస్.సి. కాలనీ వద్ద 152 చ।।గ।।లు లేదా దానికి సమానమైన 127.072 చ।।మీ।।ల విస్తీర్ణములోని (ఇప్పుడు సర్వే నెం. 616/1లో ఖాళీ ప్లాట్ ఆకారంలో ఉంది) కూల్చివేసిన ఇంటి నెం. 3-139/1 (అసెస్‌మెంట్ నెం. 2310) యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** గోసుకండ వెంకటేశ్వర్లు ఇల్లు, **దక్షిణం:** 5' వెడల్పు రోడ్డు, **తూర్పు:** 12' వెడల్పు రోడ్డు, **పడమర:** మేడ చంద్రయ్య ప్లాటు. | 14.07.2025 & రూ. 13,64,396.12 (రూపాయలు పదమూడు లక్షల అరవై నాలుగు వేల మూడు వందల తొంభై ఆరు మరియు పైసలు పన్నెండు మాత్రమే) | 26.09.2025 |

ప్రదేశం: వరంగల్, పెద్దపల్లి, రంగారెడ్డి, మెదక్, భువనగిరి, నల్గొండ, హనుమకొండ, తెలంగాణ
తేది: 24.09.2025 / 25.09.2025 / 26.09.2025

సం/-
అధీకృత అధికారి
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున


# ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ గ్రామసభలు




**మహాముత్తారం, సెప్టెంబర్ 29(నినాదం):** ఆది కర్మ యోగి అభియాన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మహాముత్తారం మండలం గండి కామారం గ్రామంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. అలాగే మండలంలోని 18 గిరిజన గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై యాక్షన్ ప్లాన్ తయారుచేసి కర్మ యోగి అభియాన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. గిరిజన గ్రామాలకు కావలసిన రోడ్లు అంగన్వాడి పాఠశాలల బిల్డింగ్స్ డ్రైనేజీ అగ్రికల్చర్ ల్యాండ్ కు రహదారులు బోర్లు పక్కా ఇండ్లు తదితర స్కీంలకు గ్రామ యాక్షన్ ప్లాన్ తయారుచేసి కర్మయోగి ఆదాన్ పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, దీని ద్వారా గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుటకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమూత్తారం బిఎంటీ ఇంచార్జ్ అజ్మీర శ్రీనివాస్, పరమేశ్వర్, వీణ గ్రామ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామంలో ఆది కర్మయోగి అభియాన్ గ్రామసభ నిర్వహించి సమస్యలను గ్రామ యాక్షన్ ప్లాన్ అప్లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంటి శ్రీహరి, రమేష్, బీఎంటీ రాజశేఖర్, మాజీ సర్పంచ్ జగపతి, ప్రేమనగర్ మాజీ సర్పంచ్ వంశి రాజు, గ్రామ పెద్దలు పత్తి నాయక్, మహిళా సంఘాలు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## పీఏ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం) :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే వద్ద పర్సనల్ అసిస్టెంట్ (పీఏ) గా గద్దం శ్రీనివాస్ రెడ్డి విధులు నిర్వహిస్తున్నారని, ఇది సుప్రీంకోర్టు నియమ నిబంధనలకు విరుద్ధమని, అయినను ఆ ఉపాధ్యాయుడు కోర్టు నిబంధనలను ఉల్లంఘించి పీఏ గా వ్యవహరిస్తున్నారని మోపాల్ మండల సిర్పూర్ గ్రామానికి చెందిన బొడ్డు గోపాల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏ శ్రీనివాస్ రెడ్డిపై గత కొన్ని నెలలుగా ఓ ఉటుకు నేసార్లు, కలెక్టర్‌కు 2 సార్లు, ఆర్డీకి 2 సార్లు ఇలా రాష్ట్ర స్థాయి వరకు అన్నిరకాల హెడ్‌లలో గల అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే పీఏ పై చర్యలు తీసుకోవాలని, ధర్పల్లి మండలం మైలారం జిల్లాపరిషత్ స్కూల్ విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని విద్యార్థులకు న్యాయం చేయాలని భారత పౌరుడిగా కోరుకుంటున్నా నన్నారు. అయినను జిల్లా స్థాయి అధికారులు ఏమాత్రం కూడా నిమ్మకునిరెత్తి నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## గుండెను కాపాడుకుందాం హాయిగా జీవిద్దాం


**సిగ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజిస్టు డా. కృష్ణ కిషోర్ రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం) :** గుండెను కాపాడుకుందాం హాయిగా జీవిద్దాం అని,డొంట్ స్కిప్ హార్ట్ బీట్ నినాదంతో ముందుకు వెళ్తామని సిగ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ మేరకు సోమవారం హార్ట్ డేను పురస్కరించుకొని సిగ్మా ఆస్పత్రి ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిగ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 29 సెప్టెంబర్ న హార్ట్‌డేను నిర్వహించి ప్రజలకు ఒక మెసేజ్ ను ఇస్తారని ఈ సంవత్సరం డొంట్ స్కిప్ హార్ట్ బీట్ అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతిసంవత్సరం రోజురోజుకు పెరిగిపోతూ, రోడ్డు ప్రమాదాల వంటి ఘటనలతో ప్రాణాలు కోల్పోతుంటారు. అయితే గత కొన్ని సంవత్సరాల నుంచి చూస్తే 25 నుంచి 35 ఏళ్ల వయసు వారిలో గుండె జబ్బులు పెరిగి సడెన్ హార్ట్ ఎటాక్ లకు గురవుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి.అందుకు పొగతాగడం, మద్యం సేవించడం లాంటివి మానుకోవాలి.మానసికఒత్తిడులనుఅధికమొత్తంలో తీసుకోకూడదు న్నారు. గుండెకు సంబంధించిన రక్తనాళాలు బ్లాకు అయిపోవడం అక్సిజన్ అందక పనితీరు మందగిస్తుంది. అప్పుడు గుండె ఒత్తిడికి గురై నొప్పి వస్తుంది. దీన్ని హార్ట్ ఎటాక్ అంటాం. ముందుగా హార్ట్ ప్రాబ్లం వచ్చిందంటే దాని లక్షణాలు సాధారణంగా ఛాతి మధ్య భాగంలో నొప్పి రావడం, మంట, చెమటలు పట్టడం భుజం నుండి చెయ్యి వరకు నొప్పి వాపు వస్తుందడం ఉంటే వెంటనే గుండెజబ్బుగా అనుమానించి డాక్టర్ను సంప్రదించాలి అని తెలియజేశారు.కనీసం మూడు నెలలకు ఒకసారి డాక్టర్ ను సంప్రదిస్తు ఉండటంవల్ల ఈ సమస్య నుంచి బయటపడటం సులువవుతుంది అని తెలియజేశారు.

## మోడల్ మార్కెట్‌ను వెంటనే పూర్తి చేయాలి

**సిపిఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్**



**ఖమ్మం, సెప్టెంబర్ 29 (నినాదం):** ఖమ్మంలో నూతనంగా నిర్మిస్తున్న మోడల్ మార్కెట్‌ను వెం టనే పూర్తిచేయాలని సిపిఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ కోరారు. ఈమేరకు సోమవారం కార్మిక, కర్షక,వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ సెక్రటరీ, ఛైర్మ న్‌లకు వినతిపత్రం సమర్పించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మోడల్ మార్కెట్గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొచ్చా రని,18 నెలల్లో రెండు విడతలుగా ఆధునీకరణ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పిందని తెలిపారు.కానీ ఇప్పటివరకు మార్కెట్లో ఒక్కషెడ్డు కూడా నిర్మాణం కాకపోవడంతో మార్కెట్ వినియోగదారులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.సీజన్ అతిదగ్గరలో ఉన్నందున పనులు పూర్తి కాకపోవటంతో రైతులు, వ్యాపారస్తులు ,కార్మికులు బాగా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి పనులు తొందరగా పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు వజినేపల్లి శ్రీను ఎర్ర గోపి ఎల్లంపల్లి వెంకట్రావు త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీను, నాయకులు పత్తిపాక నాగ సులోచన, ఎస్.కె ఇమామ్, ఎస్ కే సైదులు, ఎర్ర రంజిత్,వ్యాపార వర్గాల నాయకులు బండారు వీరబాబు, రమణారెడ్డి ఎస్ సుధీర్,మేడ బోయిన లింగయ్య, పగడాల మోహన్ రావు ,రావుల శ్రీను ,బండి నవీన్, మెటికల ఈశ్వర్, సురేష్, పోతురాజు జార్జి , బండ్లమూడి వెంకటేశ్వరరావు,కార్మికసంఘ నాయకులు మద్దిసత్యం, హెచ్ పీరయ్య, యర్రా మల్లిఖార్జున్, రమేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## సంస్కృతి సాంప్రదాయాలకు
# ప్రతీక బతుకమ్మ పండగ

**ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వద్ల మంజుల**



**చేవెళ్ల,సెప్టెంబర్ 29 (నినాదం):** సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండగ ప్రతీక అని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వద్ల మంజుల అన్నారు. సోమవారం సద్దుల బతుకమ్మ ను పురస్కరించుకొని చేవెళ్ల మండల కేంద్రంలో భారత జాతీయ మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ ఎఫ్ ఐ డబ్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వద్ల మంజుల హాజరై బతుకమ్మ సంబరాలలో పాల్గొని మాట్లాడుతూ తెలుగింటి ఆడపడుచుల పెద్ద పండుగ ఈ బతుకమ్మ పండుగ అని పల్లెల్లో పట్టణాలలో ప్రతి ఆడపడుచు తీరొక్క పువ్వులు సేకరణ చేసి పసుపుతో గౌరమ్మను చేసి అన్ని రకాల పూలతో బతుకమ్మను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజించి ఆటపాటలతో తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా తొమ్మిది రోజులు ఆడపడుచులు కోలాటాలతో చప్పట్లతో ఆటపాటలతో చాలా గొప్పగా జరుపుకునే పండుగ అని కుల మతాలకు అతీతంగా అందరూ తెలుగింటి ఆడపడుచులు జరుపుకునే పెద్ద పండుగ అని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వద్ల సత్యనారాయణ మహిళా సమాఖ్య నాయకురాలు లలిత యాదమ్మ అన్నపూర్ణ వెంకటమ్మ సుగుణమ్మ వరలక్ష్మి అండాలు జయమ్మ భాగ్యమ్మ సువర్ణ బాలమణి నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా జలగంనగర్ ప్రభుత్వ పాఠశాల

**పాఠశాల నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన**



**ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్ 29:(నినాదం):** ఆదర్శంగా జలగంనగర్ ప్రభుత్వ పాఠశాలను తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాలశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మున్నేరు వరదలతో పాడైన పాఠశాల భవనం స్థానంలో రూ. 2కోట్ల అంచనా వ్యయంతోఈనాడు సహాయనిధి ఆధ్వర్యంలో నిర్మించనున్న కొత్త పాఠశాల భవనానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌లతో కలిసి భూమీ పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కనీవినీ ఎరుగని వరద గత సంవత్సరం మన ప్రాంతాన్ని దెబ్బతీసిందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ప్రాణాలు కాపాడు కున్నామన్నారు. జలగం నగర్ జెడ్పీహెచ్ ఎస్ పాఠశాల వరదలలో పూర్తి స్థాయిలోమునిగి పోయిందని, ఈ కష్టాలను ప్రత్యక్షంగా చూసి చలించిపోయిన ఈనాడు సంస్థ 2 కోట్లతో పాఠశాల నిర్మిస్తున్నదని అన్నారు. జలగం నగర్ పాఠశాల నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు చేసినందుకు ఈనాడు సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విపత్తుల సమయంలో దేశ వ్యాప్తంగా ముందుండి తమ వంతు సహాయం అందిస్తున్నదని మంత్రి తెలిపారు.రామోజీరావు ఆలోచనల మేరకు ఈనాడు సంస్థను నడుపు తున్న సభ్యులకు మంత్రి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ వరదలతో దెబ్బ తిన్న పాఠశాలను 2కోట్లతో నిర్మించేందుకు ఈనాడు సంస్థ ముందుకు రావడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ తరపున ఈనాడు సంస్థకు సంపూర్ణ మద్దతు అందిస్తామని ఎంపీ తెలిపారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన అనూహ్యమైన వరదల కారణంగా పాఠశాల దెబ్బ తిని విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గమనించి ఈనాడు యాజమాన్యం 2కోట్లతో పునః నిర్మించేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. మంత్రి సూచనల మేరకు ఈనాడు యాజమాన్యానికి స్కూల్ నిర్మాణానికి భూమి కేటాయించామని, జలగంనగర్, నాయుడుపేట, పెద్ద తండా చుట్టుపక్క ప్రాంతాల ప్రజలకు ఈ పాఠశాల చాలా ఉప యోగకరంగా ఉంటుందని అన్నారు.ఈనాడు సంస్థ నిర్మించే పాఠశా లతో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలని కలెక్టర్ హెడ్ మాస్టర్‌కు సూచించారు.స్థానిక



మున్సిపల్‌కమీషనర్,హెడ్‌మాస్టర్ పాఠశాల నిర్మాణం త్వరగా జరిగేలా ఈనాడు యాజ మాన్యంతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షించాలని అన్నారు.పాఠశాల నిర్మాణంతో పాటు త్రాగునీటి సరఫరా, ఫర్నిచర్, కంప్యూటర్ ల్యాబ్, సానిటేషన్ పైప్ లైన్ మొదలగు సంపూర్ణ వసతుల సౌకర్యం కోసం కూడా ఈనాడు యాజమాన్యం సహకారం అందించా లని కలెక్టర్ కోరారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మున్సిపల్ కమీషనర్ అభి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, మండల విద్యాధికారులు శ్యామ్సన్, శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామంతో ఒత్తిడి తగ్గించుకోవాలి

**వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మెడికవర్ ఆధ్వర్యంలో 2కె వాక్**






**నిజామాబాద్‌ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):**ప్రతిఒక్కరూ రోజువారీ జీవితంలో వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం అలవర్చుకోవడంతో పాటు మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని నిజామాబాద్ అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో రుక్మిణి చాంబర్స్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు 2కెవాక్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని, చిన్న వయస్సులోనే హార్ట్ ప్రాబ్లమ్స్ రావడం ఆందోళనకరమైన విషయమన్నారు. ఇలాంటి వాక్‌లు ప్రజల్లో హృదయ ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి చాలా ఉపయుక్తమని తెలిపారు. ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు మెడికవర్ హాస్పిటల్స్‌కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సదానందరెడ్డి మాట్లాడుతూ హార్ట్ ఎటాక్‌లు ఇప్పుడు యువతలో కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. క్రమం తప్పని హెల్త్ చెక్-అప్స్, బరువు నియంత్రణ, జంక్ ఫుడ్ నివారణ, నియమిత వ్యాయామం, ధూమపానం-మద్యపానం దూరం పెట్టడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. చిన్న లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా అవసరమని తెలిపారు. అలాగే కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్‌రావు మాట్లాడుతూ ఆధునిక జీవన శైలి, ఒత్తిడి, రాత్రి నిద్రలేమి, ఫిజికల్ యాక్టివిటీ తగ్గిపోవడం వల్ల యువతలో హృదయ సమస్యలు పెరుగుతున్నాయన్నారు. ప్రతి రోజూ కనీసం 30 నిమిషాల వ్యాయామం చేయడం, పండ్లు, కూరగాయలు తీసుకోవడం, తగినంత నీరు తాగడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్టులు డాక్టర్ జగదీష్ చంద్ర బోస్, డాక్టర్ వారిస్ అలీలు గుండె ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్లు, యాజమాన్యం, సిబ్బంది కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అంతర్జాతీయ గుండె దినోత్సవం

**ప్రముఖ గుండె వైద్య నిపుణునికి సన్మానం**



**ఖమ్మం, సెప్టెంబర్ 29(నినాదం):** అంతర్జాతీయ గుండె దినోత్సవ సందర్భంగా సోమవారం స్తంభాద్రి హాస్పిటల్ లోని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజకు విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణలు కృతజ్ఞతలు తెలియజేసి, తమ సంఘం సభ్యులకు ఉచిత గుండె వైద్య శిబిరాలు నిర్వహిస్తూ 266 మందికి గుండె సంబంధిత రోగాలు రాకుండా కాపాడినందుకు అభినందించి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించినారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ పిఆర్ఓ ఇషాక్ పాషా, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని డాక్టర్ హర్ష తేజను అభినందించినారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష**





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్29(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు. ప్రతి శాఖ ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో పనిచేసి ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని అన్నారు. ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. మోడల్ కోడ్‌ఆఫ్ కండక్ట్‌ను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు.అదేవిధంగా వానాకాలం ధాన్యం కొనుగోలుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని,గతంలో వచ్చిన ఇబ్బందులు పునరావృతం కాకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర అందేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రాప్ బుకింగ్ 50 శాతం మాత్రమే జరిగిందని, వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో సాగు అవుతున్న పంట విస్తీర్ణం వివరాలు సేకరించి అక్టోబర్ 5 లోపు క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** నగరంలోని శ్రద్ధానంద్ కొత్తగంజ్‌లో నిర్వహించిన మహాఅన్నదానం, పూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ దుర్గా దేవీ మహిషా సురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి విజయం పొందిన సందర్భమున 10వరోజు ప్రజలంతా సంతోష ముతో దసరా పండగ జరుపుకోవడం జరుగుతుందన్నారు.దుర్గ దేవి విజయానికి గుర్తుగా ప్రజలంతా దేవి నవరాత్రులను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ ఒక్కో రోజు, ఒక్కో రూపంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రతేకం అన్నారు.హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పేవిదంగా ఇందూర్ నగరంలో దేవి నవరాత్రులు అంగరంగ వైభోవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో బతుకమ్మకు,దసరాకు ప్రత్యేకస్థానం ఉంద న్నారు. అమ్మ ఆశీర్వాదంతో ఇందూర్ జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం భవాని స్వాములకు ఎమ్మెల్యే స్వయంగా అన్నప్రాసదములు వడ్డించారు. కార్యక్రమంలో భవాని స్వాములు, భక్తులు మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మార్కెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కమల్ కిషోర్, సెక్రటరీ జ్ మల్లేష్, సలహాదారులు మాస్టర్ శంకర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు మండల అధ్యక్షులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ నాయకురాలు
# పరుచూరి రాధమ్మ మృతి

**సిపిఐ నేతల నివాళి**



**ఖమ్మం, సెప్టెంబర్ 29(నినాదం):** సిపిఐ సీనియర్ నాయకురాలు పరుచూరి రాధమ్మ (82) మృతిచెందారు. సోమవారం సిపిఐ నేతలు ఆమె మృతదేహానికి ఖమ్మంలోని ఆమె స్వగృహంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాధమ్మకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 1977లో ఇప్పటి రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెంలో పరుచూరి ఆదినారాయణ, పరుచూరి లక్ష్మి నారాయణ అనే సోదరులను రాజకీయ ప్రత్యర్థులు హత మార్చారు. అమరులలో ఒకరైన పరుచూరి -లక్ష్మి నారాయణ సతీమణి పరుచూరి రాధమ్మ దశాబ్ద కాలానికి పైగా హైదరాబాద్లోని సిఆర్ ఫౌండేషన్లో తమ శేష జీవితాన్ని - గడిపారు. కొద్ది రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో ఖమ్మం తీసుకు వచ్చారు రాధమ్మ తన జీవిత కాలం కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి కృషి చేశారు. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పరుచూరి లక్ష్మి నారాయణ సోదరులు పరుచూరి సూర్యనారాయణ, కుమారుడు పరుచూరి రాధా కృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె జానిమియా, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యులు పరుచూరి వెంకటేశ్వరరావు, సిపిఐ రఘునాథ పాలెం మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాస రావు, సొసైటీ ఉపాధ్యక్షులు రావెళ్ల శ్రీనివాసరావు, రావెళ్ల సురేష్, వాసు తదితరులు నివాళులర్పించారు.


## ఎమ్మెల్యే భూపతిరెడ్డికి మాతృ వియోగం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి మాతృ వియోగం కలిగింది. ఎమ్మెల్యే మాతృ మూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందు తున్నారు. కాగా సోమవారం మధ్యాహ్నం మరణించారు. మంగళవారం గూపన్‌పల్లి వైకుంఠ దామంలో అంత్యక్రియ లు నిర్వహించను న్నట్లు తెలిపారు.

# సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్.. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**





**కల్వకుర్తి, సెప్టెంబర్ 29 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు సోమవారం సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా వారిని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆనంతరం శాలువా మెమెంటో తో వారిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు దాన ధర్మాలు చేయడం పుట్టుక తో వచ్చిన గుణం అన్నారు. ప్రతి సంవత్సరం వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు.ఆదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ సతీమణి గీతా రెడ్డి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు వారి కుటుంబ సభ్యుల ద్వారా పంపించడం జరిగింది అని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆనంతరం పెద్ద మంగళహారతి భక్తులకు దాతల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్, కోశాధికారిలు పోల గిరిబాబు, సంబ తరుణ్, పెద్దసంఖ్యలో మహిలలు పాల్గొని అమ్మవారికి వాడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు రాచోటీ శ్రీశైలం, యడ్మ సత్యం, పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు విజయ్ గౌడ్, బాలయ్య, మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, కిషోర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల విందుగా సద్దుల బతుకమ్మ





**గుండాల, సెప్టెంబర్ 29 (నినాదం):** గుండాల మండలంలోని పలు గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మను మహిళలు ఎంతో ఆనందోత్సవాల నడుమ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ వద్ద అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ పండుగను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీకలో భాగంగా మహిళలు రంగురంగుల పూలను అందంగా పేర్చి బతుకమ్మను తయారు చేసారు. మహిళలంతా ఒక చోట చేరి బతుకమ్మలను దగ్గరగా పెట్టి చుట్టు చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడుతారు. బొడ్డెమ్మతో మొదలై ఎంగిలి పువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ ఇలా తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను మహిళలు జరుపుకుని చివరి రోజున పేర్చిన బతుకమ్మలను బావిలో లేదా సమీపంలోని చెరువులో వదిలేస్తారు. బతుకమ్మ పాటలతో మహిళలు తమ కష్ట, సుఖాలను, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలను ఒకరికొకరు గుర్తు చేసుకుంటారు. తెలంగాణా రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చినా గత వెయ్యేళ్ళుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పెద్దలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలి

**ఎంపీడీవో రవీందర్ రెడ్డి**



**దమ్మపేట, సెప్టెంబర్ 29(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు ప్రకారం 29 సోమవారం న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంటుందని స్థానిక మండల అభివృద్ధి అధికారి బీ రవీందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంబంధిత అన్ని రకాల పోస్టింగ్ లపై పూర్తిగా నిషేధం ఉందని, ముఖ్యంగా లౌడ్ స్పీకర్ల వాడకం, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహించొద్దని తెలిపారు. మండల రాజకీయ పార్టీ నాయకులు ఇట్టి నియమాలను తప్పకుండా పాటించాలని ఆయన కోరారు.

# జగన్ పాలనలో అనేక ఆలయాలు ధ్వంసం

**వైఎస్ కుటుంబం హిందూవ్యతిరేక వైఖరి**

**టిటిడిపై షర్మిల వ్యాఖ్యలు దారుణం**

**మండిపడ్డ ఎపి బిజెపి చీఫ్ మాధవ్**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్29(నినాదం):** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. తిరుమల తిరుపతి నిధులతో గుళ్ల నిర్మాణం చేస్తే వీరికేంటి ఇబ్బందని ఆయన ప్రశ్నించారు. నిధులు ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం టీటీడీలో 434 గదులు కూల్చి రూ. 600 వందల కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. దేవాలయాలను కించ పర్చడంలో దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి కుటుంబం మొదటి నుంచి ఇదే వైఖరి వ్యవహరిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. జగన్ పరిపాలన జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు. అదేవిధంగా ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి హిందూ మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడారని పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాలు నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్ఎస్ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై పరిజ్ఞానం లేకుండా, అవివేకంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడైనా దేవాలయాలను సందర్శించారా అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు స్వయంగా భర్తతో కలిసి చేశారని ఆరోపించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి నిధులు ఎలాంటి దుర్వినియోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని మాధవ్ వెల్లడిరచారు. ఏపీలో కూటమి నేతృత్వంలో మంచి పాలన జరుగుతుందని మాధవ్ తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పెట్టుబడులకు మంచి అవకాశంగా అమరావతి ఉందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ పనులు నడుస్తున్నాయని వివరించారు. కొత్తగా కొన్ని పోర్టుల నిర్మాణాలు జరుగు తున్నాయని స్పష్టం చేశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామంటూ.. పోలీసులను, కాంట్రాక్టులను బెదిరించడం మంచిది కాదని హెచ్చరించారు. జగన్ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి వైఖరిని అన్నివర్గాల ప్రజలు ఖండిరచాలని పిలుపునిచ్చారు.

# గన్నవరంలో ఉడాన్ యాత్రీ కేఫే

**-ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు**



**విజయవాడ, సెప్టెంబర్ 29 (నినాదం):** గన్నవరం అంతర్జాతీయ విమ నాశ్రయంలో ఉడాన్ యాత్రీ కెఫేను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఉడాన్ యాత్రీ కెఫేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు కెఫే లో కాఫీని ఆయనే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ప్రయాణికుల అభిప్రాయాలను కేంద్ర మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఇలా కాఫీని అందుకోవడం ఆనందంగా ఉందని ప్రయాణికులు సం తోషం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా అమ్మ పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విమానాశ్రయం ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విమానాశ్రయ అధికారులు, ప్రయాణికుల తో కలిసి ఇంత పెద్ద కార్యక్రమం చేయడం తనకు సంతోషంగా ఉంద న్నారు. 10 ఏళ్ల క్రితం దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం వాటి సంఖ్య 160కి చేరిందని చెప్పారు. ఇన్ని విమానాశ్రయాలు ఉండడం వల్ల.. చిన్న పట్టణాలకు కూడా ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వగలిగామని పేర్కొన్నారు. పట్టణాలకు సైతం ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వడం వల్ల సామాన్యులు సైతం విమానాల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఇక విమానంలో ప్రయాణిస్తున్న సామాన్య ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ సైతం తాము తీసుకున్నామని వివరించారు. విమానాశ్రయాల్లో తినుబండారాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ ఈ సందర్భంగా తమకు ఫిర్యాదులు అందాయన్నారు. వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలిసారి ఉడాన్ యాత్రీ కెఫేను ముంబై విమానాశ్రయంలో ప్రారంభించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనికి ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ యాత్రి కెఫేను గన్నవరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని నాని, విమానాశ్రయ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. గన్నవరం విచ్చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. సోమవారం విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారిని సైతం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు.

# వైసిపి డిజిటల్ బుక్‌లో సొంత నేతలపైనే ఫిర్యాదులు

**-విడుదల రజనిపై ఫిర్యాదు చేసిన నేతలు**



**అమరావతి,సెప్టెంబర్29(నినాదం ):** వైసీపీ కొత్తగా తెచ్చిన 'డిజిటల్ బుక్' యాప్‌లో ఆ పార్టీ నేతలపైనే ఫిర్యాదులు అందుతున్నాయి. మాజీ మంత్రి విడదల రజినిపై తాజాగా ఫిర్యాదు అందింది. విడదల రజినిపై నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఆదివారం ఫిర్యాదు చేశారు. 2022లో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని నవతరం పార్టీ కార్యాలయం, తన ఇంటిపై రజిని దాడి చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మాజీ మంత్రి రజినిపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. సొంత డిజిటల్ బుక్ యాప్‌లో ఫిర్యాదు అందడంపై వైసీపీలో కలకలం రేపింది.'2022లో చిలకలూరిపేటలోని నవతరం పార్టీ కార్యాలయం, నా ఇల్లు, కారుపై మాజీ మంత్రి విడదల రజిని దాడి చేయించారు. మాజీ మంత్రిపై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని వైసీపీ అధ్యక్షుడు జగన్‌కి డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశా. ఈ ఫిర్యాదుపై నాకు న్యాయం చేస్తే జగన్ చెప్పినట్లు వైసీపీ కార్యకర్తలకూ న్యాయం జరుగుతుందనే నమ్మకం కలుగుతుంది' అని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. వైసీపీ డిజిటల్ బుక్ యాప్‌లో మాజీ మంత్రిపై ఫిర్యాదు చేసిన తర్వాత వచ్చిన టికెట్‌ను సుబ్రహ్మణ్యం మీడియాకు చూపించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ ఇటీవల వైసీపీ కార్యకర్తల కోసం 'డిజిటల్ బుక్' వెబ్ సైట్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. తాజాగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో యాప్‌ను లాంచ్ చేశారు. ఈ డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకు శ్రీరామ రక్ష అని జగన్ చెప్పారు. 'రెడ్ బుక్' గురించి మాట్లాడుతున్న వారికి 'డిజిటల్ బుక్' సమాధానం అని పేరొన్నారు. కార్యకర్తలకు అన్యాయం జరిగితే యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చాక అందరికీ న్యాయం చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. అన్యాయం చేసిన వారు ఎక్కడున్నా శిక్ష పడేలా చేస్తామని జగన్ చెప్పుకొచ్చారు. ఇప్పుడు మాజీ మంత్రి పైనే ఫిర్యాదు అందడంతో వైసీపీలో కలకలం రేపింది.

## లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి బెయిల్

**-షరతులతో బెయిల్ ఇచ్చిన ఎసిబి కోర్టు**

**-71 రోజుల తరవాత దక్కిన ఊరట**

**విజయవాడ,సెప్టెంబర్29(నినాదం ):** లిక్కర్ కేసులో అరెస్ట్ అయ్యి.. రాజమండ్రి సెంట్రల్ జ్కెలులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిధున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ ఇచ్చింది. సోమవారం ఈ కేసులో విచారణ చేసిన ఏసీబీ కోర్టు.. షరులతో బెయిల్ మంజూరు చేసింది. వారంలో రెండు రోజులు ఏసీబీ కోర్టుకు హాజరుకావాలనే కండీషన్ కింద బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఏపీ లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన ఎంపీ మిధున్ రెడ్డి.. 71 రోజులు జ్కెలులో ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయటానికి మధ్యంతర బెయిల్ ఇచ్చింది కోర్టు. ఆ తర్వాత ఆయన మళ్లీ జ్కెలుకు వెళ్లారు. లిక్కర్ కేసులో 2025, జూలై 19వ తేదీన విజయవాడలోని సిట్ ఆఫీసుకు విచారణ కోసం వచ్చారు. ఏడు గంటల సుదీర్ఘ విచారణ తర్వాత.. సరైన సమాధాలు చెప్పలేదని.. లిక్కర్ స్కాంలో ఎంపీ మిధున్ రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయంటూ అరెస్ట్ చేశారు అధికారులు. అక్కడి నుంచి కోర్టులో హాజరుపరిచి.. ఆ తర్వాత రిమాండ్ కింద రాజమండ్రి సెంట్రల్ జ్కెలుకు తరలించారు అధికారులు. పలుసార్లు బెయిల్ పిటీషన్ డిస్మస్ అయ్యింది. ఛార్జిషీటు ఇంకా దాఖలు చేయకపోవటంతో ఏసీబీ కోర్టు షరతులతో బెయిల్ ఇచ్చింది. మంగళవారం ఆయన జ్కెలు నుంచి విడుదల అయ్యే అవకాశం ఉంది.

## కృష్ణా నదికి వరదపోటు

**-పలు ప్రాంతాల ప్రజల అప్రమత్తం**



**విజయవాడ,సెప్టెంబర్29 (నినాదం):** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల ధాటికి కృష్ణా నదికి వరద ఉధృతి పెరిగింది. ఇప్పటి వరకు సుమారు 6 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదలటంతో నది పరివాహ ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ తెలిపారు. అయితే అవనిగడ్డ నియోజకవర్గంలో పులిగడ్డ ఆక్విడి÷-టకెను, కే. కొత్తపాలెం వద్ద వరద ప్రవాహాన్ని, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాలాజీ పరిశీలించారు. కాగా, జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే తొట్ల వల్లూరు, నాగాయలంక, మోపిదేవి మండలాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాలాజీ వెల్లడించారు. నది పరివాహక ప్రాంతం లోపల గ్రామాల్లోని ప్రజలనను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

## సరస్వతీ అలంకారంలో కనకదుర్గమ్మ

**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు**

**విజయవాడ,సెప్టెంబర్29(నినాదం):** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగు తున్నాయి. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం కావడంతో శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దుర్గమ్మ వారి దర్శనానికి సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భక్తుల కోసం నిర్మిస్తున్న అన్న ప్రసాద భవనం మరో ఆరు నెలలో పూర్తవుతుందని చెప్పారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువు తీరిన శ్రీదుర్గమ్మ వారికి సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయం బయట సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. రూ.25 కోట్లతో 1500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 27 కోట్లతో 3 నెలల్లో ప్రసాదం తయారీ కేంద్ర పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అలాగే రూ.5.5 కోట్లతో ప్రధాన ఆలయం వద్ద పూజా మండపానికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టామని చంద్రబాబు నాయుడు వివరించారు. సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. చినరాజగోపురం వద్ద స్థానాచార్యులు శివ ప్రసాద్‌శర్మ సీఎంకు పరివేష్టం కట్టారు.

## ట్రూ అప్' పేరిట విద్యుత్ భారం మోపిన జగన్

**-మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి**

**గుంటూరు,సెప్టెంబర్29(నినాదం ):** బాదుడే బాదుడు నినాదంలో 'ట్రూ అప్' పేరిట విద్యుత్ భారాన్ని ప్రజలకు జగన్ పరిచయం చేశారని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. గతంలో విద్యుత్ ఛార్జీల భారం ఇప్పటికీ భరిస్తున్నామని అన్నారు. ఇవన్‌ఈనమరచి జగన్, ఆయన బృందం విమర్శలు చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం 'ట్రూ డౌన్' పేరును పరిచయం చేస్తోందని చెప్పారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన చంద్రబాబు.. వీలైతేనే తగ్గిస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. కానీ, అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే చిత్తశుద్ధితో ఛార్జీలు తగ్గించి చూపించారని చెప్పారు. హ్యాండ్‌ల్యూమ్స్, సెలూన్‌లకు సబ్సిడీ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. స్వలాభం కోసం అధిక మొత్తానికి విద్యుత్ కొనుగోలు చేసిన జగన్ ప్రభుత్వం.. వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిందని మండిపడ్డారు. శాసనమండలిలోనే ట్రూ డౌన్‌పై ప్రకటన చేయాలని భావించామని, అయితే, కాఫీ కోసం వైకాపా సభ్యులు గొడవ చేసి.. ముఖ్యమైన అంశం సభకు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు.

## నల్లధనంలో మోడీ రూపాయి అయినా తెచ్చాడా?

**-మాజీఎంపి చింతామోహన్ ఆగ్రహం**

**అమరావతి,సెప్టెంబర్29(నినాదం ):** ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతా మోహన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 'భారత దేశ వ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సాగుతోంది. 11 ఏళ్లుగా ప్రధానిగా మోడీ కొనసాగుతున్నారు. నల్లధనం బయటకు తీస్తా అన్న మోడీ ఇప్పటికి ఒక్క రూపాయి తీసాడా?. మోడీ చెప్పిన వాగ్దానం అమలులో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరి ఖాతాల్లో 15 లక్షలు వేస్తామన్న మోడీ ఇంతవరకు ఒక్క పైసా కూడా వేయలేదు. ఒక్క ఉద్యోగం అయినా ప్రధాని ఇచ్చాడా?. ఉద్యోగాలు రాక పట్టభద్రులు పారిశుధ్య కార్మికులుగా మారుతున్నారు' అని చింతా మోహన్ ఫైర్ అయ్యారు. '15 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్రానికి ఏమైనా చేశాడా?. తన సొంత నియోజకవర్గానికి కూడా ఏమి చేయలేదు. అభివృద్ధి అభివృద్ధి అంటున్న చంద్రబాబు కనీసం ఇడ్లీ కొట్టు కూడా పెట్టలేదు. సామాజిక న్యాయం అంటూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్య గొడవలు పెట్టారు. దళితులకు న్యాయం అంటున్న నీవు 2 ఏళ్ళు సీఎంగా మాదిగలకు ఇవ్వు. దళితులు, మైనార్టీలు సంతోషంగా లేరు. ఒకప్పుడు పేదల గురించి అసెంబ్లీలో మాట్లాడేవారు కానీ.. ఇప్పుడు పరిస్తితి అలా లేదు. పనికిమాలిన మాటలు మాట్లాడుకునేందుకు అసెంబ్లీని వాడుకుంటున్నారు. రాష్ట్రంలో పేరుకే కూటమి.. కానీ వారిలో వారికే ఐక్యత లేదు. రాష్ట్రంలో 2024లో జరిగిన ఎన్నికలు పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఈవీఎం ట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి. చంద్రబాబుపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఏర్పడింది. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం పూర్తిగా తప్పు. పెండింగ్ లో ఉన్న 15 మెడికల్ కళాశాలల నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అమరావతి కి ఉన్న నిధులు మెడికల్ కళాశాలల నిర్మాణానికి లేవా?' అని చింతా మోహన్ ప్రశ్నించారు.

## తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**తిరుమల,సెప్టెంబర్29 (నినాదం):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమ వారం ఉదయం 8 గంట లకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.


**HINDUJA HOUSING FINANCE**

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

**అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలును హెచ్చరిచడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ జలెం శ్రీనివాస రావు, (రుణగ్రహీత), 2. శ్రీమతి జలెం విజయ కుమారి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: 1-21, జలెం వారిపేట, నాగారం, చర్చి దగ్గర, గ్రామీణ, మామిడికుదురు, ఆంధ్రప్రదేశ్-533247. రుణ ఖాతా నెం. AP/RAJ/AMLP/A000000506. | 18-06-2025 Rs. 6,66,975/- | 26-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: డా. బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు సబ్-రిజిస్ట్రీ, మామిడికుదురు మండలం, నాగారం గ్రామ పంచాయతీ పరిధి, నాగారం గ్రామం, ఆర్.ఎస్.నెం. 26-5 451.82 చదరపు స్థలం, దీనిలో ఐటెమ్ నెం:1 176.4 చదరపు గజాల స్థలం, ఆర్.సి.సి భవనంతో కూడిన డోర్ నెం. 1-21. సరిహద్దులు: తూర్పు: జాలెం అంబేడ్కర్ మరియు ఇతరుల స్థలం - 38'.00" దక్షిణం: జాలెం ప్రకాష్ స్థలం- 42.'00", పశ్చిమం: జాలెం ప్రకాష్ స్థలం - 37'.6", ఉత్తరం: జాలెం నాగవేణి స్థలం మరియు ఐటం నెం. 2 42'.00" ఐటం నెం. 2: 39.33 చదరపు గజాల విస్తీర్ణం పాసేజ్. సరిహద్దులు: తూర్పు: జాలెం అంబేడ్కర్ స్థలం మరియు ఇతరుల స్థలం - 59'000", దక్షిణం: ఐటెమ్ నెం. 1 స్థలం - 6'00", పశ్చిమం: జాలెం నాగవేణి స్థలం- 59'.00', ఉత్తరం: పంచాయతీ సిమెంట్ రోడ్డు - 6'.00". మొత్తం అన్ని అనుభోగ హక్కులతో ఐటెమ్ నెం.1 మరియు 2 కలిపి 215.73 చదరపు విస్తీర్ణంలో ఉన్న స్థలం. | | |
| 2 | 1. శ్రీ శ్రీను మండపతి (రుణగ్రహీత), 2. శ్రీమతి పరలక్ష్మి మండపతి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: దుర్గా ఆలయం దగ్గర, మలికిపురం మండలం, ప్రస్తుత డా॥ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం పూర్వం తూర్పు గోదావరి, ఆం.ప్ర.-5333244. రుణ ఖాతా నెం.లు AP/RAJ/AMLP/A000000390. | 12-06-2025 Rs. 24,08,730/- | 26-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పు గోదావరి జిల్లా, రాజోల్ సబ్-రిజిస్ట్రీ, మలికిపురం మండలం, గూడపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం, గూడపల్లి గ్రామం, జీరోయిట్ డ్రై, ఆర్.ఎస్.నం. 162/2, 291 చదరపు గజాల స్థలంతో సమానమైన 0-06 సెంట్లు, పూర్తి విస్తీర్ణంలో డోర్ నెం. 2-777 కలిగిన ఆర్.సిసి భవనం (ప్లింత్ ఏరియా 815 చదరపు అడుగులు) 2.30 సెంట్లు కలిగిన ఆస్తి. సరిహద్దులు: తూర్పు: మండపాటి సుబ్బారావు భూమి, దక్షిణం: సూరిమేను ఈశ్వరరావు భూమి, పశ్చిమం: మండపతి సత్యనారాయణ భూమి, ఉత్తరం: మండపతి వెంకటేశ్వరరావు భూమి మరియు ఉమ్మడి మార్గం. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 30-09-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**HINDUJA HOUSING FINANCE**

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

**అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలును హెచ్చరిచడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి టి.కవిత భర్త టి.మురగయ్య (రుణగ్రహీత), 2. శ్రీ టి. మురుగయ్య తండ్రి టి.ముత్తయ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: మెదవాడ, ఎస్ ఆర్ పురం, చినతయ్యూరు, మర్రిపల్లె, శ్రీరంగరాజపురం, చిత్తూరు (జిల్లా)-517167. రుణం నెం. AP/CTR/CHTR/A000000197. | 12-05-2025 Rs.3,72,828/- | 26-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): చిత్తూరు జిల్లా, కార్వేటినగరం ఉప-జిల్లా, ఎస్ఆర్ పురం మండలం, చిన్నతయ్యూరు గ్రామపంచాయతీ, యెగువమొదవాడ గ్రామ కంతం, సర్వే నెం: 201-13, 88.88 చదరపు గజాల స్థలం. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పశ్చిమం: ఎ.శాంతి ఇల్లు, ఉత్తరం: పువ్వలమ్మ ఇల్లు, దక్షిణం: కమ్యూనిటీ హాల్. | | |
| 2 | 1. శ్రీ షేక్ కాజా రహంతుల్లా తండ్రి ఎస్.కాసిమ్ సాహెబ్ (రుణగ్రహీత), 2. శ్రీమతి షేక్ బీబీజాన్ భర్త షేక్ కాజా రహంతుల్లా (సహ-రుణగ్రహీత). 3. శ్రీ షేక్ అనిల్ తండ్రి షేక్ కాజా రహంతుల్లా (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: చింతల దేవి, కొండాపురం నెల్లూరు జిల్లా-524239. రుణం నెం. AP/NLR/NLOR/A000000293. | 14-05-2025 Rs.9,72,558/- | 27-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వింజమూరు సబ్-రిజిస్ట్రేషన్, కొండాపురం మండలం, చింతల దేవి గ్రామపంచాయతీ, చింతలదేవి గ్రామం, సర్వే నెం: 644, దానిలో 23 అంకనామాలు లేదా 184 చదరపు గజాల స్థలం. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: షేక్ మీరయ్య ఇల్లు, దక్షిణం: సుంకర మల్లికార్జున ఇల్లు. ఈ సరిహద్దుల్లో 23 అంకనామాలు లేదా 184 చదరపు గజాల స్థలం దానిలో 10 అంకనామాలు లేదా 720 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్ గల ఇల్లు, అసెస్‌మెంట్ నెం: 340, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, లాట్రిన్, బాత్రూమ్, నాలుగు వైపుల కాంపౌండ్ వాల్, హ్యాండ్ పంప్ మొదలైనవి మరియు అన్ని అనుభోగ హక్కులతో సహా. | | |
| 3 | 1. శ్రీమతి పి.ఇంద్ర భర్త పి.క్రాంతి కుమార్ (రుణగ్రహీత), 2. శ్రీ పి.క్రాంతి కుమార్ తండ్రి పి.మురగయ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 2-22, హరిజనవాడ పూతలపట్టు, చిత్తూరు (జిల్లా)-517124. రుణం నెం. AP/NLR/NLOR/A000000723. | 12-05-2025 Rs.10,37,758/- | 25-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): చిత్తూరు జిల్లా, చిత్తూరు గ్రామీణ ఉప జిల్లా, చిత్తూరు, తవణంపల్లి మండలం, పుణ్యసముద్రం గ్రామపంచాయతీ, పుణ్యసముద్రం గ్రామ ఖాతాలు, పుణ్యసముద్రం సర్వే నెం: 39/6, సదరు స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం. సరిహద్దులు: తూర్పు: పావనమ్మ ఇల్లు మరియు స్థలం, పశ్చిమం: మురగేశన్ ఇల్లు, ఉత్తరం: సిసి రోడ్డు దక్షిణం: వినాయకం ఇల్లు తూర్పు-పశ్చిమ మధ్య 22 అడుగులు, లేదా 6.71 మీటర్లు, ఉత్తరం-దక్షిణం 28 అడుగులు, లేదా 8.54 మీటర్లు, 616 చదరపు అడుగులు లేదా 68.44 చదరపు గజాల విస్తీర్ణం, పూర్తిగా మరియు సదరు స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం 577.5 చదరపు అడుగులు. | | |
| 4 | 1. శ్రీమతి బోడి పుష్పలత తండ్రి ఎం.వెంకయ్య (రుణగ్రహీత), 2. శ్రీ బోడి ప్రసాద్ తండ్రి బి. రామనాయుడు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 1-1, అన్నవరం(గ్రా), జలదంకి (మం), నెల్లూరు జిల్లా-524223. రుణం నెం. AP/NLR/NLOR/A000000660. | 15-05-2025 Rs.8,37,578/- | 25-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, కావలి సబ్-రిజిస్టర్ ఆఫీస్, జలదంకి మండలం, అన్నవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, అన్నవరం గ్రామం, సర్వే నెం: 404, అసెస్‌మెంట్ 484 గల ఇంటి స్థలం. సరిహద్దులు: తూర్పు: బోడి చిన్నయ్య ఇల్లు, పశ్చిమం: బోడి వెంకటేశ్వర్లు ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: అలూరి సరస రెడ్డి స్థలం. ఈ సరిహద్దుల్లో 36 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16 అంకనామాలు లేదా 132 చదరపు గజాల స్థలం, దీనిలో 380 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు, స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, లాట్రిన్, బాత్రూమ్, నాలుగు వైపుల కాంపౌండ్ గోడలు, హ్యాండ్ పంప్ మొదలైనవి మరియు దానిలోని అన్ని అనుభోగ హక్కులతో సహా. | | |
| 5 | 1. శ్రీ చింతకుంట పెద్ద కులయప్ప తండ్రి సి.దస్తగిరి (రుణగ్రహీత), 2. శ్రీ చింతకుంట దస్తగిరి తండ్రి సి.నాగన్న (సహ-రుణగ్రహీత). 3. శ్రీ చింతకుంట చిన్నకులయప్ప తండ్రి సి.దస్తగిరి (సహ-రుణగ్రహీత). 4. శ్రీ చింతకుంట దిల్షాద్ బేగం కేరాఫ్ చింతకుంట పెద్ద కులయప్ప (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 15-347, మదీనపురం వేంపల్లె, కడప (జిల్లా)-516329. రుణం నెం. AP/CDP/CUDP/A000000150. | 12-05-2025 Rs.32,96,854/- | 23-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): కడప జిల్లా, వెంపల్లి మండలం, వెంపల్లి పంచాయతీ రోడ్డు, 13వ వార్డు, రామలింగయ్య తోట, శేషప్పతోట ఏరియా వద్ద ఉన్న సర్వే నెం. 498/1లోని 100 చ..గ.ల విస్తీర్ణము కలిగిన నివాస ప్లాట్ నెం. 10 గల ఆస్తి సెక్యూరిటీగా ఆఫర్ చేయబడినది. మొత్తం విస్తీర్ణం: 100 చదరపు గజాలు. సరిహద్దులు: తూర్పు: ఇతరుల దొడ్డి రాస్తా స్థలం, పశ్చిమం: 18 అడుగుల రాస్తా, ఉత్తరం: చరణ్ రెడ్డి స్థలం, దక్షిణం: వై. శివా రెడ్డి సైట్. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 30-09-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**HINDUJA HOUSING FINANCE**

**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై 600015
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**అనుబంధం- IV-A (రూల్ 8 (6)కి సంబంధించిన నిబంధనను చూడండి) ఇ-వేలం సహిత అమ్మకం కొరకు పబ్లిక్ నోటీసు (అనుబంధం - IV-A) (రూల్ 8(6))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు ప్రాంతీయ కార్యాలయం:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎదురుగా. ఎస్‌బిఐ బ్యాంక్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008కు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి **రూ. 54,50,121/-** కి సంబంధించి "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ పంది శ్రీనివాసులు, తండ్రి పంది వీరస్వామి, ....రుణగ్రహీత 2. శ్రీమతి పంది భువనేశ్వరి నివాసం: నవలాకుల గార్డెన్స్, 4వ మైలు, నీలూర్ నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్: 524002 | 15.11.2024 రూ. 46,84,582/- బిడ్డు పెంపుదల మొత్తం రూ. 10,000/- | 19.04.2025 / 26.09.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం రూ. 54,50,121. | రూ.56,54,880/- బయానా (ఇఎండి) రూ. 5,65,488/- | 06.10.2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 19.10.2025న సా.5 గం.ల వరకు ఇ-వేలం తేది /సమయం: 20.10.2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి వివరణ/ సెక్యూర్డ్ ఆస్తి: ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, నెల్లూరు సిటీ, ఫతేఖాన్‌పేట్, సి.ఎ.ఎస్. నెం. 500/3ఎ1, పెండెంవారి స్ట్రీట్, మున్సిపల్ వార్డ్ నం: 23, పాత డోర్ నెం. 531, కొత్త డోర్ నెం. 240, అసెస్‌మెంట్ నం: 1031030931 రూఫ్ ఇంటి స్థలం మొదలైనవి యావత్తు. సరిహద్దులు: తూర్పు: వర్షపు నీటి మార్గానికి సమీపంలో పొలదుగు యశోదమ్మ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: ఉమ్మడి వర్షపు నీటి మార్గానికి సమీపంలో కనుప రెడ్డి వెంకయ్య ఇల్లు, దక్షిణం: కందులూరు కోటేశ్వరమ్మ ఇంటి స్థలం, 14 అంకనాలు లేదా 112 చదరపు గజాల స్థలం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు 658.66 చదరపు అడుగులు, దానిలో మొదటి అంతస్తులో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు 698.41 చదరపు అడుగులు, ఈ ఇంటిలో అమర్చిన తలుపులు, డోర్‌ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం: 077501 & 015497 మొదలైనవి, మరియు వాటికి సంబంధించిన అనుభోగ హక్కులు మరియు అనుబంధాలతో కలిపి. | | | | |

**చెల్లింపు విధానం :-** అన్ని చెల్లింపులు విజయవాడ వద్ద చెల్లించబడేలా **"హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- **HHFLTDAPNLRNLORA260**, డి) **IFSC కోడ్:- HDFC0004989.**

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:** 1. ఆస్తి "ఎక్కడ ఉందో, ఏదైతే ఉంది & రికోర్స్ బేసిస్ లేకుండా" విక్రయించబడుతోంది. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు ...

## ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !



ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సా హాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప లె్లల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికులు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజాయ్ చేశారు. పాకిస్తాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో దాయాది జట్టుపై టీమ్ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోనూ పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్తాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమిండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించింది. చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమిండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించారు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నారు. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్టులు పెట్టారు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్తాన్ తీన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్తాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. సిలెక్టర్లు కూడా రాణించారు. ఆసియా కప్ 2025ను టీమ్ఇండియా కైవసం చేసుకోవడంతో బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్తాన్‌పై 3-0తో గెలిచిన టీమ్ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అద్భుతం. ఈ టోర్నీలో టీమ్ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోలేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కూర్పు విషయంలో విమర్శలు ఎదుర్కొంటూనే ఎంపిక చేసిన సెలెక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారు.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ సక్రమంగా చేసినందుకు కోచ్‌ను, సెలెక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.





# నేతల నిర్లక్ష్యం నీడన ఎన్‌టీపీసీ కార్మికులు

పెద్దపల్లి జిల్లా రామగుండం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్(ఎన్ టీ పి సీ) ప్లాంట్ లో దాదాపుగా 5000 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేయుచున్నారు. చాలి చాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకు వస్తు అనేకమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్లాంట్‌లో పని చేస్తున్నారు. 1985 నుండి ఇప్పుడు వరకు పని చేయుచున్న కార్మికుని వయస్సు దాదాపు 60 కి దగ్గర పడుతున్నాయి. అలాంటి కార్మికులను తీసివేయడానికి ఎన్‌టీపీసీ యజమాన్యం కృతనిశ్చయంతో ఉన్నది. ఎన్నో కష్టాలు ఎదురుకుంటు కార్మికులు ఉత్పత్తిలో భాగస్వామ్యం అవుతూపోరాటాల ద్వారా వాళ్లు హక్కులను సాధించు కున్నారు. ఈరోజు ఎన్‌టీపీసీ ప్లాంటు జాతీయస్థాయిలో వెలుగు అంది న్నూ సాధించుకున్న ఎన్నో జాతీయ అవార్డులు రివార్డులు సాధించుకున్న కాంట్రాక్టు కార్మికుల యొక్క శ్రమే కాకుండ శక్తి, చెమట చుక్కలను ధారా పోస్తున్నారు. చమట చుక్కలు ఖరీదు కట్టే షరాబు లేడని శ్రీ శ్రీ అన్నట్లు ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు కష్ట పడుతున్న పనికి తగ్గట్టుగా జీతాలు లేకపోవడం శోచనీయం.

## చాలిచాలని జీతాలతో, జీవితాలు



పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రాంతం నుండి ఎమ్మెల్యేగా ఎంపీగా గెలిచినా నాయకులు ఈ ప్రాంత కాంట్రాక్టు కార్మికుల ఓట్లతో అత్యధిక మెజార్టీతో గెలిచి తమ రాజకీయ భవిష్యత్తు నిర్మించుకున్నారు. కానీకార్మికుల బతుకుల,భవిష్యత్తు గురించి ఇప్పటి వరకు గెలిచిన ఎమ్మెల్యేలు కాని ఎంపీలు పూర్తి స్థాయిలో పట్టించుకున్న దాఖలాలు లేక పోవడం సిగ్గుపడవల సిన అవసరం ఉంది.తెలంగాణ సాధిం చుకున్న తర్వాత కాంట్రాక్టు కార్మికుల బతుకులు మారుతాయి అని ఆశ పెట్టుకున్న ఎన్‌టీపీసీ కాంట్రాక్టు కార్మికులకు గతంలో ఒకే పార్టీగాటి పక్షులు అయిన టిఆర్ఎస్ పార్టీ నుండి పెద్దపల్లి నుండి గెలిచిన ఎంపీ బాల్క సుమన్, వివేక్ నందు, ఎమ్మెల్యే కోరకంటి చందర్ల హయంలో ఎన్‌టీపీ సీ కాంట్రాక్ట్ కార్మికుల బతుకులు మారుతాయి అని ఆశపడ్డ వాళ్లకు నిరాశ ఎదురైంది ఇపుడున్న ఒకే గూటి పక్షులైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మక్కా న్ సింగ్,ఎంపీ వంశీకృష్ణల పైన C కార్మికుల హక్కుల కోసం ఎన్నో వాగ్దానాలు చేసినారు.ఈనాడుకార్మికులకష్టాలనుమ రిచిపోయినారు. సెంట్రల్ రైల్వే డిపార్ట్మెంట్లో పర్మనెంట్ ఉద్యోగ పదవీవిరమణ రిటైర్మెంట్ అయిన రైల్వే కార్మికులను ఐదు సంవత్సరాల గ్యారెంటీతో లోకో పైలట్లను, అలాగే వ్యాగన్ మెయింటెనెన్స్ టెక్నీషియన్లను తీసుకొని పని చేయించు కుంటున్నారు. ఎన్‌టీపీసీ ప్లాంట్‌లో 35 నుండి 40 సంవత్సరాల వరకు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను 60 సంవ త్సరాల పేరుతో ఎన్‌టీపీ సీయజమాన్య



తొల గించు చున్నది. ఇది అన్యాయమని ఎన్‌టీపి సీకార్మి కులు గొంతెత్తి ప్రశ్నించుతున్న పట్టించుకునే రాజకీయ నేతలు లేక పోవడం కార్మికుల సిగ్గుపడు తున్నారు. ఎన్‌టీపి



సీప్లాంట్‌లో కాంటాక్ట్ కార్మికుల పక్షాన పని చేసే కార్మిక సంఘాలు అటు మేనేజ్మెంట్ కు బాధ కలుగకుండా ఇటు కాంట్రాక్ట్ కార్మికుల వద్ద బదునాం కాకుండ రెండు నాలుగుల దోరణితో పని చెయంచుకుంటున్నరు. మొదటిg నుండి కాంట్రాక్టు కార్మికుల విషయంలో ఐఎన్‌టియుసి నాయకులు బాబర్ సలీం బాష 60 సంవత్సరాల కార్మికులను తొలగించే విషయంలో గతంలో చేసుకున్న అగ్రి మెంట్ విషయంలో కార్మికులకు ధైర్యం చెబుతూ మేనేజ్మెంట్ తో మాట్లాడడం జరుగుతున్నది.2025 సెప్టెంబర్ లో మంచిర్యాల ఆర్ ఎల్ సి వద్ద ఎన్ టీ పి సీ యజమాన్యం, ఐఎన్‌టీసీ నాయకులు అలాగే మేనేజ్మెంట్ ఎన్‌టీపీసీ కాంట్రాక్టులు అందరూ 60 సంవత్సరాల పేరుతో తొలగిస్తున్న కార్మికుల విషయంలో ఎన్‌టీపీసీ యజ మానియాన్ని మీరు మరొకసారి మానవత దృక్ప థంతో ఆలోచించగలరని అంతేకాకుండా సీనియర్ కార్మికులు వెల్లి పోవడం వలన ప్లాంట్లో కొన్ని అనేక ఇబ్బందులు ఎదురవుతయన్నది నగ్న సత్యం. ఏది ఏమైనా కాంట్రాక్టు కార్మికుల విష యంలో అన్ని పార్టీలనేతలతోపాటు పెద్దపల్లి జిల్లా కార్మిక నాయ కులు, స్థానిక యంపి, ఎమ్మెల్యేలు, ముందుకువచ్చిఎన్ టిపిసి యజమాన్యం 60 సంవత్సరాల పేరుతో కార్మికులను తొలగించే విధానాన్ని ఉపసంహరిం చుకోవాలి. గతంలో చేసుకున్న అగ్రి మెంట్ను వెంటనే అమలు పరచాలి. కార్మికులను వేధించే పద్ధతులు మానుకో వాలి.కాంట్రాక్ట్ కార్మికులం దరికీ సబ్సిడీతో కూడిన క్యాంటీన్ వసతులు కల్పించాల్సిన బాధ్యతగా ముందుకు సాగవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనప్పటికీ ఎన్ టి పి సి లో తక్కువ వేతనం కు ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకున్న తక్కువ వేతనం తో పర్మినెంట్ లేకున్న చెమట చుక్కలు ధార పోసిన కార్మికులకు మరో అవకాశం కల్పించే బాధ్యత పెద్దపల్లి నాయకులకు పాలకులకు వాళ్ళ ఓట్ల తో గెలచిన పాలకుల బుజా స్కందాలపై ఉంది.



బాలసాని రాజయ్య
పెద్దపల్లి జిల్లా, 9866102315

# నల్లధనంలో మోడీ రూపాయి అయినా తెచ్చాడా?

### చంద్రబాబు 15 ఏళ్ల పదవిలో ఏం చేశారు: మాజీఎంపి చింతామోహన్ ఆగ్రహం

**అమరావతి,సెప్టెంబర్29(నినాదం):** ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతా మోహన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 'భారత దేశ వ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సాగు తోంది. 11 ఏళ్లుగా ప్రధానిగా మోడీ కొనసా గుతున్నారు. నల్లధనం బయటకు తీస్తా అన్న మోడీ ఇప్పటికి ఒక్కరూపాయి తీసాడా?. మోడీ చెప్పిన వాగ్దానం అమలులో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ప్రతిఒక్కరి ఖాతాల్లో 15 లక్షలు వేస్తామన్న మోడి ఇంతవరకు ఒక్క పైసా కూడా వేయలేదు. ఒక్క ఉద్యోగం అయి నా ప్రధాని ఇచ్చాడా?. ఉద్యోగాలు రాక పట్టబ ద్రులు పారిశుధ్య కార్మికులుగా మారుతున్నారు' అని చింతా మోహన్ ఫైర్ అయ్యారు. '15 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్రానికి ఏమైనా చేశాడా?. తన సొంత నియోజక వర్గానికి కూడా ఏమి చేయలేదు. అభివృద్ధి



అభివృద్ధి అంటున్న చంద్రబాబు కనీసం ఇడ్లీ కొట్టు కూడా పెట్టలేదు. సామాజిక న్యాయం అంటూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. చంద్రబాబు స్వార్థరాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్యగొడవలు పెట్టారు. దళితులకు న్యాయం అంటున్న నీవు 2 ఏళ్ళు సీఎంగా మాదిగలకు ఇవ్వు. దళితులు, మైనా ర్టీలు సంతోషంగా లేరు. ఒకప్పుడు పేదల గురించి అసెంబ్లీలో మాట్లాడేవారు కానీ.. ఇప్పుడు పరిస్తితి అలాలేదు. పనికిమాలిన మాటలు మాట్లాడుకునేందుకు అసెంబ్లీని వాడుకుంటున్నారు.రాష్ట్రంలో పేరుకే కూటమి.. కానీ వారిలో వారికే ఐక్యత లేదు. రాష్ట్రంలో 2024లో జరిగిన ఎన్నికలు పలు అనుమా నాలకు దారి తీస్తుంది. ఈవీఎం ట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి. చంద్ర బాబుపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఏర్పడింది.మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం పూర్తిగా తప్పు. పెండింగ్‌లో ఉన్న 15 మెడికల్ కళాశాలల నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అమరావతికి ఉన్న నిధులు మెడికల్ కళాశాలల నిర్మాణానికి లేవా?' అని చింతా మోహన్ ప్రశ్నించారు.

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు



**తిరుమల,సెప్టెంబర్29(నినాదం):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలా ధీశుడుశ్రీకోదండరాముని అవతారంలో ధను స్సు, బాణం ధరించి తన భక్తుడైన హను మం తునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తి స్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహార తులు సమర్పించి స్వామివారిని దర్శించుకు న్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీ కరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రి వాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది.

సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తు లను కటాక్షిస్తారు. రాత్రి 7గంటలకు గజవా హనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ,



సరవస్వతీ దేవిగా

# కనకదుర్గమ్మ

### ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు



**విజయవాడ,సెప్టెంబర్29(నినాదం):** ఇంద్రకీలాద్రిపై 2025 దసరా ఉత్సవాలు వైబ వంగా కొనసాగుతు న్నాయి. 'మూలా నక్షత్రం' కావ డంతో సోమవారం సరస్వతీ దేవి అలంకారంలో దుర్గ మ్మ భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సంద ర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివ చ్చారు. అమ్మవారి దర్శనానికి అర్ధ రాత్రి నుంచే భక్తు లను అనుమతించారు. దీంతో క్యూలైన్లన్నీ నిండిపో యాయి. అమ్మవారి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. వినాయక గుడి నుంచి సుమారు 3 కిమీ మేర భక్తులు బారులు తీరారు. ఉదయం 9:30 గంటలకు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారని బెజవాడ ఆలయ అధికారులు తెలిపారు. ఈరోజు 3 లక్షల పైచిలుకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూల నక్షత్రం సందర్భగా వీఐపీ, వీవీఐపీ దర్శనాలను రద్దు చేశారు. అన్ని క్యూ లైన్‌లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు చేశారు. తిరుపతి తరహాలో భక్తులకు హోల్డింగ్ పాయింట్స్, పదికి పైగా కంపట్మెంట్స్ ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు వాటర్ బొట్టిల్స్, బిస్కెట్ పాకెట్స్, పాలు, మజ్జిగ పాకెట్స్ పంపిణి చేస్తున్నారు. సరస్వతిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న జగన్మాత దుర్గమ్మను కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4:30 నిముషాలకు సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.



# సద్దుల బతుకమ్మ వేడుకలు

### పల్లెలతో సహా పట్టణాల్లో ఆనందోత్సాహం

**హైదరాబాద్,సెప్టెంబర్29(నినాదం):** సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవా లన్న సందిగ్దత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్గంగా కొన్నిచోట్ల బుధవారం జరుపు కోవాలని నిర్ణయించారు. ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజుసద్దుల బతుకమ్మ నిర్వహించడం గమ నార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేక మైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరువాడా వారంరోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడపడుచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు. గతంలో సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేవి. హైదరాబాద్‌లో ప్రత్యే కంగా బతుకమ్మను నిర్వహించేవారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయకతకు బతు కమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాడ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుక మ్మను వేడుకగా జరుపుకుంటారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ



రోజుదే.ఇలా 9రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచు కుంటారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతు కమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపుతారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపు తామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకో వడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదా యాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు,



కుటుంబాల అనుబం ధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్త్వా లకు సంకేతాలుగా భావించాలి. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెద జల్లుతుంది. అందుకే మన జీవన విధానం, సామా జిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగించారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహించడం సద్దుల బతుకమ్మ ప్రత్యేకత.

## ప్రేమ వ్యవహారంలో దారుణం

అయితే కలత చెందిన సతీష్, ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఆ యువతి ఫొటో పెట్టి, తాను ప్రేమిస్తున్నానని ప్రకటిస్తూ, ఆమెను ఎవరూ పెళ్లి చేసుకోరాదని సందేశం పోస్ట్ చేశాడు. దీంతో ఆగ్రహానికి గురైన యువతి బంధువులు, శనివారం రాత్రి సతీష్ ఇంటి దగ్గరికి వెళ్లి కర్రలతో దాడి చేశారు. తీవ్ర గాయాల కారణంగా సతీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. జగిత్యాల గ్రామీణ పోలీసు ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు నిందితులు నథారి వినంజీ, శాంత వినంజీ, జలాల్‌పై హత్య కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించగా, నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## విజయ్ పార్టీ నాయకులపై కేసు నమోదు

ఈ తొక్కిసలాటలో మృతుల సంఖ్య సోమవారానికి 41కి చేరింది. 80 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. మృతి చెందిన వారిలో ఒక్క కరూర్ జిల్లాకు చెందినవారే 32 మంది ఉన్నారు. జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఆదివారం ఘటనాస్థలిని పరిశీలించి, దుర్ఘటనకు సంబంధించి ఆరా తీశారు. సోమవారం క్షతగాత్రులను విచారిస్తున్నారు. మృతులకు నివాళిగా నిన్న (ఆదివారం) కరూర్ జిల్లాలో 15వేల దుకాణాలకు పైగా వ్యాపారులు మూసివేశారు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్, పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మతియళగన్, నిర్మల్‌కుమార్ సహా నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఒక దశలో విజయ్‌ను అరెస్టు చేయవచ్చనే ఊహాగానాలు కూడా వినిపించాయి.

## నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని.. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని అత్యవసర చికిత్స కోసం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడిరచారు. ఇక మృతదేహాలను సైతం స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో వీరంతా దేవరకొండ మండలం ముదిగొండ అవాసం మటిక తండా వాసులుగా పోలీసులు గుర్తించారు. మృతులు.. రాత్లావత్ భాస్కర్ (29), రాత్లావత్ వినోద్ (29), సఫవత్ రవి (29) గా గుర్తించినట్లు పోలీసుల తెలిపారు.

### అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు
## మండలాల వారీగా కమిటీలు

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ....ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. "ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి" అని అన్నారు. గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు" అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

## గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

## ఆస్తులను అమ్మేందుకు అనుమతి ఇవ్వాలి



**న్యూఢిల్లీ, నినాదం:**

సహారా గ్రూప్ కంపెనీల కంపెనీ పాలసీ మేకర్స్ ఈ గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మహారాష్ట్రలోని అంబీ వ్యాలీ, లక్నోలోని షహారా సిటీతో సహా వివిధ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించడానికి అనుమతి కోరుతూ సహారా ఇండియా కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 14న విచారణ జరిగే అవకాశం ఉన్నది. న్యాయవాది గౌతమ్ అవస్థి దాఖలు ఈ పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 6 నాటి టర్మ్ షీట్‌లో పేర్కొన్న నిబంధనలు, షరతులపై గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది సహారా గ్రూప్. పెండిరగ్‌లో ఉన్న సహారా గ్రూప్ కేసుల్లో దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తులో కోర్టు ఎప్పటికప్పుడు జారీ చేసిన వివిధ ఆదేశాలకు అనుగుణంగా.. అనుమతి పొందిన తర్వాత ఎస్ఐసీసీఎల్, సహారా గ్రూప్ కొన్ని చరాస్తులు, స్థిరాస్తుల అమ్మకాలను చాలా కష్టంతో చేయగలిగాయని తెలిపింది. ఈ నిధులను సెబీ–సహారా రీఫండ్ ఖాతాలో జమ చేశారు. మొత్తం రూ.24,030 కోట్ల ప్రిన్సిపల్ మొత్తంలో సహారా గ్రూప్ తన చరాస్తులు, స్థిర ఆస్తుల అమ్మకం, లిక్విడేషన్ ద్వారా సుమారు రూ.16వేల కోట్లు సేకరించి, సెబీ–సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసింది అని తెలిపింది.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా



**మొదటిపేజీ తరువాయి**

12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు.

**ఎన్నికల షెడ్యూల్**

తెలంగాణలో గ్రామీణ జిల్లాలు – 31, మండలాలు – 565, జడ్పీటీసీ స్థానాలు – 565, ఎంపీటీసీ స్థానాలు – 5749, ఎంపీటీసీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు – 31,300, జడ్పీటీసీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు – 15,302, మొత్తం గ్రామపంచాయతీలు – 12,733, మొత్తం వార్డుల సంఖ్య – 1,12,288, మొత్తం పోలింగ్ స్టేషన్ల సంఖ్య – 1,12,474, గ్రామపంచాయతీల కోసం పోలింగ్ స్టేషన్ల సంఖ్య – 15,522, తెలంగాణలో మొత్తం ఓటర్ల సంఖ్య – ఒక కోటి 67 లక్షల 3168, పురుష ఓటర్లు – 81, 65,894, మహిళా ఓటర్లు – 85,36,770, మూడు విడతల్లో మపంచాయతీ వార్డు ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 1998 గ్రామ పంచాయతీలు ఉండగా.. 17 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండో విడతలో 5414 గ్రామపంచాయతీలు ఉండగా.. 47,890 వార్డులకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. మూడో విడతలో 5521 గ్రామపంచాయతీలు ఉండగా.. 47,788 వార్డులకు, రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 2963, రెండో విడతలో 2786 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. మొదటి విడతలో 292, రెండో విడతలో 273 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

# రెండు పార్టీలను ఆగం చేసిన ఎమ్మెల్యే..!

**మొదటిపేజీ తరువాయి**

ప్రచారం చేసుకుంటున్న సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న తర్వాత నూకపల్లి ఇందిరమ్మ హౌసింగ్ కాలనీలో నిర్మాణం పూర్తయిన ఇళ్ళు నేలమట్టం కావడంతో కాంగ్రెస్ పార్టీకి తీరని అవమానాన్ని జోడించారని వారంటున్నారు. టిఆర్ఎస్ పార్టీ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులను అనర్హులుగా ప్రకటించి దూరం పెట్టారని, దీనికి జిల్లా కలెక్టర్ వంతపడడం విడ్డూరంగా ఉందని వారు వా పోతున్నారు . చింతకుంట చెరువు అక్రమాలను ప్రోత్సహిస్తూ, అధికారుల విధులకు అడ్డుపడుతున్నారనే విమర్శలున్నాయి. ప్రభుత్వం నుంచి తీసుకొచ్చిన 70 కోట్ల నిధులలో నాసిరకం పనులు జరిగాయని, కాంట్రాక్టు పనులన్నీ ప్యాకేజీ కింద తన బంధువులకు అంటగట్టి స్థానిక కాంట్రాక్టర్ల పొట్ట కొట్టారనే విమర్శలు ఉన్నాయి. జిల్లా అధికార యంత్రాంగాన్ని అడ్మినిస్ట్రేషన్ను పూర్తిగా నాశనం చేశారని అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. రెండు పార్టీల సంబంధించిన క్యాడర్ ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ డైలమాలో పడేశారని ఆ పార్టీల నాయకులు అంటున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తోపాటు క్యాడర్ కూడా అవస్థలు పడుతుంది. ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉండడంతో అనేక అవసరాల కోసం బిఆర్ స్, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ క్యాడర్ ను పార్టీ అధిష్టానం తప్పుపడుతుంది. ఈ క్రమంలో తలెత్తిన వివాదమే ఓ మాజీ ఎంపీపీ సస్పెండ్ కు దారితీసింది. అవసరంఉన్నప్పుడు పనుల కోసం ఎమ్మెల్యే ని సంప్రదిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను అనుమానించిన సంఘటనలున్నాయి. ఇదే క్రమంలో మాజీ ఎంపీపీ పాలెపు రాజు తనకు రావలసిన పెండింగ్ బిల్లుల కోసం పార్టీ మారిన సంజయ్ కుమార్ తో గత కొద్ది కాలంగా తిరుగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర తమకు పరపతి ఉందని కోటికి పైగా కాంట్రాక్టు బిల్లులు ఇప్పిస్తానని మాజీ ఎంపీపీ పాలెపు రాజుకు ఎమ్మెల్యే నచ్చజెప్పడంతో కేవలం బిల్లుల ఆశతో పాలెపురాజు ఎమ్మెల్యే చుట్టూ తిరుగుతున్నట్లు రాజు చెప్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యే తో నీకేం పని అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేశారు. మాజీ ఎంపీపీ పాలెం రాజు కేటీఆర్ కు అత్యంత సన్నితుడు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేసిన తర్వాత ఫ్లెక్సీ కవిత ఫోటోలు తొలగించిన మొదటి బిఆర్ఎస్ నాయకులు పాలెపురాజు సాహసం . పాలెపు రాజు ఒక అడుగు ముందుకేసి బిఆర్ఎస్ ఫ్లెక్సీ ల నుంచి కవిత ఫోటోలు తొలగించి బిఆర్ఎస్ పార్టీ పట్ల ఆయనకున్న భక్తి భావాన్ని చాటుకున్నారు. కాంట్రాక్టు బిల్లుల కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే వెంట తిరిగితే పార్టీ అధ్యక్షులు సస్పెండ్ చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు . మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన విద్యాసాగర్ రావు విచక్షణ కూలిపోయి కొందరు తప్పుడు సలహాలు విని తనను పార్టీ నుండి సస్పెండ్ చేశారని పాలెం రాజు ఆవేదన వ్యక్తం చేశారు .తనకు న్యాయం కోసం కేటీఆర్ ను కలిసి విషయం క్లుప్తంగా విన్నవించనున్నట్టు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ అడుగుతారని భయంతో నన్ను సస్పెండ్ చేశారని రాజు మీడియా ముఖంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పై విమర్శలు చేశారు. కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తన సొంత ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు పక్కనే ఉన్న బస్టాండ్ ను ఆశ్రయిస్తున్నారు.గత ఏడు సంవత్సరాలుగా ఈ కళాశాల విద్యార్థుల దుస్థితి మార్చడానికి ప్రయత్నం చేయలేదని, ఇలాంటి నాయకడు పార్టీ అధ్యక్షులు గా ఉన్నాడని, సస్పెండు చేసే ముందు తమకు తాము ఒకసారి సరి చూసుకోవాలని అధికార పార్టీ నాయకులు సెటైర్లు వేస్తున్నారు.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారినప్పటి నుంచి మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ పెద్దలకు చెప్పని పితూర్లంటూ లేవని, కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులకు అడ్డదారిలో వచ్చిన ఇతర పార్టీలకు చెందిన లీడర్లు పార్టీలో ముఖ్య భూమిక పోషిస్తుండడం మూలంగా రెండు సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలను ప్రేక్షకులుగా చూడాల్సి వస్తుందని కాంగ్రెస్ సీనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వ్యక్తిగత స్వలాభం కోసం ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని బస్టు పట్టిస్తే చూస్తూ ఊరుకుండలేమని సీనియర్ కాంగ్రెస్ నాయకులుచెబుతున్నారు.

# మాజీ ప్రధానిపై ప్రయాణ ఆంక్షలు

**నేపాల్ ప్రభుత్వం కీలక ఆదేశాలు**

మరో ఇద్దరు సీనియర్ అధికారులపై కూడా ప్రయాణ నిషేధం విధించినట్లు అంతర్గత మంత్రి సోమవారం తెలిపారు. హింసాత్మక ఘటనలపై తాత్కాలిక ప్రధాని సుశీల్ కర్కి నియమించిన విచారణ కమిషన్ ఆదివారం ఈ పరిమితులను సిఫారసు చేసింది. అయితే నిషేధం ఇప్పటికే అమలులో ఉందని సోమవారం హోంమంత్రి ఓప్రకాష్ ఆర్యల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఐదుగురు వ్యక్తులు నేపాల్ వీడాలంటే వారు అనుమతి తీసుకోవాలని, ఏ సమయంలోనైనా విచారణకు హాజరు కావాల్సిందేనని కమిషన్ సభ్యుడు బిగ్యన్ రాజ్ శర్మ తెలిపారు. ఆటోమొబైల్, హోటల్ మరియు రిటైల్ ఇండస్ట్రీస్ సహా ప్రైవేట్ రంగానికి 600 మిలియన్ డాలర్ల నష్టం ఏర్పడినట్లు నేపాల్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్ఎన్‌సిసిఐ) తెలిపింది. సోషల్‌మీడియా ఖాతాలపై విధించిన నిషేధం, ఆర్థిక సంక్షోభం, అవినీతికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 8న జెన్‌జెడ్ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో రెండు రోజుల్లో సుమారు 73మంది మరణించారు. పార్లమెంట్, ప్రభుత్వ భవనాలు దగ్ధమయ్యాయి. దీంతో నేపాల్ ప్రధాని కె.పి. శర్మఓలి రాజీనామా చేశారు.

# ఓటర్ల ప్రత్యేక సవరణను వ్యతిరేకించిన కేరళ అసెంబ్లీ

తిరువనంతపురం :

ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణను వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా తీర్మానంలో సవరణల కోసం ఎమ్మెల్యే షంసుద్దీన్ చేసిన రెండు ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. మిగతా సవరణల ప్రతిపాదనలను స్పీకర్ తోసిపుచ్చారు. ఎన్నికల జాబితాలో 'ప్రత్యేక అత్యవసర సవరణ' అనేది దేశంలో 'నేషనల్ పాపులర్ రిజిస్టర్' అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొన్నారు. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.

# రాష్ట్రంలో ఫుల్‌గా రియల్‌ఎస్టేట్ దందా

రాష్ట్రాన్ని దోచుకుంటున్న రేవంత్

తెలంగాణ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్, నినాదం:**

సీఎం రేవంత్‌రెడ్డికి రియల్‌ఎస్టేట్ దందా తప్పిదే ఇంకేం తెలియదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దందా ఫుల్‌గా నడుస్తున్నదని ఆరోపించారు. ఓ పథకం ప్రకారం ఎల్ అండ్ టీ సంస్థపై ఒత్తిడి తెచ్చి హైదరాబాద్ మెట్రో నుంచి తప్పించారని, తద్వారా రూ.వెయ్యి కోట్లు లాభం పొందాడన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రోకు ఉన్న రూ.35వేల కోట్ల ఆస్తులను ఆదాని, మెగాకి కట్టబెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ ప్రజలను మోసం చేసి తెలంగాణ ప్రజలపై రుద్దాలని చూస్తున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంటేనే ప్రకలకు ఒక జోక్ అయిందని ఎద్దేవా చేశారు. పెరుగుతున్న జనాభాకు ఇంకో 50 ఏండ్లకు సరిపోయే పద్ధతుల్లో మెట్రోను మూడు ఫేజ్‌ల్లో విస్తరించాలని కేసీఆర్ ఆనాడు చెప్పారని గుర్తుచేశారు. దీనికి క్యాబినెట్ సమావేశంలో చర్చ చేసి, మంత్రుల అభిప్రాయాలను తీసుకొని అవసరమున్న చోట మెట్రో విస్తరణ చేయడానికి ప్రణాళికలు చేశారని తెలిపారు. మూడు ఫేజ్‌ల్లో హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలకు అనువుగా ఉండేవిధంగా, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కలుపుతూ మెట్రోను కట్టాలని కేసీఆర్ ప్రణాళికలు చేశారన్నారు. ముఖ్యమంత్రి ఒక మాట మాట్లాడితే, మంత్రులు, ఎమ్మెల్యేలు మరో మాట మాట్లాడుతున్నారు. ఫ్యూచర్ లేని సిటీ ఫ్యూచర్ సిటీ అన్నారు. జనమే లేని చోట, ఇండ్లు లేని చోట, జనావాసాలు లేని చోట ఫోర్త్ సిటీకి రోడ్లు వేస్తా, మెట్రో తీసుకోపోతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి అని ప్రజలు నమ్మడం లేదని, ఈ ప్రభుత్వంపై విశ్వాసం లేదన్నారు.వీళ్ళు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? సర్కస్ నడుపుతున్నారా?. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మైక్ ముందు ట్రిపుల్ ఆర్ రోడ్డు వెంటనే పూర్తి చేస్తామని అంటాడు.. బాధితులు వెళ్తే అది ఇప్పట్లో అవ్వదు వెళ్లిపోండి అని అంటాడు. సినిమాలకు ముందు రోజు టికెట్ రేట్లు పెంచితే, తనకు తెలియకుండా పెంచారు అని అంటాడని విమర్శించారు. మరో మంత్రి జూపల్లి కృష్ణారావు లిక్కర్ బ్రాండ్లను తనకు తెలియకుండా మార్చారని, నోటిఫికేషన్లు ఇచ్చారని అంటాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుద్యోగులకు ఇస్తామన్న ఉద్యోగాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసింది అంటాడు.. మళ్ళీ పొద్దుగాల రేవంత్ రెడ్డికి, నాకు మధ్య గ్యాప్ ఏమి లేదని అంటాడని ఎద్దేవా చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ ప్రభుత్వంలో కమిషన్ల దందా నడుస్తుంది.. పొల్యూషన్ చేస్తున్న కంపెనీలను తగలబెడుతా అని అంటాడు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నా నియోజకవర్గంలో వరదలు వచ్చాయి, మా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకుకు లేఖ రాశాడు. ప్రపంచ బ్యాంకు కేంద్రం అనుమతి లేకుంటే రాష్ట్ర ప్రభుత్వానికే అప్పు ఇవ్వదు, ఆయన తన నియోజకవర్గానికి అప్పు ఇవ్వాలని లేఖ రాశాడు. చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసలు రిజర్వేషన్లే సరిగ్గా చేయలేదని చీఫ్ సెక్రటరీకి లేఖ రాశాడు. అసలు ఈ ప్రభుత్వంలో ఏం నడుస్తుందని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

**మొదటిపేజీ తరువాయి**

ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించలేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు.

**రేవంత్ భరతంపట్టే బ్రహ్మాస్త్రం బాకీకార్డు : కేటీఆర్**

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభయ హస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు.



## సద్దుల బతుకమ్మను మోస్తున్న చిన్నారి సాధ్యతారెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా ప్రకృతిలో లభ్యమైన రంగురంగుల పూలతో పేర్చిన సద్దుల బతుకమ్మను తలపై పెట్టుకొని మోసుకెళ్తున్న చిన్నారి సాధ్యతా రెడ్డి.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మెతుకు ఆనంద్



**వికారాబాద్, సెప్టెంబర్ 29(నినాదం):** బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సోమవారం జిల్లా పరిధిలోని బంట్వారం మండలం మాల సోమారం, తొర్మామిడి, బంట్వారం, గ్రా మాల్లో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించి పంటలను పరిశీలించారు. గ్రామాల్లో తిరుగుతూ భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు, రోడ్లు, కల్వర్టులు, శిథిలావస్థకు చేరుకున్న ఇల్లు, దెబ్బతిన్న మిషన్ భగీరథ పైపులు, విద్యుత్ స్తంభాలు మరియు ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించారు. రైతులతో మాట్లాడి జరిగిన పంట నష్టాన్ని తెలుసుకున్నారు. నష్టపోయిన ప్రతి రైతన్నకు పంట నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ముంపు ప్రాంతాల్లో రోడ్లు, నీటి సరఫరా మరియు విద్యుత్ వ్యవస్థలు పునరుద్ధరించాలని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఇళ్ళ మధ్య చేరిన వర్షపు నీరు వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి, బిజెపి నేత భరత్ సింహారెడ్డి





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్, సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండప నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నార్లకాంటి ప్రతాప్,సందీప్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,నాగ శ్రీనివాస్ రెడ్డి,కూన మహేష్ గౌడ్,శ్రవణ్,శివ, హేమంత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అమ్మవారికి ప్రత్యేకపూజలు



**అల్వాల్, సెప్టెంబర్ 29 (నినాదం):** ఉమా చంద్రమౌళీశ్వర ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రులలో భాగంగా మూల నక్షత్రంలో శ్రీ సరస్వతిఅవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం మహా సరస్వతి దేవి విద్యాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు అధిక సంఖ్యలో కుంకుమార్చన లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శశి, శ్రీధర్ పంతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు తోడుగా, తోబుట్టువుగా ఉంటా..

### మంత్రి సీతక్క
### జర్నలిస్టులకు ఇండ్లు, హెల్త్‌కార్డులు
### జర్నలిస్టుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా...



**అల్వాల్, సెప్టెంబర్ 29(నినాదం):** జర్నలిస్టుకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ఇండ్లతో పాటు వారి కి ఆరోగ్య భరోసాను కల్పిస్తామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు సైతం ఇండ్లు ఆరోగ్య భద్రత కల్పించే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆమె అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్ట్ కుటుంబాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క సమాచార ప్రసార శాఖ కమిషనర్ ప్రియాంక హాజరైనారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్ట్ కుటుంబాలకు ఆర్థిక సహాయం తోపాటు వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఇండ్లపట్టాల అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ప్రధానమైనదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జర్నలిస్టులకు, జర్నలిస్ట్ కుటుంబాలకు ఆర్థిక భరోసాతోపాటు ఇండ్ల పట్టాల పంపిణీకి చేయూత అందిస్తామన్నారు. జర్నలిజంలో నిరాధారమైన తప్పుడు సంకేతాలను అందించే వార్తలను ప్రచురించవద్దని, ఈ అంశంతో సంబంధం ఉన్న అన్ని వర్గాలు ఇబ్బందులకు గురవుతాయని తెలియజేశారు. జర్నలిస్టులకు ఉపయోగపడే విధంగా, మరింత మెరుగైన సేవలు అందజేస్తామని పేర్కొన్నారు. అంతకుముందు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు, వివిధ కారణాలతో వివిధ కారణాలతో పనిచేయలేకుండా మంచం పట్టిన జర్నలిస్టులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సంవత్సరంలో నాలుగు సార్లు క్రమం తప్పకుండా ఆర్థిక సహాయం అందజేసే విధంగా మీడియా అకాడమీ పనిచేస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమంతో పాటు, Boxing వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నిరంతరం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. త్వరలోనే జర్నలిస్టులకు మీడియా అకాడమీలో కంప్యూటర్ శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా 17 మంది చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు, 8 మంది వివిధ కారణాలతో అనారోగ్యం బారిన పడ్డ జర్నలిస్టులకు రూ. 1 లక్ష చొప్పున చెక్కు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మీడియా అకాడమీ చైర్మన్ కు కృతజ్ఞతలు.చనిపోయిన జర్నలిస్టులకు కేవలం 3 నెలల్లోనే ఆర్థిక సహాయం అందచేయడంపై తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జర్నలిస్టుల తరఫున టి యు డబ్ల్యు జె – ఐ జేయు జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్ రామ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లా ఉప్పల్ కు చెందిన జర్నలిస్టు సురేష్ కుటుంబానికి చెక్కును అందజేసే కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టియుడబ్ల్యూజే కార్యదర్శి వెంకట్రాంరెడ్డి తో పాటు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎ వీ శ్రీధర్, నియోజకవర్గ అధ్యక్షుడు మహేందర్, నరోత్తం రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మేడ్చల్ జిల్లాలో ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టు సమస్యలపై త్వరలోనే సీఎంతో జరగనున్న సమావేశంలో చర్చించి పరిష్కరిస్తానని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి తెలిపారు.

## జిల్లాలో స్థానిక ఎన్నికల సమరానికి సమాయత్తం



**వికారాబాద్, సెప్టెంబర్ 29(నినాదం ):** స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు కావడం, సోమవారం ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో దసారా అడవిడిలో ఉన్న వారు ఒక్క సారిగా స్థానిక ఎన్నికల పై దృష్టి సారించారు. జిల్లాలో రాజకీయం వేడి అలుముకుంది. ప్రతి నోట ఎన్నికల మాట వినిపిస్తోంది. చాల కాలంగా నిరీక్షకీస్తున్న సమయం రావడంతో ఆశవాహుల్లో గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. ఏలాంటి ఎత్తులు వేయాలి ఓటరు దేవుళ్ళను ఏవిధంగా ప్రసన్నం చేసుకోవాలి పలుకుబడి ఉన్న బడా నాయకుల ఆశీర్వచనాలు ఏవిధంగా అందుకోవాలి అనే సమాలోచనలో ఆశవాహులు నిమగ్నమైయ్యారు. ఒక ప్రక్క దసరా పండగ ఆడావిడి మరోప్రక్క ఎన్నికల ఆడావిడితో గ్రామాల్లో గత రెండు మూడు రోజులుగా ప్రత్యేక పరిస్థితులు కనిపిస్తున్నాయి. రిజర్వేన్లు కొందరిని నిరాశ పరచగా కొందరిని ఉక్కిరి బిక్కిరి చేశాయి. అవకాశం కోసం ఎదురు చూసిన వారికి రిజర్వేషన్ అనుకూలంగా రాకపోవడంతో ఉత్సాహం నీరుగారింది. కొందరకి కలిసివచ్చింది. దీంతో గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి మొదలైయింది. ఆయా రాజకీయ పార్టీలు క్రియాశీల సభ్యులతో అత్యవసర సమావేశలు నిర్వహిస్తున్నారు. గెలుపు గుర్రాల ను గుర్తించే పనిలో మునిగారు. ముఖ్యంగా ఎంపీపీ పదవికి అర్హత ఉన్న ఎంపీటీసి స్థానాలపై ఆచితూచి అభ్యర్థులను గుర్తించే విషయంలో తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎంపీపీ పీఠం మండలంలో ప్రధానమైనది కావడంతో అన్ని విధాలుగు అర్హత ఉన్న అభ్యర్థులను ఆయా పార్టీలు అన్వేషిస్తున్నారు. జిల్లాలో. మొత్తం 20 జడ్పిటీసి,227 ఎం పీటీసి, 594, సర్పంచ్, 5,058 వార్డులు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 6,99,895, పురుషులు 3,44,963, మహిళలు 3,54,912, ఇతరులు 19 ఓట్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అదృష్టాన్ని పరీక్షించుకునే సమయం ఆసన్నమైయింది. అప్పటి వరకు వేచి చూడాల్సిందే.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : బిజేపీ



**వికారాబాద్, సెప్టెంబర్ 29(నినాదం):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజేపీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం లోని ఆయా గ్రామాల్లో నష్టపోయిన పంటలను నాయకుల బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ పంట కాలంలో రైతులను యూరియా కొరత వెంటాడిందని అదే విధంగా విధికూడా రైతుపై పగబట్టి కుండపోతగా వర్షం కురియడంతో పంటలు నష్టపోయారని అన్నారు. ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించిన పాపాన పోలేదని వారు విచారం వ్యక్తం చేశారు. రైతులు కన్నీరు పడుతూ ఆవేదనకు గురై విలవిలాడుతున్నారని వారన్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని లేనిపక్షంలో అన్నధాతలు హరిగోస పడతారని అన్నారు. ఇదిలా ఉండగా మండలంలో వరద తాకిడికి ధ్వంసమైన కల్వర్టును, పాడైన రోడ్లను వెంటనే భాగు చేయించాలిని, పంట నష్టం అందించాలని నాయకులు ఎంపీడివో అనురాధకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రావు, రాష్ట్ర ఐటి సెల్ కో కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా నాయకుడు సార జగన్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు గాలయ్య, రత్నం, పద్మారావు, రాంరెడ్డి, అరుణ్, మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, విషువర్ధన్ రెడ్డి, నర్సింలు, వేణుగోపాల్, శ్రీకాంత్, మణికంఠ రెడ్డి, ప్రభాకర్ వందేమాతరం కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు.



**చేవెళ్ల సెప్టెంబర్ 29 (నినాదం):** సద్దుల బతుకమ్మ సంబరాలు చేవెళ్ళ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయంలో అంబరాన్ని అంటాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు మునిసిపల్ కమిషనర్ శ్రీ వెంకటేశం ఆధ్వర్యంలో మునిసిపలిటీ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.మహిళలు బతుకమ్మలతొ కోలాటాలు ఆడుతూ బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి వచ్చిన మహిళలు, చిన్నారులతో పుష్కరిణి గుండం ప్రాంతం సందడిగా మారింది.ఇందులో మునిసిపల్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## కెఎన్ఆర్ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 29 (నినాదం):** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేఎన్ఆర్ కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణలోని ప్రసిద్ధమైన సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన పూల పండుగ బతుకమ్మ పండుగ కాలనీలోని మహిళలు చిన్నారులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలు గౌరమ్మల ప్రతిష్టలతో కాలనీలోని పోచమ్మ గుడి వద్ద వైభవంగా వేడుకలను కేఎన్ఆర్ కాలనీ అసోసియేషన్ తరపున సాంప్రదాయ కోలాటాల మధ్య భక్తి పరవశంతో బతుకమ్మల ఆటపాటలతో కాలనీ మొత్తం మార్మోగింది. సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా కాలనీ కమిటీ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించింది. కాలనీలోని మహిళలు, ముఖ్యంగా చిన్నారులు బతుకమ్మ పాటలతో గౌరమ్మని స్తుతిస్తూ పూలపాటలతో కాలనీ మొత్తం భక్తి పారావస్యంతో,బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు, యువకులు, మహిళలు చిన్నారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ



**సిద్దిపేట, నినాదం:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం సిద్దిపేటలోని పార్టీ క్యాంప్ ఆఫీసులో నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పట శంకర్, పిసిసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆధ్వర్యంలో నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన ఐలేని యాదగిరి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు హరికృష్ణ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత తమ పార్టీకి దక్కుతుందని, బీసీల అభ్యున్నతి కోసం పాటుపడ్డ తమ పార్టీకి అన్ని స్థానాలు విజయం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ముత్యాల యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్ కరెడ్ల వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం రమేష్, అనుముల జైపాల్ రెడ్డి కరణ్ పాల్గొన్నారు.

# ప్రకృతిని ఆరాదించే పండుగ బతుకమ్మ

### మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా
### మహిళ శిశు సంక్షేమ శాఖ, ఎడి సర్వే అండ్ సర్వే లాండ్, ట్రెజరరీ శాఖల ఆధ్వర్యంలో వేడుకలు



**మేడ్చల్ మల్కాజిగిరి,సెప్టెంబర్29,(నినాదం):** తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటాపాటలతో గౌరమ్మను కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే పండుగే బతుకమ్మని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరపున జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ, ఎడి సర్వే అండ్ ల్యాండ్, జిల్లా ట్రెజరీ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా బతకమ్మ సంబరాలు జరిగాయి. తీరొక్క పూలతో పెద్దగా బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో ఘనంగా బతుకమ్మను ఆడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి శారద, ఎడి సర్వే అండ్ ల్యాండ్ అధికారి శ్రీనివాసులు, జిల్లా ఇంచార్జి ట్రేజరీ అధికారి హైదర్ అలీ, మహిళ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోషణ మాసంకు సంబంధించి పౌష్టికాహారం, ప్రీ స్కూల్ ఎడ్యూకేషన్ కు సంబంధించి టీచర్లు తయారు చేసిన మెటీరియల్ పై జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను అదనపు కలెక్టర్ చూసారు.

## బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిధిగా మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి



**జిన్నారం, నినాదం:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ కిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతిరూపంగా పూలతో బతుకమ్మలను అలంకరించి మహిళా ఉద్యోగులు, మాజీ కౌన్సిలర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి. చంద్రారెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక చిహ్నంగా, మహిళల ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.పూల పండుగ ద్వారా మహిళల సృజనాత్మకత ప్రతిఫలిస్తుంద అని ఆయన అన్నారు. మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ఓ నర్సింలు, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వివిధ శాఖల సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రులలో సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనం



**ఆల్వాల్, సెప్టెంబర్ 29 (నినాదం):** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కన్నాజిగూడలో శ్రీదేవి శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం శ్రీ సరస్వతి హెూమం చండీ హెూమం నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు నిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి సోమవారం మహా సరస్వతి దేవి విద్యాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు అధికసంఖ్యలో కుంకుమార్చనలో పాల్గొన్నారు.

## తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా గణేష్

### ఘనంగా సత్కరించిన డాక్టర్ వైభవ్ రెడ్డి



**చేవెళ్ల సెప్టెంబర్ 29(నినాదం):** తెలంగాణ బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడుతున్న మోయినాబాద్ మండలం, రెడ్డిపల్లి గ్రామస్తుడు గణేష్ ని బీజేపీ యువ నాయకులు డా.మల్గారి వైభవ్ రెడ్డి శాలువా కప్పి గౌరవ పూర్వకంగా సత్కరించి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా.వైభవ్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణలో యువతను బీజేపీ వైపు ఆకర్షించి,పార్టీ బలోపేతానికి గణేష్ నాయకత్వం ఎంతో దోహదపడుతుందని నమ్ముతున్నాని తెలిపారు.గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు యువతకు మార్గదర్శకత్వం వహించే శక్తి ఆయనలో ఉందాని, ఆయన నేతృత్వంలో బీజేపీ యువ మోర్చా మరింత బలోపేతం అవుతుందాని, రాష్ట్ర రాజకీయాల్లో గణనీయంగా ప్రభావం చూపుతుందాని అయన అన్నారు






## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**అల్వాల్, సెప్టెంబర్ 29 (నినాదం):** తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వాడ వాడాలా అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ఇంటి ముందర మహిళలతో కాలనీ వాసులతో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.


## రోడ్డు పనులతో పాటు నాలా సేఫ్టీ ఫెన్సింగ్ పనులు చేయాలి

### అధికారులకు సూచించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి సోమవారం ప్రొ" జయశంకర్ నగర్ కాలనీ లో స్థానికులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ కాలనీలో జరుగుతున్న రోడ్డు పనులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులతో పాటు నాలా మీద సేఫ్టీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయించాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సంగమేష్, ఉపాధ్యక్షుడు ఎదురునూరి శ్రీనివాస్, కోశాధికారి గోపి లింగాల, ముఖ్య సలహాదారు రాజు, గోపాల్ రెడ్డి, ఆదిమూలం అనిల్, శరణప్ప, కాలనీవాసులు పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం129 సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో నిర్వహించిన దేవీ నవరాత్రుల ఉత్సవాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవి తేజ రెడ్డి ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ యూత్ నాయకులు వరప్రసాద్ నాయుడు, శౌరీరాజ్, రాజు, షణ్ముక్, రవి, వివేక్, లక్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**సిద్దిపేట, నినాదం:** మండలంలోని సిద్దన్నపేట గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కోంకటి కనకయ్య కూతురు ఇటీవల మరణించింది విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. ఆర్థిక సహాయాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగు పురేందర్, మాజీ వార్డు సభ్యులు సంతోష్,వెంకటస్వామి బాధిత కుటుంబానికి అందజేశారు.



## కేంద్ర మంత్రి సంజయ్‌తో కలిసి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి గంగుల

**కరీంనగర్, సెప్టెంబర్ 29(నినాదం):** నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం రోజున కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురి లోగల శ్రీ మహాశక్తి అమ్మవార్ల ఆలయంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఈ కార్యక్రమంలో వీరి వెంట నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, గందె మహేష్, వాల రమణారావు, బోనాల శ్రీకాంత్, నక్క కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, ఏ వి రమణ, జంగిలి సాగర్, తుల బాలయ్య, తోట రాములు, ఒంటెల సత్యనారాయణ, ఐలెంధర్ యాదవ్, గూడూరు మురళి, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, బిఆర్ఎస్ నియోజవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నాయకులు నారదాసు వసంత రావు, సతినేని శ్రీనివాస్, సుధీర్ రెడ్డి, తొంటి రాజేందర్, మిడిదొడ్డి నవీన్, మెచినేని పవన్, మరియు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హాస్పిటల్‌లో రెనే హాస్పిటల్ ఉచిత గుండె వ్యాధి శిబిరం విజయవంతం

సెప్టెంబర్ 29, ప్రపంచ గుండె దినోత్సవం పురస్కరించుకొని. కరీంనగర్ రెనే హాస్పిటల్ గుండె వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో సోమవారం రోజున ఉచిత గుండె వైద్య శిబిరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరానికి ప్రజల వద్ద నుండి అనూహ్య స్పందన లభించింది. గుండె జబ్బులతో ఇబ్బంది పడుతున్న సుమారు 250 మంది పెద్దలు మరియు పిల్లలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ దినకర్ తాటిమట్ల, రోబోటిక్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ సిరిపురపు రవికుమార్, చిన్న పిల్లల గుండె వైద్యులు డాక్టర్ రాజా విజేందర్ రెడ్డి లు ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సంబంధిత పరీక్షలు నిర్వహించి, గుండె జబ్బులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి అందరికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి శిబిరానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ పమేలా సత్పతి, ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించగా, ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ జి వీరారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ నవీన లు విశిష్ట అతిధులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న రెనే హాస్పిటల్ గుండె వైద్యులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ, ఇలాంటి ఒక మంచి సేవా కార్యక్రమం నిర్వహించడానికి అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి, కరీంనగర్ జిల్లా సివిల్ హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ జి వీరారెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ కు ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తు లో ప్రభుత్వం చేసే ఇలాంటి వైద్య సేవా కార్యక్రమాల్లో తప్పకుండా రెనే వైద్య సంస్థలు తమవంతు సహకారం అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్ర చారి, నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ అభిలాష్ రెడ్డి, శాతవాహన లయన్స్ క్లబ్ నాయకులు కెప్టెన్ డా.బుర్ర మధుసూదన్ రెడ్డి, ఇనుగుర్తి రమేష్, వడకపురం జగదీశ్వరా చారి, తిరుపతి రెడ్డి, టీఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మా పార్టీలో ఉంటే.. సరే!

### లేదంటే డిఫాల్టర్‌గా ముద్ర

### సహకార సంఘాలకు రాజకీయ గ్రహణం

**వేములవాడ, సెప్టెంబర్ 29(నినాదం):** సహకార సంఘాల పాలకవర్గాల గడువు ముగిసిన విషయం తెలిసిందే. సరైన పని తీరు ఉన్న పాలకవర్గాల పదవీ కాలం మాత్రమే పొడి గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 24 సహకార సంఘాలు ఉండగా కొన్ని సంఘాల్లో అవకతవకలు జరిగాయని అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. వాటిపై ప్రత్యేక విచారణ చేపట్టారు. ఇక్కడే రాజకీయ కోణం దాగి ఉంది. అక్రమాల కారణంగా బ్లాక్ లిస్ట్ లో పడిపోయిన సహకార సంఘాల చైర్మన్లు, వైస్ చైర్మన్లను తొలగించారు. అయితే, ఒక పార్టీలో ఉన్న వారందరూ మరో పార్టీలోకి మారి తమ పదవులను కాపాడాలని, తమను రక్షించాలని నేతలను వేడుకోవడం చర్చనీయాశంగా మారింది. సహకార అధికారులు బ్లాక్ లిస్టులో పెట్టి, పాలకవర్గాలను తొలగించిన చోట మళ్లీ వారికి పదవులు దక్కినట్లు ప్రచారం సాగుతోంది. మరో పార్టీకి చెందిన వ్యక్తులు తమ పార్టీలోకి రాకపోయే సరికి వ్యక్తిగత రుణాలు తీసుకుని, ఒకట్రెండు కిస్తీలు కట్టకపోయినా.. వారిపై డిఫాల్టర్ల ముద్ర వేసి, కనీసం నోటీసులు ఇవ్వకుండానే తీసివేస్తున్నారని సొసైటీ డైరెక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేములవాడ నియోజకవర్గంలో వేములవాడ, చందుర్తి, సనుగుల, కొలనూరు, 4 సంఘాలను బ్లాక్ లిస్టు లో పెట్టారు. ఈ సొసైటీల పాలకవర్గాలను రద్దు చేశారు. ఈ 4 సంఘాలలో ఇన్చార్జి ప్రత్యేక అధికారులను నియమించారు. దీంతో కొందరు చైర్మన్లు తమకు ముందస్తుగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే తొలగించారని, కోర్టును ఆశ్రయించారు.

### ఢిల్లీలో కాదు.. గల్లీలోనూ కాషాయ జెండా

# ఎగరేయబోతున్నాం

### స్థానిక సమరానికి బీజేపీ సై

కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలను కైవసం చేసుకుని కొత్త చరిత్రను లిఖిస్తాం.. ఐపీఎల్, ఆసియా కప్ భారత్‌దే

రేపు జరగబోయే కేపీఎల్, ఎస్పీఎల్ కప్ కాషాయానిదే

పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ లను గెలిపిస్తే ఊరు వల్లకాడే

స్థానిక నగారా నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, సెప్టెంబర్ 29(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధంగా ఉందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. నాకు రాజకీయ జన్మనిచ్చిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల కోసం, కాషాయ జెండాను నమ్ముకున్న నా కార్యకర్తలను గెలిపించడం కోసం ఢిల్లీ ఎన్నికల్లోనే కాదు గల్లీ ఎన్నికల్లోనూ కొట్లాడేందుకు నేను సిద్ధం. స్థానిక సమరంలో ఈసారి బీజేపీ కొత్త చరిత్రను లిఖించబోతోంది. కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలపై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం' అని స్పష్టం చేశారు. ఆసియా కప్, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లలో ఇండియా ఘన విజయం సాధించినట్లుగానే రేపు జరగబోయే కరీంనగర్ పల్లె లీగ్ కేపీఎల్ లీగ్, సిరిసిల్ల పల్లె లీగ్ ఎస్పీఎల్ స్థానిక పోటీల్లోనూ బీజేపీ అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి పనిచేస్తున్న నిఖార్సైన బీజేపీ కార్యకర్తలకే ఈసారి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామని ప్రకటించారు. టిక్కెట్లు ఇవ్వడంతోపాటు గెలిపించుకుని కాషాయ కార్యకర్తల నుదుటిన విజయ తిలకం దిద్దుతామని తెలిపారు. ఈరోజు స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన స్వాగతిస్తున్నాం. నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనా వైఫల్యాలవల్ల స్థానిక సంస్థలు పూర్తిగా



నిర్వీర్యమైనయ్. గత బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలకు నిధులివ్వకపోవడమే కాక అభివృద్ధి పేరుతో నాటి సర్పంచులు చేసిన పనులకు కూడా బిల్లులివ్వకుండా వేధించింది. కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసల్లేవంటూ స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా ఈ పార్టీ చేతులెత్తేసింది. దేశ చరిత్రలో 22 నెలలుగా పంచాయతీలకు నయాపైసా విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలంగాణ మాత్రమే. పంచాయతీ సిబ్బంది జీతాలివ్వడం లేదు. ట్రాక్టర్లకు డీజిల్ పైసలు కూడా ఇయ్యడం లేదు. పంచాయతీల్లో అంతో ఇంతో అభివృద్ధి చెందుతోందంటే ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వమే కారణం. ఏటా క్రమం తప్పకుండా పంచాయతీలకు ఠంచన్ గా నిధులను ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే. జాతీయ ఉపాధి హామీ పథకం మొదలు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్ ఆర్ఐఎఫ్, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన దాకా ఈరోజు గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో చేస్తున్నవే. స్థానిక సంస్థల పాలక మండళ్ల గడువు ముగిసి రెండేళ్లు కావొస్తున్నా కాంగ్రెస్ పాలకులు ఎన్నికలను నిర్వహించక పోవడంవల్ల రాజ్యాంగం ప్రకారం కేంద్రం నుండి వచ్చే నిధులు కూడా ఆగిపోయాయి. దీనికి ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే కారణం. కేంద్రం నుండి నిధులు ఆగిపోవడంతో మళ్లీ ఎన్నికలు నిర్వహించి ఆ నిధులు తెచ్చుకోవాలనుకుంటున్నారే తప్ప స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామాలను, మండలాలను అభివృద్ధి చేసుకుందామనే ఆసక్తి కాంగ్రెస్ పాలకులకు లేనే లేదు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పల్లెపల్లెకూ వివరిస్తాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ చేసిన పాపాలను సైతం వివరించి ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మి గెలిపిస్తే ఈసారి ఊరు వల్లకాడు అవుతుందనే వాస్తవాన్ని ప్రజల ముందుంచుతాం. అదే సమయంలో గ్రామ పంచాయతీలకు మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోపాటు ఆ నిధులవల్ల జరిగిన అభివృద్ధిని సైతం ఇంటింటికీ వివరిస్తాం. ఢిల్లీలోనే కాదు....ఈసారి జరగబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేస్తాం. అత్యధిక మండల పరిషత్ పీఠాలతోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలను సైతం కైవసం చేసి ఈ కొత్త చరిత్రను లిఖించబోతున్నాం. బీజేపీ పక్షాన నిలబడే అభ్యర్థులను ఆశీర్వదించి అక్కున చేర్చుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా... ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలకు నేను చెప్పేదొక్కటే. ఈ ఎన్నికల్లో గెలిచే అవకాశమున్న నాయకులకు మాత్రమే టిక్కెట్లు ఇస్తాం. అభ్యర్థుల ఎంపిక కోసం ఇప్పటికే సర్వే టీంలు ఒక దఫా సర్వే పూర్తి చేశాయి. రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో నిన్నటి నుండి సర్వే టీంలు రంగంలోకి దిగాయి. అభ్యర్థుల ఎంపిక విషయంలో పైరవీలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తాం. గెలుపే గీటురాయిగా భావించి టిక్కెట్లు ఇస్తాం. పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తున్న నాయకులు కొన్ని చోట్ల గెలిచే అవకాశం లేకపోయినా, రిజర్వేషన్ల మూలంగా టిక్కెట్లు రాకపోయినా నిరాశ చెందవద్దు. వారికి పార్టీలో, ఇతరత్రా పదవుల్లో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తాం. అంతిమంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి అత్యధిక స్థానాలు సాధించి కాషాయ జెండా సత్తాను చాటాలని కోరారు.

## రాజన్న సేవలో పాట్నా హైకోర్టు జస్టిస్





**వేములవాడ, సెప్టెంబర్ 29(నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని పాట్నా హైకోర్టు న్యాయమూర్తి గున్ను అనుపమ చక్రవర్తి సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానానికి విచ్చేసిన న్యాయమూర్తికి ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణకుంభంతో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దర్శనానంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు, అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆశీర్వచనాలు అందించగా, ప్రధాన ఆలయ పర్యవేక్షకుడు రాజేందర్ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట వేములవాడ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రవీణ్, వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, ప్రోటోకాల్ జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, కోర్టు సిబ్బంది, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### అధికారుల పాత్ర కీలకం.. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, సెప్టెంబర్ 29(నినాదం):** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని ఎన్నికల షెడ్యూల్ వివరాలను ప్రకటించడంతో కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీవోలు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ.. రెండు విడతల్లో గ్రామపంచాయతీ (సర్పంచ్ వార్డు సభ్యులు)ఎన్నికలు మొత్తం ఐదు విడతల్లో నిర్వహించనున్నారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నవంబర్ 11 వరకు పూర్తి కానుందని వివరించారు ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో జిల్లాలో తక్షణం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు విధులు సమర్థవంతంగా నిర్వహించాలి. ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే ఎన్నికలకు సంబందించిన శిక్షణ సిబ్బందికి ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్ఓ బి. వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, డీపీఓ జగదీష్, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్, కలెక్టరేట్ ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్‌ను కలిసిన రాజన్న ఆలయ ఈవో

**వేములవాడ, సెప్టెంబర్ 29 (నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హరితను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈ.వో ఎల్. రమాదేవి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందజేయగా, ఈవో రమాదేవి స్వామి వారి ప్రసాదాన్ని కలెక్టర్ కు అందించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై, ప్రస్తుత పనుల పురోగతిపై కలెక్టర్ ఈవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ను ఈవో మర్యాదపూర్వకంగా కలిసి స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గోశాల పర్యవేక్షకులు విజయ్, అకౌంట్స్ అడ్వైజర్ ఆగమరావు,అర్చక సిబ్బంది పాల్గొన్నారు.



## అమ్మ వారి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, సెప్టెంబర్ 29 (నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మండపాలలో నెలకొల్పిన దుర్గ మాత అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం నిర్వహించారు. శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండప నిర్వాహకులు దుర్గామాత వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టగా, ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## తల్లి జ్ఞాపకార్థం భక్తులకు తాగునీటి వితరణ

**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం):** హుజురాబాద్ పట్టణంలోని మారుతీ నగర్ లో సీనియర్ జర్నలిస్ట్ నిమ్మటూరి సాయికృష్ణ తన తల్లి రాజేశ్వరి జ్ఞాపకార్థం త్రాగు నీటిని అందించి ఉదారత చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ కిమ్సారపు సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బతుకమ్మ ప్రాంగణానికి తరలివచ్చే భక్తులకు ముఖ్యంగా మహిళలకు త్రాగునీటిని అందించాలనే ఉద్దేశ్యంతో గత ఆరు సంవత్సరాలుగా త్రాగునీరు అందించడం అభినందనీయమని అన్నారు. అలాగే, నిమ్మటూరి సాయి కృష్ణ మాట్లాడుతూ.. త్రాగునీటి కోసం మహిళలు ఇబ్బందులు పడడం గమనించి, ఉచితంగా నీటిని అందించేందుకు పూనుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులు, భక్తులు సాయికృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు తులసి లక్ష్మణామూర్తి, మున్సిపల్ సిబ్బంది శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ప్రతాప రాజు, వెంకట్రాజం, కిరణ్, వెంకటేష్, కిషన్, అరవింద్, హరీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

### తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి

**కరీంనగర్, సెప్టెంబర్ 29(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎన్నికల సందర్భంగా సోమవారం కొత్తపల్లిలో ఆశావహులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతీ గ్రామం నుండి బీజేపీ కి ఓట్లు సాధించిన విషయం కార్యకర్తలు మర్చిపోవద్దని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఇటువంటి అభివృద్ధి పనులపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించి గెలిచే దిశగా వాడుకోవాలని సూచించారు. అధికారం లోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలన పై ప్రజలకు వివరించాలని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి రాజు గౌడ్, కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,మధుకర్ రెడ్డి,వేల్పుల ఓదయ్య, భూంరెడ్డి,మహేందర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,దిలీప్,కుంభం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సుగుణాకర్, కోతి రాజు, దేవేందర్ రెడ్డి, కాల్వ మల్లేశం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.వైద్య విద్యార్థిని కి సన్మానం చేసిన బీజేపీ నాయకులు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామానికి చెందిన ఇనుకొండ స్వప్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి నేతృత్వం లో నాయకులు సోమవారం సన్మానం చేసి అభినందనలు తెలిపారు.ఇతర రాష్ట్రాలలో సంచార జీవనం చేస్తూ కుటుంబాలను పోషించుకునే బేడ బుడిగె జంగం కులానికి చెందినటువంటి ఇనుకొండ రమేష్ -రాజేశ్వరి దంపతుల కూతురు మొదటి ప్రయత్నం లోనే వైద్య విద్య లో సీటు సాధించడం పై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సీటు సాధించడం లో తల్లిదండ్రుల కృషి ఉందని అందుకే ప్రతీ తల్లిదండ్రులు బిడ్డల యొక్క అభివృద్ధి విషయం లో పట్టించుకోవాలని సూచించారు.వైద్య విద్య లో సీటు సాధించడం లో తనకు వెన్నంటి ఉండి సహకరించిన తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు పాదాభివందనం చేస్తున్నట్లు స్వప్న తెలిపారు.తనకు అభినందనలు తెలిపిన గ్రామస్తులకు భవిష్యత్ లో అండగా ఉంటానని పేర్కొన్నారు.



## కరుణించిన వరుణుడు

### ప్రశాంతంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### నిఘా నేత్రాల మధ్య మహిళల కోలాటాలు..

### మైదానంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన సీఐ రామకృష్ణ

**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలకు భారీ ఎత్తున మహిళలు హాజరయ్యారు. మహిళలకు పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ అధికారులు లైటింగ్ సిస్టం సౌండ్ సిస్టం ఏర్పాటు చేయగా పోలీస్ బలగాలతో సిఐ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాలు నిఘా నేత్రాల మధ్య మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మ పండుగ ప్రారంభమైనప్పటి నుండి మహిళలకు వర్షాలతో ఇబ్బందులు కలగగా చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా వరుణుడు కరుణించాడు. ప్రశాంతమైన వాతావరణంలో భక్తులు సద్దుల బతుకమ్మను పిల్ల పాపలతో కలిసి ఆడుకున్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో భారీ ఏర్పాట్లు చేయగా ప్రశాంతంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ముగిసాయి. ఇలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ తన సిబ్బందితో మైదానంలో ఏర్పాట్లు చేయగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# తక్షణమే ఎన్నికల నియమావళి అమలు : కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్29 (నినాదం):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చా తప్పకుండా పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు . ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలు పక్కాగా పని చేయాలని అన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులతో ఎలాంటి సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహించకూడదని, వారితో సమావేశాలలో పాల్గొనకూడదని చెప్పారు. ఇది వరకే ప్రారంభించిన ప్రభుత్వ పథకాలు,



అమలవుతున్న పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం వంటి అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపిటిసి ,జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన ,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హోర్డింగులు, కటౌట్లు ,పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ,ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా వచ్చే సోమ వారం నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం జరగదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, వినతులను సమర్పించేందుకు సోమవారం జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జిల్లా అధికారులు ఉన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 29 (నినాదం):** జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. వార్డు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలకు కోలాటాలతో బతుకమ్మ విశిష్టతను తెలియజేస్తూ పాటలు పాడారు. అనంతరం సాంప్రదాయ రీతిలో బతుకమ్మను నిమజ్జనం చేసి ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు.

## దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**హుజూర్‌నగర్ సెప్టెంబర్ 29 (నినాదం):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలో దుర్గ భవాని యూత్ (రెడ్డి యూత్)ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు (సోమవారం) దుర్గామాత సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పలు ఆలయాలు, మండపాలు, చలువ పందిర్లలో కొలువైన అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ప్రత్యేక మండపాలు నిర్మించి నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలకు తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజు వివిధ రూపాలలో అమ్మవారిని అలంకరిస్తూ ప్రజలు తమ భక్తిని చాటుకుంటున్నారు మండపాల వద్దకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో దుర్గభవాని యూత్ సభ్యులు కేతిరెడ్డి వెంకటరెడ్డి, బానోతు వీరశేఖర, పడిగపాటి శ్యామ్ సుందర్ రెడ్డి,అంబటి వీరశేఖర్ రెడ్డి, వీరం రెడ్డి శంబి రెడ్డి, కందుల వెంకటరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**మిర్యాలగూడ సెప్టెంబర్ 29 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ బడుగు బలిసిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుబ్బారెడ్డి గూడెం గ్రామానికి చెందిన మంద సంగీతరావుకు మంజూరైన రూ,,28,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, మంద సైదులు, తిప్పన రవీందర్ రెడ్డి, వంగాల కృష్ణారెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, పోలే రవి, మంద రమేష్, మచ్చ నాగరాజు తదితరులు ఉన్నారు.

## గ్రూప్-2 పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థికి సన్మానం



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** వనపర్తి పట్టణంలోని 6వ వార్డుకు చెందిన సదుర్ల బాలమణి, రామస్వామి కుమారుడు సదుర్ల నవీన్ ఇటీవల జరిగిన గ్రూప్-2 పరీక్షల్లో 627వ ర్యాంక్ సాధించి ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో ఏఎస్ఓగా ఉద్యోగాన్ని సాధించాడు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం వారి స్వగృహంలో నవీన్ ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, కంచ రవి, రవిప్రకాష్ రెడ్డి, మోహన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నేతను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** వనపర్తి పట్టణంలోని 6వ వార్డుకు చెందిన సిపిఎం రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనే యులు భార్య వరలక్ష్మి ఆకస్మికంగా మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, కంచ రవి, సూర్యవంశం గిరి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, రామకృష్ణ, ఆరిఫ్, మంద రాము, అనపటి రాము తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్స్‌కు కేటాయించిన మద్యం దుకాణాల్లో బినామీలకు చోటు ఇవ్వొద్దు

**మిర్యాలగూడ సెప్టెంబర్ 29(నినాదం) :** నియోజకవర్గ పరిధిలోని గౌడ సంఘాలకు కేటాయించిన షాపుల్లో బినామీలకు చోటు ఇవ్వవద్దని గౌడ సంక్షేమ సంఘం నాయకులు హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని నిర్మాణంలో ఉన్న గౌడ సంక్షేమ భవనం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గుండు శ్రీరాములు గౌడ్ లు మాట్లాడుతూ వృత్తిపరంగా కల్లుగీత కార్మికులుగా ఉన్న తమ సంక్షేమం కోసం ప్రభుత్వం వైన్ షాపుల కేటాయింపులలో రిజర్వేషన్ అమలు చేస్తుందన్నారు. కానీ ఆర్థికంగా బలంగా లేని తమ నిస్సహాయ స్థితిని ఆసరాగా చేసుకుని కొంతమంది పెట్టుబడిదారులు గౌడ్ ను బినామీగా పెట్టి మద్యం షాపులు దక్కించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇకపై అలాంటి వ్యవహారాలు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో కొనసాగితే సహించేది లేదన్నారు. రిజర్వేషన్లలో గౌడ్స్ కు వచ్చిన మద్యం దుకాణాలు గౌడ్స్ కి చెందాలని ఆరు నెలలుగా కులాన్ని జాగృతం చేస్తూ, అవగాహన కల్పిస్తూ వస్తున్నామన్నారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న గౌడ కులస్తులకు మద్యం టెండర్ దక్కినట్లయితే గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దానిలో భాగస్వాములం అవుతామని, వచ్చిన లాభాలతో మిర్యాలగూడలో గౌడ కులస్తుల ఉపయోగం కోసం పెద్ద ఎత్తున



చేపడుతున్న భవన నిర్మాణానికి, కుల సంక్షేమ సంఘానికి వినియోగించనున్నట్లు తెలిపారు.గౌడ్స్ కేటాయించిన మద్యం షాపులలో ఇతరులు జోక్యం చేసుకుంటే మాత్రం అడ్డుకుంటామని ఖరాకండిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు గుండు నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రాములు గౌడ్, చౌగాని వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్, పందిర్ల అంజయ్య గౌడ్, పెద్ది సైదులు గౌడ్, నర్సింగ్ బలరాం గౌడ్, బోడ పాండు గౌడ్, కొప్పు సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలే హత్యకు కారణం





## ఎస్పీ నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 29 (నినాదం):** గతవారం 26 వ తేదీ న సూర్యాపేట పట్టణం కుసుమ వారి గూడెం బెల్టు షాప్ లో జరిగిన హత్య కేసును జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసులో మొత్తం పదిమంది నిందితులను జిల్లా పోలీసులు అరెస్టు చేసి మీడియా ముందు హాజరు పరిచారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ వివరాలను వెల్లడించారు. మృతుడు చార గండ్ల శివ, పూల సెంటర్ లో నివాసముంటున్న పెద్ది లింగస్వామి అనే వ్యక్తి మధ్య గొడవ జరగగా తనను పది మందిలో పరువు పోయే విధంగా తిట్టడంతో కక్ష పెంచుకున్న లింగస్వామి పథకం ప్రకారం మృతుడిని హత్య చేయాలని మాతంగి మధును అదే రోజు సాయంత్రం సుమారు నాలుగు గంటల 30 నిమిషాల సమయంలో మృతునికి ఫోన్ చేయించి కుసుమ వారి గూడెం వైన్ షాప్ దగ్గర గొడవ అవుతున్నదని మాట్లాడుటకు రావాలని పిలువగా మృతుడు వెళ్లాడు. సుమారు 10 గంటల సమయంలో వైన్ షాపులో మద్యం సేవిస్తుండగా నేరస్తులు పెద్ది లింగస్వామి అతని స్నేహితులు మాతంగి మధు స్నేహితులు కలిసి మారణాయుధాలతో దాడి చేసి గొడ్డలితో తలపై విచక్షణ రహితంగా నరికి చంపడంతో మృతుడు అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. హంతకులు తరచూ గంజాయి సేవిస్తూ ఉండేవారని గతంలో వీరిపై కేసులు నమోదు అయినాయని పేర్కొన్నారు . ఏ వన్ నిందితుడిగా మాతంగి మధు, ఎ 2 పెద్ది లింగస్వామి ఏ 3 చెవుల నరేష్ ఏ 4 జక్కి సత్తి, ఏ5 బాషి గంపల సతీష్, ఎ 6 నేరెళ్ల శ్రీరాములు, ఏ 7 గువ్వల తరుణ్ కుమార్ , ఏ 8 సూర రామచంద్రు, ఏ9 చింతపల్లి వెంకటేష్, ఏ 10 జిల్లా ఉదయ్ కిరణ్ అనే నిందితులను అరెస్టు చేశామని నిందితులపై పలు సెక్షన్లలో కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపామని పేర్కొన్నారు. మాతంగి మధు పై సూర్యాపేట టౌన్ పోలీస్ స్టేషన్లో 9 కి పైగా కేసులు పెద్ది లింగస్వామి పై ఐదు కేసులు ఇతర నిందితులపై సైతం కేసులు ఉన్నాయని తెలిపారు. కేసును చేదించుటలో కృషిచేసిన పట్టణ సీఐ రాజశేఖర్ ఎస్ఐ బాలు నాయక్ ఇతర సిబ్బందిని అభినందించారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 29 (నినాదం):** అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని 25 వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి కోడి శివ యాదవ్ అన్నారు. సోమవారం వార్డులో కొలువై ఉన్న అమ్మవారి విగ్రహం వద్ద కుటుంబ సమేతంగా చండీ హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నేతి సురేష్, పెండ్యాల మణి కుమార్, నేతి వేణు, శ్రీ రామదాసు ప్రశాంత్, శబరి ,మహేష్ ,సాయి, నరేష్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## 22 ఏళ్లకే డీఎస్పీగా పోలీసు కొలువు



**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 29 (నినాదం):** గరిడేపల్లి మండలం కట్ట వారి గూడెం చెందిన ఓ విద్యా కుసుమం వికసించింది. చిన్న వయసులోనే పెద్ద కొలువు సాధించి ప్రతిభను చాటాడు. కట్ట వారి గూడెం కి చెందిన దాసరి రాహుల్ ఏకంగా తొలి ప్రయత్నంలోనే డిఎస్పీగా ఉద్యోగం సాధించి ఔరా అనిపించాడు. రాహుల్ తల్లిదండ్రులు అయినా దాసరి శ్రీనివాస్, సరిత ఇరువురు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. రాహుల్ నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతూనే మధ్యాహ్నం సివిల్స్ కి ప్రిపేర్ అవటం జరిగింది 2023లో డిగ్రీ పూర్తి చేసుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2024 లో విడుదల చేసిన అనుబంధ గ్రూప్ వన్ నోటిఫికేషన్ ద్వారా గ్రూప్ వన్ కి అప్లై చేసి దాన్ని సాధించాలని లక్ష్యంతో కేవలం తక్కువ సమయంలోనే కష్టపడి తన లక్ష్యాన్ని సాధించటం జరిగింది ఈ లక్ష్యసాధనలో 471 మార్కులతో రాష్ట్రస్థాయిలో 220 ర్యాంకు తో డిఎస్పీ ఉద్యోగం సాధించాడు. రాహుల్ తాత, అమ్మమ్మ నేరేడుచర్ల పట్టణానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు అయినా చింత మల్ల సైదులు కోటేశ్వరమ్మ ప్రోత్సాహంతో, తల్లిదండ్రు లు మరియు మేనమామ చింతమల్ల రాంబాబు మార్గదర్శకత్వంలో రాహుల్ డీఎస్పీగా ఉద్యోగం సాధించటం తో రాహుల్ నాయనమ్మ దాసరి సైదమ్మ స్నేహితులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినిని సన్మానించిన మాజీ మంత్రి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** వనపర్తి పట్టణంలోని టీచర్స్ కాలనికి చెందిన సుగుర్ సురేందర్ మేస్త్రి మనుమరాలు శ్రీలక్ష్మి ఎంబిబియస్ సీటు సాధించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం వారి నివాసంలో శాలువాతో సన్మానించారు.భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అభినందించి ఆకాంక్షించారు.మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, కంచ రవి, సూర్యవంశం గిరి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, రామకృష్ణ, ఆరిఫ్, మంద రాము, అనపటి రాము తదితరులు పాల్గొన్నారు.



## రుణాలు పెంచుకొని సొసైటీని అభివృద్ధి చేసుకుందాం

### నాగవరం పిఎసిఎస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** అన్ని రకాల రుణాలు పెంచుకొని సొసైటీని అభివృద్ధి చేసుకుందామని నాగవరం పిఎసిఎస్ అధ్యక్షుడు బి.మధుసూదన్ రెడ్డి కోరారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో 2025-26 అర్థ వార్షిక మహాజన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ అధ్యక్షుడు బి.మధుసూదన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముందుగా సిబ్బంది నివేదిక చదివి వినిపించారు. దీంతో ఇక్కడే పనిచేస్తున్న సీఈవో కె.రవీందర్ అడ్డు తగులుతూ నాకు రావలసిన వేతనాలు ఇవ్వడం లేదని, నన్ను ఎందుకు సస్పెండ్ చేశారని, యధా స్థానంలో ఉండేందుకు కోర్టు నుండి స్టేటస్కో తెచ్చానని చెప్పారు. నాకు రావలసిన వేతనాలు ఇచ్చి నన్ను ఎక్కడికైనా బదిలీ చేయండి వెళ్ళిపోతానని గొడవకు దిగారు. కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే వ్యక్తికి సీఈవో బాధ్యతలు అప్పగించారని ఆయన ఆరోపించారు. దీంతో కొందరు డైరెక్టర్లు అధ్యక్షుడు, సీఈఓ మధ్య జరుగుతున్న వివాదాన్ని పరిష్కరించేందుకు ఒక తేదీని నిర్ణయించి పరిష్కరించాలని చెప్పారు. దీంతో గొడవ సద్దుమనగడంతో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. నాగవరం సొసైటీ అన్ని లోన్లకు అర్హత పొందిందని కావున



కర్షక మిత్ర లోన్లు, గోర్లు, బర్లు, క్రాప్ లోన్లు రైతులు తీసుకోవాలని ఆయన సూచించారు. రైతులకు రెండు ఎకరాలు ఉంటే సొసైటీ నుండి ట్రాక్టర్లు ఇస్తున్నామని, క్రాప్ లోన్లు రెండు రోజుల్లో ఇస్తున్నామని వివరించారు. ఇప్పటివరకు సొసైటీకి బ్యాంకు కోటి రూపాయలు ఇచ్చిందని, ఇంకా రెండు కోట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఆయన గుర్తు చేశారు. గ్రామాల్లో కూడా మహాజన సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామని, రైతులకు ఉపయోగపడే పథకాలు, లోన్ల గురించి గ్రామ పంచాయతీల దగ్గర పోస్టర్లు వేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఎవరు రుణాలు తీసుకున్న సంవత్సరం లోపు చెల్లిస్తే వడ్డీ తగ్గుతుందని, సంవత్సరం దాటితే వడ్డీ రేటు రెట్టింపు అవుతుందన్నారు. రైతుల పిల్లలు భారత దేశంలోనే చదువుకోవాలంటే రూ.10 లక్షల రుణం డిసిసిబి బ్యాంకు చెల్లిస్తుందని, బయటి దేశాల్లో చదవాలంటే రూ.35 లక్షలు ఇస్తుందని, రుణం పొందే అర్హత వారికున్న పొలం మార్టేజ్ చేయాలని చెప్పారు. సొసైటీలో 29-9-2025 నాటికి 3647 మంది సభ్యత్వం కలిగి ఉన్నారని, 01-04-2025 నుండి 29-09-25 నాటికి స్వల్ప కాలిక అప్పు 30 మంది రైతులకు రూ.24 లక్షల 91 వేలు కొత్తగా రుణాలు ఇవ్వడం జరిగిందని, దీర్ఘకాలిక (కర్షక మిత్ర) రుణాలు 9 మందికి గాను రూ.87 లక్షల 85 వేలు ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఎస్టీ రుణమాఫీ 25-3-2025 నాటికి 494 మందికి రూ.2,27, 25,172 మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. టీఎస్ మార్కు ఫెడ్ వారి సౌజన్యంతో 63 టన్నుల ఎరువులు సంఘం ద్వారా అమ్మకాలు జరిగితే రూ.25 వేల లాభం వచ్చిందని, టిఎస్ఎస్ డిసి ఎల్ టి డి సౌజన్యంతో 60 క్వింటాళ్ల విత్తనాలు అమ్మకాలు జరిగితే రూ.12 వేల లాభం వచ్చిందని వివరించారు. సివిల్ సప్లై ద్వారా రైతుల నుండి వరి ధాన్యం 25,016 క్వింటాళ్ల సేకరణ చేశామని, వరి ధాన్యం సేకరణ ద్వారా సంఘానికి రూ.8 లక్షల 5 వేల కమిషన్ వచ్చిందన్నారు. నూతన సంఘ కార్యవర్గం ఏర్పాటైనప్పటినుండి 2025-2026 సంవత్సరంలో వివిధ రకాలైన ధాన్యం, రైతుల నుండి వరి ధాన్యం సేకరణ ద్వారా 25,016 క్వింటాళ్ల కు గాను రూ.5కోట్ల 80 లక్షల 37 వేల వ్యాపారం జరిగిందన్నారు. ఈ వ్యాపారం ద్వారా సొసైటీకి రూ.8 లక్షల కమిషన్ వచ్చిందన్నారు. రైతుల అడిగిన పలు ప్రశ్నలకు అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సమాధాన మిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శివకుమార్, డైరెక్టర్లు చిన్నారెడ్డి, నరసింహ, బాలయ్య, చెన్నయ్య, సౌమ్య నాయక్, శంకరమ్మ, రవీందర్, విజయకుమార్, గోవింద్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి దృష్ట్యా ప్రతిఒక్కరూ సహకరించాలి

### .ఎంపీడీవో పసరగొండ రవి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 29 (నినాదం):** రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు - 2025 సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించిన దృష్ట్యా, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎలక్షన్ కోడ్ తక్షణమే అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో, నల్లబెల్లి మండల పరిధిలోని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు జరిగే ప్రదేశాలు, గ్రామ కూడళ్ళు వంటి పబ్లిక్ స్థలాలలో రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులు తమ బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలు లేదా ప్రచార సామగ్రి ప్రదర్శించడం పూర్తిగా నిషేధిం చబడింది. ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, సమాజంలో శాంతి భద్రతలు కాపాడేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం రూపొందించిన నియమాలను ప్రతి ఒక్కరూ పాటించవలసిన బాధ్యత కలిగియున్నారు. నియమావళి ఉల్లంఘన జరిగిన పక్షంలో సంబంధిత వ్యక్తులు లేదా పార్టీలు పై చట్టపరమైన చర్యలు తప్పక తీసుకోబడతాయి. అందువల్ల, నల్లబెల్లి మండల ప్రజలందరూ ఎన్నికల నియమాలను గౌరవించి, సహకరించాలన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించండి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.సోమవారం వనపర్తి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నేటి ప్రజావాణికి మొత్తం 21 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి



కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదానం ప్రారంభించిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

**మునుగోడు సెప్టెంబర్ 29 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మున్సిపాలిటీ విద్యానగర్ కాలనీలోని,మిత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న! దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం, అన్నదాన కార్యక్రమాన్ని తన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ, దుర్గమ్మ సన్నిధిలో అన్నదాన కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు నాతోటి ప్రారంభించినందు ఉత్సాహ కమిటీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి



పూజలు నిర్వహించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఉత్సాహ కమిటీ సభ్యులు పాలకూర్ల మహేష్, బాలరాజు, టి రవి, పాలకూర రమేష్, ఎండి అమీద్, జమల్ పూర్ సాయి, సునీల్, అభి,వంశీ, రవితేజ, పాశం మణిదీప్, ఉత్తేజ్, యశ్వంత్, వికాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**మునుగోడు సెప్టెంబర్ 29 (నినాదం) :** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ శివరామ క్షేత్రంలో దసరా దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. సోమవారం రోజున అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి, ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం పాల్గొన్నారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెన్నులను ఎమ్మెల్సీ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ, దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని, ఆయన అన్నారు. ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తే అమ్మవారి అనుగ్రహం పొందవచ్చునని తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం పూజలు చేయడంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని, తెలిపారు. శివరామ క్షేత్ర ఆలయం అంటే శివుడు రాముడు కొలువై ఉన్నాడని అర్థం. ఇక్కడ రాముడు ఉన్నాడు శివుడు ఉన్నాడు అందుకే ఈ శివరామ క్షేత్ర ఆలయానికి మంచి పేరు ఉందని తెలిపారు. భక్తి శ్రద్ధతో భక్తులు కోరికలను కోరుకుంటే, ఆ కోరికలు ఈ



దేవాలయంలో నెరవేరుతాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, మొగుదాల నరసింహ, పెరుమాళ్ళ రాజీవ్, ఆలయ అర్చకులు శ్రీరామోజు మహేష్, బొల్లోజు శ్రీకాంత్ చారి, నాయకులు గురుజ రామచంద్రం, చాపల శ్రీను, గోసుకొండ లింగయ్య, సురిగి చలపతి, బోలుగురి నరసింహ, ఉప్పునూతల రమేష్, తిరుపాటి వెంకన్న, ఈదులకంటి కైలాసం, రెవెల్లి అంజయ్య, గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నిబంధనల ప్రకారం
## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు
### -కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం,భూ భారతి దరఖాస్తులు,ప్రజావాణి దరఖాస్తులు,మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్, తహశీల్దార్ లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన గ్రూప్ 1 ఉద్యోగి



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 29 (నినాదం):** జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి బనావత్ వనజ మర్యాదపూర్వకంగా కలి శారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామా నికి చెందిన బి. వనజకు 504.5 మార్కులు, 38 వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయిం ట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న అనం తరం సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు.

## బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న డిసిసి అధ్యక్షులు



**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 ( నినాదం) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సోమవారం దర్శించుకున్నారు. అమ్మవారి మూల నక్షత్రం సందర్భంగా పూజలు జరిపారు. ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావుని ముధోల్ నియోజకవర్గ నాయకులు శాలతో సత్కరించారు. అనంతరం ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిని పరిశీలించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు చేసేందుకు వెళ్ళవద్దని కోరారు. గోదావరి నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలని దేవాదాయ శాఖ అధికారులను కోరారు. శ్రీహరి రావు వెంట నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్, మాజీ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ రాజన్న, నాయకులు గాజుల రవికుమార్,తూప్రాన్ సురేష్, ఇంజనీర్ సందీప్, తదితరులు ఉన్నారు.

# రహదారి విస్తరణ 120 ఫీట్లకు తగ్గించాలి

### డిమాండ్ చేస్తూ తూంకుంటలో భూ నిర్వాసితుల ధర్నా రాస్తారోకో
### స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్‌లో పాల్గొన్న వ్యాపరస్తులు







**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్29 ( నినాదం ) :** 200 పిట్ల రోడ్డు విస్తరణను 120 ఫీట్లకు తగ్గించాలని జాక్ చైర్మన్ తెలుకుంట సతీష్ గుప్తా, డి బ్లాక్ ఇంచార్జ్ కాసుల ఈశ్వర్ గౌడ్ లు డిమాండ్ చేశారు. ఆదివారం జాక్ ఆధ్వర్యంలో తూంకుంట లో బారి ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ రాస్తారోకోతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. అనంతరం, దుకాణదారులు మూసివేసి స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. యజమానులు వారి జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని ముందస్తు భయంతో స్వచ్ఛంద బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది నుంచి హైకోర్టు లో స్టే ఉండగా ప్రభుత్వం పత్రిక ప్రకటనలో విస్తరణకు అంత సిద్ధం అని అనడం ఏందని వారు ప్రశ్నించారు. రోడ్డు బాధితులు భయంతో అనారోగ్యాల బారినపడి బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి 200 ఫీట్ల విస్తరణని మానుకొని 120 ఫీట్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. బాధితులను రోడ్డున పడకుండ బాధితులకు భూమికి బదులుగా భూమిని ఇచ్చి ప్రస్తుత వ్యాపార సముదాయం లో పనిచేస్తున్న, ఆస్తి కోల్పోతున్న కుటుంబాలకు తగిన నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వెంటనే ప్రభుత్వం చర్చలకు రావాలని, తగిన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దయ సాగర్, సూర్య ప్రకాష్ రెడ్డి, సుభాష్ గౌడ్, మల్లేష్ గౌడ్, విక్రమ్ గౌడ్, భూ నిర్వాసితులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ

### -జిల్లా ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్



**నిర్మల్ ప్రతినిధి ,సెప్టెంబర్ 29 ( నినాదం)** నిర్మల్ జిల్లాలోని మద్యం దుకాణాలకు దరఖాస్తులను స్వీకరించినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్ తెలిపారు.జిల్లాలోని మద్యం దుకాణాలకు సంబంధించి ఈరోజు ఏడు దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి రజాక్ తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణ గడువు అక్టోబర్ 18 వ తేదీతో ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒక్క దరఖాస్తులు మూడు లక్షల రూపాయల రుసుము ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడాని అవకాశం ఉందన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాలకు అక్టోబరు 23 న లక్కీ డ్రా నిర్వహించబోతున్నట్లు చెప్పారు. 47 మద్యం దుకాణాలకు సంబంధించి గౌడ కులస్థులకు మూడు, దుకాణాలు, ఎస్సీలకు ఐదు దుకాణాలు, ఎస్టీలకు ఒకటిగా రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రిజర్వేషన్ కల్పించిన దుకాణాలకు దరఖాస్తు చేసుకునేవారు కుల దృవీకరణ పత్రంతో పాటు, మూడు లక్షల రూపాయల డిడి లేదా చలాన్ జతపరుచాల్సి ఉంటుందన్నారు. కుల దృవీకరణ పత్రం సమయానికి అందని పక్షంలో వారు నవంబరు 15 తేదీ వరకు అందజేయాల్సి ఉంటుందన్నారు. అండర్ టేకింగ్ పత్రం జతపరచాల్సి ఉంటుంది. డిడి లేద చలాన్లను "జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి, నిర్మల్" పేరున తీయాల్సి ఉంటుందని తెలిపారు.

## నిమజ్జనానికి అన్ని ఏర్పా పూర్తి చేయాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి,సెప్టెంబర్ 29 ( నినాదం)** దుర్గాదేవి నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేసే వినాయక సాగర్ చెరువు (బంగల్పేట్ చెరువు) ను కలెక్టర్ పరిశీలించారు. చెరువుగట్టు వెంబడి రక్షణ కోసం ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చెప్పారు. మెరుగైన లైటింగ్ తో పాటు, క్రేన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఎవరు చెరువులోకి దిగకుండా ఉండేలా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కార్యక్రమం పూర్తయిన వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్, బంగల్పేట్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు పూజారులు ఘన స్వాగతం పలికారు. మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ కు అమ్మవారి ఫోటోను బహుకరించారు. పూజారులు ఆలయ చరిత్రను, విశిష్టతను వివరించారు. దసరా పర్వదినం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## బాసర పుణ్యక్షేత్రాన్ని దర్శించిన కలెక్టర్ దంపతులు




**నిర్మల్ ప్రతినిధి ,(బాసర) సెప్టెంబర్ 29(నినాదం) :** నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు సోమవారం మూల నక్షత్రం సందర్భంలో దర్శించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. పట్టు వస్త్రాలు సమర్పించారు. మూల నక్షత్రం సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ దంపతులను ఆశీర్వదించారు. శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో
## ప్రసవాల సంఖ్యను పెంచాలి
### -వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై అధికారులతో సమీక్ష



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 29 (నినాదం):** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆశా కార్యకర్తల ద్వారా ప్రసవానికి దగ్గర గా ఉన్న గర్భిణీ మహిళలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రెగ్నెన్సీ గుర్తింపు నుంచి ప్రసూతి వరకు అన్ని దశలలో ప్రభుత్వ వైద్య సహాయం పొందాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్,టీకాలు 100 శాతం జరిగేలా చూడాలని అన్నారు. ఆర్.బి.ఎస్.కే బృందాల పనితీరును పర్యవేక్షించాలని,పాఠశాలలను నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లల ఆరోగ్య స్థితి గతులను రెగ్యులర్ గా చెక్ చేయాలని,అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందజేయాలని అన్నారు.ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రతి హెల్త్ సెంటర్ పరిధిలో పక్కాగా జరగాలని అన్నారు.సబ్ సెంటర్ నిర్మాణ మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

### శివుడి విగ్రహం, బతుకమ్మ ఘాటు ప్రారంభం
### -పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణరావు
### శివుడి విగ్రహం ఏర్పాటుకు కృషిచేసిన కన్న రమేష్ ను అభినందించిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 29 (నినాదం):** గర్రెపల్లి చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు హామీ ఇచ్చారు. సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని చెరువు వద్ద ఏర్పాటు చేసిన పరమశివుని విగ్రహా ప్రతిష్ఠాపన చేసి అనంతరం బతుకమ్మ ఘాటును గ్రామ ప్రజలతో స్థానిక నాయకులతో కలిసి ప్రారంభిం చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,దాదాపు 16 లక్షల రూపాయలతోగర్రెపల్లి చెరువువద్ద నిర్మించిన విగ్రహాలు ఆహ్లాదాన్ని అందించే విధంగా ఉన్నాయన్నారు. గ్రామంలో చక్కటి వాతావరణాన్ని నెలకొల్పి ప్రజలు సాయంకాలం వేళలో ఆనందంగా గడిపేందుకు గ్రామంలో ఉన్న ప్రకృతిని అందంగా మలిచి ప్రజలకు చెరు వలోకి తీసుకువచ్చేందు కు కృషి చేసిన వారిని అభినందించారు. కన్నా ర మేష్ గౌడ్ గ్రామంలో చెరువులో శివుడి విగ్రహాన్ని అలాగే బతుకమ్మ ఘాటును ఏర్పాటు చేసేందుకు దాతల సహకా రంతో ముందుకు వచ్చి అకుంఠిత దీక్షతో విగ్రహా లను పూర్తి చేయడం గర్వించదగ్గ వి షయమ న్నారు. ఇక్కడి ప్రజలకే కాకుండా మండ ల ప్రజలకు ఈ ప్రాంతం చక్కటి టూరి జంలా ఉప యోగపడుతుందని అన్నారు. రానున్న రోజులలో మ రింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విగ్రహాల నిర్మాణానికి సహకరించిన ఊరు పెద్దలుదాతలను ఎమ్మెల్యే సన్మానించారు. సమిండ్ల కిషన్రావు దం పతులు, అమీర్ శెట్టి రాధాకృష్ణ దంపతులతో పా టు రెండు లక్షల 50 వేల రూపాయలు విగ్రహాల నిర్మాణానికి అందించిన జూపల్లి తిరుమల రావు లను ఘనంగా స న్మానించారు.గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్త లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా జాసిన్త్ జోల్ బాధ్యతల స్వీకరణ




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా జాసిన్త్ జోల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి, ముధోల్ సెప్టెంబర్29 ( నినాదం):** మండల కేంద్రంలోనితెలంగాణ వెన్నెల వాక్కు రిపోర్టర్ రాహుల్ తండ్రి ఇటీవల మృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ రావు పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో భైంసా, ము ధోల్ మండలాల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే,ముధోల్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్,కిషన్ పటేల్,కిషన్ పతంగే,రమేష్,కాలీద్ పటేల్,దిగంబర్, పల్లె నగేష్,ప్రేమ్ నాథ్ రెడ్డి,భోజందర్ రెడ్డి, నజీమ్,షకీల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమ పూజ



**మల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం) :** దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా నిర్వాహకులు, అర్చకులు అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి విశేష పూజలు అందిస్తున్నా రు. కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మహా సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారిని మల్లాపూర్ ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి, కొత్త దాంరాజ్ పల్లి కార్యదర్శి వంశీధర్ రెడ్డి దర్శించుకున్నారు. దుర్గ సేవ సమితి సభ్యులు కండువాతో సత్కరించారు.

## 48వ డివిజన్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ



**గోదావరిఖని సెప్టెంబర్ 27 (నినాదం):** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో తాజా మాజీ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ సద్దుల బతుకమ్మ వేడుకలను 48వ డివిజన్‌లో ఘనంగా నిర్వహిం చారు. బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించారు. బతుకమ్మ పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ను అందజేశారు. 48 వ డివిజన్‌లోని మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.


## అమ్మ దయ ఉంటే చాలు.. అన్నీ ఉన్నట్లే
### -సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆసంపల్లి శ్రీనివాస్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 29(నినాదం):** ప్రజలపై అమ్మవారి దయ ఉంటే చాలు, వారు సు ఖ సంతోషాలతో ఉంటారని సీనియర్ కాంగ్రెస్ పా ర్టీ నాయకులు అసంపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం సుల్తానాబాద్ మండలం నర్సయ్య ప ల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జూ పల్లి తిరుమల్ రావు ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న దే వీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆసంపల్లి శ్రీనివాస్, మి రియాల శ్రీధర్ రెడ్డి లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ మండ పం వద్ద నిర్వహిస్తున్ననిత్య అన్నదానంలో పాల్గొ ని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అ నంతరం ఆయన మాట్లాడుతూ, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షం గా ఉండాలని అమ్మవారిని కోరారు. అనంతరం డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు ఆధ్వర్యంలో ఆ సంపల్లి శ్రీనివాస్ మిర్యాల శ్రీధర్ రెడ్డిలను ఘనం గా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజ లు, భవాని దీక్ష స్వాములు, భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి,సెప్టెంబర్ 29 ( నినాదం)** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష తెలిపారు.సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎటు వంటి లోటుపాట్లు లేకుండా ఎన్ని కల ప్రక్రియను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు. ఎలక్షన్ కోడ్ ను ప్రతి ఒక్కరు పాటించాలని వివరించారు. ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే పలు దశల్లో అధికారులం దరికీ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చామని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సరిపడినన్ని పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు, తదితర సామాగ్రిని మొత్తం సమకూర్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానస్ షర్మిల మాట్లాడుతూ, రెవెన్యూ, ఇతర అధికారుల సమన్వయంతో జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించమని చెప్పారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున సరైన పత్రాలు లేకుండా 50 వేల నగదును వెంట తీసుకు వెళ్ళరాదని అన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచొద్దు

**నల్లబెల్లి సెప్టెంబర్ 29 (నినాదం):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచే చెడు పద్ధతులను విడిచిపెట్టాలని, ఓటర్లు కూడా అలాంటి అభ్యర్థులను తిరస్కరించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి విజ్ఞప్తి చేశారు.నల్లబెల్లి మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గ్రామ ప్రజల దైనందిన సమస్యలను పరిష్కరించడానికి, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడానికి వారధిగా ఉండాలని పేర్కొన్నారు.ఓటర్లను మభ్యపెట్టడానికి డబ్బులు, మద్యం పంచడం వల్ల ఎన్నికలు చెడ్డ సాంప్రదాయాలకు బలవుతున్నాయని, ఆర్థికంగా వెనుకబడిన యువత ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.గెలుపు కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేయడం వల్ల చాలా మంది సర్పంచులు, ఎంపీటీసీలు అప్పుల పాలైపోయారని, కొంతమంది ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.నిజాయితీగా పనిచేసే అభ్యర్థులను ప్రజలు గుర్తించి గెలిపించాలని, ఓటును సరుకుగా మార్చే దుర్నీతి వ్యవస్థను నిర్మూలించాలి అని విజ్ఞప్తి చేశారు. కేంద్రం, రాష్ట్రం నుంచి వచ్చే నిధులను వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా గ్రామ అభివృద్ధికి నిస్వార్థంగా వినియోగించాలనే బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉంది అన్నారు.ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న అభ్యర్థులకు బీసీ హక్కుల సాధన సమితి అండగా నిలుస్తుంది. రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛమైన పాలన కోసం కృషి చేసే వారినే ఓటర్లు ముందుకు తేవాలి అని కుమారస్వామి అన్నారు.

# పువ్వులను పూజించడం తెలంగాణ సంస్కృతి

## ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగని, ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వారి సతీమణి బండి అపర్ణ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల అధికారులు, సిబ్బంది, మహిళ అధికారులు, వారి కుటుంబసభ్యులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకేచోట చేర్చి, రంగురంగుల చీరలతో బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలతో ఆడుతూ తెలంగాణ





సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సందడి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగని, ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని అన్నారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని, తెలంగాణ సంస్కృతికి అద్ద పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు. మహిళా పోలీసు సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు.అనంతరం అందంగా సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బండి అపర్ణ, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర రావు, కార్యాలయం ఏవో సునందన, వనపర్తి సిఐ కృష్ణయ్య, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూర్ సీఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, మహిళా ఎస్సైలు స్వాతి, రాణి, రజిత, దివ్య. హిమబిందు, జిల్లాలోని ఎస్సైలు, మహిళ పోలీసు సిబ్బంది, పోలీసు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






## జిల్లాలో ఎన్నికల ప్రవర్తన
# నియమావళి అమలు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 29 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వనపర్తి జిల్లాలో తక్షణమే స్థానిక సంస్థల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి) అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు.సోమవారం ఐడిఒసి సమావేశ మందిరమంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సోమవారం షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని, అందువల్ల తక్షణమే కోడ్ అమల్లోకి వచ్చినట్లు ప్రకటించారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి కొత్త ప్రాజెక్టులు, కొత్త మంజూరులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరపడానికి వీలు లేదని తెలిపారు. ప్రభుత్వం నుండి ప్రజాప్రతినిధులకు ఇస్తున్న ప్రభుత్వ వాహనాలు నిలిపివేయాల్సి ఉంటుందన్నారు. అధికారులు నాల్గవ తరగతి ఉద్యోగుల నుండి జిల్లా కలెక్టర్ వరకు పొరుగుసేవల సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ పరిధిలో మాత్రమే పనిచేస్తారని, ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ నాయకులతో కలిసి పాల్గొనడం, పార్టీ ర్యాలీలో పాల్గొనడం, మరే ఇతర రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందికి వస్తుందని, అలాంటి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.కోడ్ అమల్లో వచ్చిన ప్రాంతాల్లో వెంటనే రాజకీయ ప్రచారాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, గోడ రాతలు తొలగించాలని ఆదేశించారు.నేటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొనగా, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు

## ప్రపంచ దేశాలలో ఘనంగా
# తెలంగాణ బతుకమ్మ వేడుకలు

### బతుకమ్మలకు ఆటపాటలతో ఉత్సవాలు
### యుఎస్ఏలోని ఆర్కాన్సాస్‌లో తెలంగాణ అసోసియేషన్ బతుకమ్మ సంబరాలు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం):** తెలంగాణ ఆడపడుచులు ఎంతో ఆడంబరంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలు దాటి ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ అంటే విధంగా జరుపుకోవడం తెలంగాణ ప్రాంత గౌరవానికి చిహ్నంగా నిలిచాయి. యూఎస్ఏ లోని ఆర్కాన్సాస్ తెలంగాణ అసోసియేషన్ (ఏ ఆర్ టి ఏ ) ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, సమూహాల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుక లిటిల్ రాక్ లోని మామెల్ పార్క్ లో వివిధ రకాల పుష్పాలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకచోట పెట్టి



ఘనంగా సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన తెలుగు కుటుంబాలు ఒక్కచోట చేరి తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా బతుకమ్మలను ఘనంగా గౌరవించారు. సాంప్రదాయ వస్త్రధారణతో మహిళలు అందమైన బతుకమ్మలు పేర్చి, రంగురంగుల విద్యుత్ కాంతుల మధ్య తెలుగులో జానపద పాటలు పాడుతూ, లయబద్ధంగా ఆటలాడుతూ పండుగ శోభను పెంచారు. ఏ ఆర్ టి ఏ అధ్యక్షుడు వినీల్ బొబ్బలా ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను, పండుగలను, ఉత్సవాలను ఆనందంగా, ఐక్యతతో జరుపుకుంటున్న మన కమ్యూనిటీని చూసి గర్వంగా ఉన్నదని తెలిపారు. సద్దుల బతుకమ్మ వేడుకల అనంతరం మహిళలందరూ బతుకమ్మలని తలపై పెట్టుకుని తీసుకువెళ్లి నీటిలో నిమజ్జనం చేసి సాంప్రదాయ విందుతో



వేడుకలు అత్యంత ఘనంగా ముగింపు చేశారు. ఈ వేడుక అందరికీ చిరస్మరణీయ అనుభూతిని, తమ మూలాలను గుర్తుచేసే మమకారాన్ని మిగిల్చిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. యుఎస్ఏ లోని ఆర్కాన్సాస్ లో స్థిరపడిన తెలంగాణ మహిళలు అత్యంత ఘనంగా బతుకమ్మ సంబరాలను జరుపుకోవడంతో సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేస్తూ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

NINADAM CINEMA

# టీమిండియాకు చిరంజీవి, పవన్ శుభాకాంక్షలు

తెలుగుతేజానికి ప్రశంసల వెల్లువ
ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి, చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఈ అద్భుత విజయంతో దేశవ్యాప్తంగా



సంబరాలు అంబరాన్నంటాయి. భారత జట్టు ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యంపై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. యువ ఆటగాడు తిలక్ వర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడడంతో అతనిపై కూడా ప్రశంసల వర్షం కురుస్తుంది. తాజాగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో.. ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా చూపించిన ప్రదర్శన అద్భుతం. టీమ్ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం, సంయమనం మెచ్చుకోవల్సిందే. ప్రత్యేకంగా తిలక్ వర్మకు అభినందనలు. ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణం" అని తెలిపారు. టాలీవుడ్ హీరో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా భారత జట్టు సభ్యులపై ప్రశంసలు కురిపిస్తూ పోస్ట్ పెట్టారు. టీమ్ ఇండియా మరోసారి తమ సత్తా చూపించింది. తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్ కైవసం చేసుకుంది. జట్టు సమష్టికృషితోనే ఈ చారిత్రక విజయం సాధ్యమయ్యింది అని అన్నారు.

# తండ్రి అడుగుజాడల్లో అజిత్ కుమారుడు



తన విజయాల వెనుక భార్య షాలిని హస్తం ఎంతో ఉందని చెబుతూ ప్రముఖ తమిళ నటుడు అజిత్ కుమార్ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. భార్య షాలిని సహకారం లేకపోతే తాను ఇంతదూరం రావడం సాధ్యపడేదికాదని అజిత్ స్పష్టంగా పేర్కొన్నారు. తన కుమారుడు గో-కార్టింగ్ ప్రారంభించిన విషయాన్ని వెల్లడించిన అజిత్, "అతను రేసింగ్‌ను కొనసాగిస్తాడో లేదో అతడే నిర్ణయించాలి. సినిమాలు అయినా, రేసింగ్ అయినా నేను నా అభిప్రాయాలను పిల్లలపై రుద్దను. వారు తమ ఇష్టమైన దారిని ఎంచుకోవాలి. వారికి నేను పూర్తి మద్దతు ఇస్తాను," అని అన్నారు.



# నేచురల్స్ లుక్స్‌లో డింపుల్



అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

# మనల్ని మనం ప్రేమించడమే నిజమైన ప్రేమ: సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత మళ్లీ తన వ్యక్తిగత జీవితం, ఆలోచనలు గురించి ఓపెన్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. సమంత చెప్పినదాని ప్రకారం, 20 ఏళ్ల వయసులో తాను గుర్తింపు కోసం పరుగులు పెట్టి, రెస్ట్ లేకుండా జీవితం గడిపేసిందని, ఆ ప్రక్రియలో తనను తాను కోల్పోయానని పేర్కొన్నారు. ప్రేమ అంటే ఏమిటో ఎవరూ చెప్పలేదు. కానీ 30 ఏళ్లకు వచ్చేసరికి మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుంది. అందం, ఆలోచనల్లో మార్పు వస్తుంది" అని చెప్పారు. మనల్ని మనమే ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని ఇప్పుడు అర్థమైంది. నా ఆలోచన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. గతంలో చేసిన తప్పుల జ్ఞాపకాలను మోయడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అంటూ భావోద్వేగంగా మాట్లాడారు.ఇక అభిమానులకు పలు విషయాల గురించి సూచించిన సమంత.. జీవితాన్ని ఆస్వాదించండి, పరుగు తగ్గించండి. మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభూతి వస్తుంది" అని చెప్పారు.ఈ వ్యాఖ్యలతో సమంత చైతన్యతో విడాకుల తర్వాత ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి బయటపడే ప్రయత్నం చేస్తోందని, ఇంకా పూర్తిగా తేరుకోలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆమె చెప్పిన మాటల్లో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ఎన్నో ఇబ్బందులు పడ్డ సమంత ఆ తర్వాత మెల్లగా నిలదొక్కుకొని స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ ఓ రేంజ్‌కి వెళ్లిన తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్యని వివాహం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత ఎందుకో వారిరివురు విడిపోయారు. ఇప్పటికీ వారి విడాకులకి సంబంధించి క్లారిటీ లేదు. ఇక మయోసైటిస్ బారిన పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత క్రమంగా కోలుకొని కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ, బన్నీ లాంటి సినిమాలతో సమంత క్రేజ్ బాలీవుడ్‌కి కూడా పాకింది. ప్రస్తుతం నిర్మాతగా కూడా సత్తా చాటుతుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787